సాక్షి 24|7

కామారెడ్డి

శనివారం 6-1-2018



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ తదితరులు

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన సాయిలు మృతి సంఘటనపై ఎన్నో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇసుక తరలింపు ను అడ్డుకుంటాడని భావించిన ఇసుక మాఫియానే ట్రాక్టర్‌తో గుద్ది చంపిందా లేక ప్రమాదవశాత్తూ అతడిపై నుంచి ట్రాక్టర్ వెళ్లడంతో మరణించాడా అన్న విషయమై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి.





రోదిస్తున్న మృతుడు సాయిలు తండ్రి, భార్య

సందేహాలెన్నో!?

- ఢీకొట్టింది ఇటుక ట్రాక్టరా? ఇసుక ట్రాక్టరా?
- సాయిలుది హత్యే అంటున్న కుటుంబ సభ్యులు
- కాదు ప్రమాదమంటున్న అధికారులు
- కాకివాగు ఇసుక రీచ్ కాదని వ్యాఖ్య
- రీచ్ కానప్పుడు ఇసుక ట్రాక్టర్ ఎందుకొచ్చినట్లు?

సాక్షి, కామారెడ్డి:

కారేగాంలో బుధవారం రాత్రి చోటు చేసుకున్న ఘటనపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులంతా ప్రమాదమని నమ్మించే ప్రయత్నం చేస్తుండగా.. మృతుడి బంధువులేమో ఇసుక మాఫియానే చంపిందని ఆరోపిస్తోంది. సాయిలు మృతి ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో 'సాక్షి' శుక్రవారం సంఘటన స్థలానికి వెళ్లి మృతుడి బంధువులు, గ్రామస్తులతో మాట్లాడి పలు వివరాలు సేకరించింది.

అసలేం జరిగింది..

పిట్లం మండలం కారేగాం గ్రామ శివారులోని కాకివాగు సమీపంలో రోడ్డుపై గురువారం ఉదయం సాయిలు మృతదేహాన్ని గ్రామస్తులు గుర్తించారు. సాయిలు తలకు గాయమై ఉండడంతో ఎవరో హత్య చేశారని కుటుంబ సభ్యులు అనుమానించారు. సంఘటన స్థలంలో ట్రాక్టర్ తిరిగిన ఆనవాళ్లు, సమీపంలో ఇసుక కనిపించడంతో సాయిలును ఇసుక మాఫియా

- మిగతా 2లో..

చేప పిల్లకు ప్రాణ గండం



- నిషేధిత వలలతో చేపల వేట
- గోదావరికి ఇరువైపులా కొనసాగుతున్న దందా
- స్థానిక జాలర్లను మచ్చిక చేసుకుని..
- ఆంధ్ర కూలీలతో వేట

- 2లో..

మినీ FOCUS

నిర్దిష్ట విధానం కావాలి

- వివరాలు 11లో

ఆటోమెటిక్ వైపే..



వ్యవసాయానికి 24 గంటలపాటు నిరంతర విద్యుత్‌ను అందిస్తున్న ప్రభుత్వం.. ఆటోమెటిక్ స్టార్టర్లను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని రైతాంగానికి సూచించింది. రైతులు మాత్రం ఇందుకు సుముఖంగా లేరు. జిల్లాలో 85 వేలకుపైగా ఆటోస్టార్టర్లు ఉండగా.. ఇప్పటి వరకు ఏడు వేల స్టార్టర్లనే తొలగించారు. తప్పనిసరిగా తొలగించాల్సిందే అని విద్యుత్ శాఖ పేర్కొంటుండడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. సాక్షి, కామారెడ్డి

- 2లో..

సందేహాలెన్నో!?

▶మొదటిపేజీ తరువాయి

హతమార్చిందని ఆరోపిస్తూ ఆందోళనకు దిగారు. సాయిలు బంధువులతో పాటు గ్రామస్తులు కూడా ఆందోళనలో పాల్గొన్నారు. గ్రామానికి చెందిన ఎర్ర అంబయ్య అనే ట్రాక్టర్ డ్రైవర్‌ను నిలదీయగా.. తన ట్రాక్టర్ ఢీకొట్టడం వల్లే సాయిలు చనిపోయాడని పేర్కొన్నాడు. దీంతో గ్రామస్తులు అంబయ్యను చితక బాదారు. సంఘటన స్థలానికి వచ్చిన పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. మృతుడి బంధువులను సముదాయించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

సంఘటన స్థలాన్ని పరిశీలించిన అధికారులు

కలెక్టర్ సత్యనారాయణ, ఎస్పీ శ్వేత, జాయింట్ కలెక్టర్ సత్తయ్య, ఆర్డీవో రాజేశ్వర్, డీఎస్పీ నర్సింహారావు తదితరులు శుక్రవారం సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం కామారెడ్డిలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సాయిలుది హత్య కాదని, ప్రమాదవశాత్తూ చనిపోయాడని ప్రకటించారు.

పొంతనేదీ?

సాయిలు వీఆర్‌ఏ కాదని, సాయిలు చిన్నాయన నారాయణ వీఆర్‌ఏగా పనిచేస్తున్నాడని అది కూడా మార్తాండ గ్రామంలోనని కలెక్టర్ సత్యనారాయణ తెలిపారు. అయితే గ్రామాల్లో వంతులవారీ పద్ధతిన వీఆర్‌ఏలు పనిచేసే ఆనవాయితీ ఉంది. ఈ ఆనవాయితీ ప్రకారం నారాయణ పేరుపై సాయిలు వీఆర్‌ఏగా పనిచేస్తున్నాడని, చనిపోయిన రోజు కూడా పిట్లంలో రెవెన్యూ రికార్డులు రాయడానికి సాయిలు వెళ్లాడని అతడి భార్య సాయవ్వ, తండ్రి శివయ్య పేర్కొంటున్నారు. బుధవారం రాత్రి కూడా నైట్ డ్యూటీ కోసం పిట్లం వెళ్తున్నానని చెప్పి వెళ్లాడంటున్నారు.



కారేగాం శివారులోని కాకివాగు ఇదే

ఇటుక లోడ్ దింపి వస్తున్న ట్రాక్టర్ డ్రైవర్.. రోడ్డుపై పడి ఉన్న సాయిలును గమనించలేదని, దీంతో అతడి తలకు టైర్ తగిలి మరణించాడని విలేకరుల సమావేశంలో ఎస్పీ తెలిపారు. రోడ్డున వెళ్తున్న సాయిలు చొక్కా జేబుకు వీఆర్‌ఏ బిల్ల(గుర్తింపు బిల్ల) కనిపించడంతో అడ్డుకుంటాడని భావించి ఇసుక తరలిస్తున్నవాళ్లే ట్రాక్టర్‌తో ఢీకొట్టి చంపారని మృతుడి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

కాకి వాగు ఇసుక రీచ్ కాదని అధికారులు పేర్కొంటున్నారు. అయితే సాయిలు చనిపోయిన తరువాత వచ్చిన రెండో ట్రాక్టర్ ఇసుక లోడ్‌తో ఉందని అధికారులే చెబుతుండడం అనుమానాలకు తావిస్తోంది. కాకివాగు ఇసుక రీచ్ కానపుడు రాత్రి వేళలో ఇసుకలోడుతో ట్రాక్టర్ ఎందుకు వెళ్తోందనేది ప్రశ్నార్థకంగా మారింది.

రోడ్డున పడ్డ కుటుంబం..

సాయిలుకు పెద్దగా వ్యవసాయ భూమి లేదు. వంశ పారంపర్యంగా వస్తున్న గ్రామ సేవకుడి (వీఆర్‌ఏ) ఉద్యోగం చేస్తూ తల్లిదండ్రులతో పాటు భార్య, ముగ్గురు పిల్లలను పోశించేవాడు. ఆరు నెలల క్రితమే పెద్ద కూతురు వివాహం జరిపించడానికి గ్రామస్తులు తెలిపారు. సాయిలు మరణంతో భార్య, ఒక కూతురు, ఒక కుమారుడితోపాటు వృద్ధులైన తల్లిదండ్రులు దిక్కులేనివారయ్యారు. మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కారేగాం ఘటనపై పీసీసీ చీఫ్ ఆరా

సాయిలు మరణంపై పీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరా తీశారు. జుక్కల్ మాజీ ఎమ్మెల్యే గంగారామ్‌కు ఫోన్ చేసి సంఘటనపై పూర్తి వివరాలు ఇవ్వాలని పేర్కొనడంతో ఆయన శుక్రవారం గ్రామానికి వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులతో మాట్లాడారు.

ఇసుక మాఫియా రాజ్యమేలుతోంది



బాన్సువాడ డివిజన్‌లో ఇసుక మాఫియా రాజ్యమేలుతోందని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే గంగారాం ఆరోపించారు. శుక్రవారం కారేగాం గ్రామానికి వెళ్లి సాయిలు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. జుక్కల్, బాన్సువాడ నియోజకవర్గాల్లో అక్రమ ఇసుక దందా నడుస్తోందన్నారు. అధికార పార్టీ నేతలు, వారి అనుచరులు ఇసుకను అక్రమంగా తరలిస్తూ ప్రకృతిని దోచుకుంటున్నారని ఆరోపించారు. ఆధారాలతో సహా అధికారులకు పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. రెవెన్యూ, పోలీసు యంత్రాంగం ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవడంలో విఫలమైందన్నారు. సాయిలు కుటుంబానికి రూ. 30 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆటోమెటిక్ వైపే..

- ఆటో స్టార్టర్ల తొలగింపునకు ఇష్టపడని రైతులు
- జిల్లాలో 1.03 లక్షల విద్యుత్తు కనెక్షన్లు
- స్వచ్ఛందంగా తొలగించింది పది శాతంలోపే..
- తొలగించాల్సిందే అంటున్న ట్రాన్స్‌కో అధికారులు

సాక్షి, కామారెడ్డి: జిల్లాలో 1.03 లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉండగా అందులో సుమారు 85 వేల మోటార్లకు ఆటోమెటిక్ స్టార్టర్లు ఉన్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. వీటిని తొలగించాలని సర్కారు సూచించింది. అవసరం ఉన్నప్పుడే బోర్లు స్టార్ట్ చేసుకుని, ఆ తర్వాత మోటారును ఆఫ్ చేయాలని పేర్కొంది. ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించాలంటూ ట్రాన్స్‌కో అధికారులు, సిబ్బంది ఊరూరా ప్రచారం నిర్వహించారు. రైతులకు అవగాహన కల్పించారు. అయితే దాదాపు రెండు, మూడు దశాబ్దాలుగా ఆటోమెటిక్‌కే అలవాటు పడ్డ రైతాంగం వీటిని తొలగించడానికి ఏమాత్రం ఇష్టపడడం లేదు. కొందరు రైతులు తమకు అవసరం ఉన్నప్పుడు వాటిని ఆన్ చేయడం, తరువాత ఆఫ్ చేయడం చేస్తున్నారు. కొందరు రైతులు అలాగే ఉంచుతున్నారు.

తొలగించింది పదిశాతమే...

జిల్లాలో 85 వేల పైచిలుకు ఆటోమెటిక్ స్టార్టర్లు ఉండగా.. 7 వేలలోపు మాత్రమే తొలగించారని విద్యుత్ అధికారులు అంచనా వేశారు. రైతులకు అవగాహన కల్పించినా వారు పట్టించుకోవడం లేదంటూ ఓ అధికారి 'సాక్షి'తో అభిప్రాయపడ్డారు. ఆటో స్టార్టర్లను ఏళ్ల తరబడిగా వాడుతున్నామని, వాటిని ఒక్కసారిగా తొలగించాలంటే ఎలా సాధ్యమని రైతులు ప్రశ్నిస్తున్నారు. 24 గంటల కరెంటు ఇస్తున్నపుడు నీళ్లు ఉన్న రైతులు వాడుకుంటారని, బోర్లలో నీళ్లు తక్కువగా ఉంటే రైతులే వాటిని ఆపేస్తారని పేర్కొంటున్నారు.

రైతులకే ఇబ్బంది..

వ్యవసాయానికి 24 గంటల పాటు విద్యుత్ సరఫరా అవుతోందని, దీంతో ఆటోస్టార్టర్లను నడపడం వల్ల రైతులకే నష్టమని విద్యుత్ శాఖ అధికారులు అంటున్నారు. నిరంతరం మోటారు ఆన్‌లో ఉండడం వల్ల బోర్లలో నీటి ఊటలు తగ్గడంతో పాటు మోటార్లు దెబ్బతింటాయని పేర్కొంటున్నారు. ఈ విషయమై తాము రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. రైతులు ఎలాగూ పొద్దున్నే పొలాలకు వెళతారని, తమకు అవసరం ఉన్నంత సేపు బోరు నడిపి, తరువాత ఆఫ్ చేయడం మంచిదని చెబుతున్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్నాం

అవసరం లేకున్నా కరెంటును వాడుకోవడం వల్ల రైతుకు కలిగే ప్రయోజనం ఏమీ ఉండదు. పైగా నీళ్లు లేకుండా కరెంటు మోటారు నడిస్తే మోటార్లు చెడిపోయి రైతులకు నష్టం జరుగుతుంది. అందుకే రైతులు ఆటోస్టార్టర్లను తొలగించుకుని, అవసరం ఉన్నప్పుడే బోర్ల నునడుపుకోవడం మంచిది. ఈ విషయమై గతంలోనే రైతులకు అవగాహన కల్పించాం. మళ్లీ ఊరూరుకు వెళ్లి చెప్పాలనుకుంటున్నాం. ఆటోమెటిక్ స్టార్టర్లను రైతులు స్వచ్ఛందంగా తొలగించుకుంటారనే భావిస్తున్నాం.

– శేషారావు, ట్రాన్స్‌కో ఎస్ఈ, కామారెడ్డి

మున్నూరుకాపు జిల్లా ఉపాధ్యక్షుడిగా సంఘమేశ్వర్

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి జిల్లా మున్నూరుకాపు సంఘం ఉపాధ్యక్షుడు లింగాపూర్‌కు చెందిన తోట సంగమేశ్వర్‌ను నియమిస్తు రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య, జిల్లా అధ్యక్షుడు మామిండ్ల అంజయ్యలు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం వర్కింగ్ ప్రసిడెంట్ ఆకుల శ్రీనివాస్, రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షుడు ఉరుదొండ నరేష్, జిల్లా యూత్ అధ్యక్షుడు ఎల్.రాజ్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ముదాం రమేశ్, మండల అధ్యక్షుడు అనుమాల దామోదర్, మహిళ అధ్యక్షురాలు పద్మ తదితరులు పాల్గొన్నారు.



నియామక పత్రం ఇస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు

నేడు స్టాండింగ్ కౌన్సిల్ సమావేశం

నిజామాబాద్‌నాగారం: టీఎన్జీవోస్ స్టాండింగ్ కౌన్సిల్ సమావేశంతో పాటు నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని శనివారం ఉదయం 11గంటలకు జిల్లా కేంద్రంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో నిర్వహించనున్నట్లు టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఆలుక కిషన్ తెలిపారు. టీఎన్జీవోస్ భవన్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్, మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ కవిత, ఎమ్మెల్యేలు వస్తారని తెలిపారు. సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చేప పిల్లకు ప్రాణ గండం

నవీపేట(బోధన్) : జలార్ల ఉపాధి కోసం గ్రామాలలోని చెరువులలో, గోదావరి నదిలోనూ ప్రభుత్వం వంద శాతం సబ్సిడీ చేప పిల్లలను వదులుతోంది. జాలర్ల అభివృద్ధిని కాంక్షించి చేపట్టిన పథకాల ఆశయాలకు అక్రమార్కులు ఆదిలోనే గండి కొడుతున్నారు.

నిషేధిత వలలతో..

గోదావరి నదిలోని చేప పిల్లలే లక్ష్యంగా కొందరు అక్కమార్కులు మరీ స్థావరాలను ఏర్పాటు చేసుకుని వేటను కొనసాగిస్తున్నారు. గోదావరి నదికి అవతలి వైపు ఉన్న మహారాష్ట్రలోని ధర్మాబాద్, నిర్మల్ జిల్లాలోని బాసర ఇవతలి వైపు ఉన్న నిజామాబాద్ జిల్లాలోని కందకుర్తి, కోస్లీ, తుంగిని, సీహెచ్ కొండూర్, ఉమ్మెడ ప్రాంతాలలో ముమ్మరంగా వేటను కొనసాగిస్తున్నారు. చేప పిల్లల పరిమాణం తక్కువగా ఉండడంతో వీటిని వేటాడేందుకు అలివి, పాండ్రిజల్ వలలను వాడుతున్నారు. గోదావరి నదిలో ఈ వలలను వినియోగించడం నిషేధం. ఈ ప్రాంతాలకు చెందిన అక్రమార్కులు స్థానిక మత్స్యకారులలో కొందరిని మచ్చిక చేసుకుని ఆంధ్ర నుంచి కూలీలను తీసుకొచ్చి వేటను కొనసాగిస్తున్నారు.

నామ మాత్రపు దాడులు

గోదావరి నదిలోని చేప పిల్లలను నిషేధిత వలలతో ముమ్మరంగా వేటను కొనసాగిస్తున్నప్పటికీ మత్స్య అభివృద్ధి శాఖ అధికారులు స్పందించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. గతేడాది నదీ పరీవాహక ప్రాంతాలలోని కందకుర్తి, కోస్లి, ఉమ్మెడ సమీపంలో దర్జాగా వేటాడారు. అప్పట్లో మత్స్య కార్మిక కమిటీ ప్రతినిధులు అధికారులకు ఫిర్యాదు చేయగా కోస్లీ సమీపంలో దాడి చేశారు. వలలను స్వాధీనం చేసుకున్న పోలీసులు స్థానిక మత్స్య కార్మిక నాయకుడి జోక్యం ఉండడంతో మళ్లీ వదిలేశారు. నిందితులు ఇక్కడి తీరాన్ని వదిలి మహారాష్ట్ర వైపు వెళ్లి నదిలో మళ్లీ వేటను కొనసాగించారు. ఇటీవల తుంగిని సమీపంలో అలివి, పాండ్రిజల్ నిషేధిత వలలతో స్థానిక జాలర్ల సహకారంతో చేప పిల్లల వేటకు పాల్పడగా మత్స్యశాఖ అభివృద్ధి అధికారి రాజనర్సయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు నిషేధిత వలలను స్వాధీనం చేసుకుని 12 మందిపై కేసు నమోదు చేశారు. వీరిలో తుంగిని గ్రామానికి చెందిన నలుగురు జాలర్లు ఉండడం విశేషం. తుంగిని సమీపంలో పోలీసుల దాడిని తెలుసుకున్న కందకుర్తి, కోస్లి సమీపంలోని వేటగాళ్లు తీరానికి అటువైపు వెళ్లి దర్జాగా వేటను కొనసాగిస్తున్నారు.

వేటాడి..ఎండబెట్టి..

చేప పిల్లలను వేటాడిన దుండగులు వాటిని ఎండ బెట్టి ఎండు చేపలుగా తయారు చేస్తారు. కొద్దిగా పెద్దగా ఉన్న చేపలను ముక్కలుగా కోసి ఆరబెట్టి బొమిడీలుగా తయారు చేస్తున్నారు. ఈ బొమిడీలను కూరగా వండుకుంటారు.

అలాగే చేప పిల్లలను ఎండబెట్టాక వాటి నుంచి నూనెను కూడా తీస్తారు. పౌల్ట్రీ ఫామ్, ఇతర ఫామ్‌లలో దాణాగా వాడుతారు. ఎంబడెట్టిన చేప పిల్లల తుమురు ముక్కలను కిలోకు రూ.100 నుంచి రూ. 150 వరకు విక్రయిస్తారు. మార్కెట్‌లో బొమిడీలకు మంచి గిరాకీ ఉంటుంది. చేపల వేటతో పాటు ఆరబెట్టడం, ఎండబెట్టడం, ముక్కలుగా కోయడం వంటి పనులకు ఆంధ్ర పాతాలకు చెందిన వారిని కూలీలుగా వాడుకుంటున్నారు. తీర ప్రాంతంలో పొలాల రైతులను మచ్చిక చేసుకుని ఫిర్యాదులు వెళ్లకుండా జాగ్రత్త పడుతున్నారు.

యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

కామారెడ్డి క్రైం: విద్యార్థులతో వెట్టిచాకిరి చేయిస్తున్న అర్షగురుకులం యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో జేసీ సత్తయ్యకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.సురేష్, విఠల్, అర్షగురుకులం వర్కర్ చిట్యాల సాయిలు మాట్లాడుతు కామారెడ్డి మండలంలోని పాతరాజంపేట గ్రామశివారులో గల బ్రహ్మ మహా విద్యాలయం (అర్షగురుకులం)లో వేద విద్యపేరుతో విద్యార్థులకు ఉచితభోజనం, బట్టలు, పుస్తకాలు, ఆవాసం లాంటి సదుపాయాలు కల్పిస్తామని చెప్పి వాటికి తిరిగి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. 30 ఆవుల నుంచి సేకరించే పాలను పిల్లలకు ఇవ్వకుండా వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి అర్షగురుకులం యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు కృష్ణ, బాలు తదితరులు పాల్గొన్నారు.

గుంతలో పడి యువకుడి మృతి


పసిపాపతో విలపిస్తున్న మృతుడి భార్య



ఎస్‌ఈపై ఫోన్‌లో ఆగ్రహిస్తున్న ఎమ్మెల్యే, (ఇన్‌సెట్లో) బల్వంత్ మృతదేహం

అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రమాదం
- విస్తరణలో హెచ్చరిక బోర్డులు కరువు
- మృతదేహంతో బంధువుల ఆందోళన
- ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈపై ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి ఆగ్రహం
- మృతుడికి రూ.5లక్షల నష్ట పరిహారం

రామారెడ్డి(ఎల్లారెడ్డి): సదాశివగనర్–రామారెడ్డి డబుల్ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా పోసానీపేట శివారులో నిర్మిస్తున్న కల్వర్టు గుంతలో పడి అమర్లబండ గ్రామానికి చెందిన బల్వంత్(26) అనే యువకుడు గురువారం రాత్రి అక్కడిక్కడే మృతి చెందాడు. అక్కడికి చేరుకున్న మృతుడి కుటుంబీకులు, బంధువులు, గ్రామస్తులు హెచ్చరిక బోర్డులు లేకనే ప్రమాదం జరిగిందని మృతదేహంతో ఆదోళనకు దిగారు. సంబందిత ఆర్ అండ్‌బీ అధికారులు కనీసం సంఘటన జరిగిన ప్రాంతానికి రాకపోవడంతో గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ ఇన్‌చార్జి నల్లమడుగు సురేందర్ ఘటన స్థలానికి చేరుకున్నారు. వారు మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేసియా చెల్లించాలని నల్లమడుగు సురేందర్ డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి కాంట్రాక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి మృతుడికి రూ.5లక్షల ఎక్స్‌గ్రేసియా చెల్లించేలా ఒప్పించాడు.

అధికారుల పర్యవేక్షణ కరువు..

సంఘటన జరిగిన ప్రదేశంలో రెండు వైపులా రోడ్డు పనులు పూర్తి కావడంతో వాహనదారులు కల్వర్టు కోసం తీసిన గుంతను గుర్తించలేక ప్రమాదాలకు గురవుతున్నారు. గురువారం రాత్రి జరిగిన ఘటన సైతం హెచ్చరిక బోర్డులు లేకపోవడం, ఉప్పల్‌వాయి నుంచి డబుల్ రోడ్డు పనులు పూర్తి కావడంతో పోసానీపేట గ్రామ శివారులో కల్వర్టు నిర్మాణం కోసం తీసిన 20 ఫీట్ల గుంత గుర్తించలేక ప్రమాదం జరిగినట్లుగా తెలుస్తోంది. ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి సైతం ఘటన స్థలం నుంచి ఎస్‌ఈ అంజయ్యకు ఫోన్ చేసి రోడ్డు పనుల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకనే ప్రమాదం జరిగిందని వారి తీరుపై తీవ్రంగా ఆగ్రహించారు. మృతుడి భార్య అనూష 25 రోజుల క్రితం పుట్టిన పాపతో బోరున విలపించింది. దీంతో అక్కడున్నవారందరూ కంటతడి పెట్టారు. మృతుడు బల్వంత్‌కు ఏడాది బాబు కూడా ఉన్నాడు. కామారెడ్డి రూరల్ సీఐ భిక్షపతి ఆధ్వర్యంలో అవాంచనీయ సంఘటనలు కాకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

✦ యువకుడి అనుమానాస్పద మృతి

DEATH

దోమకొండ: మండల కేంద్రంలోని గోసంగి కాలనీకి చెందిన యువకుడు చింతల రవి(32) శుక్రవారం అనుమానాస్పద స్థితిలో మృతిచెందినట్లు ఎస్‌ఐ నరేందర్ తెలిపారు. మృతుడు గ్రామంలో కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కొంత కాలంగా భార్య లావణ్య కాపురానికి రావడం లేదు. ఈ విషయంలో కుల పెద్దల మధ్య పంచాయితీ కూడా జరిగింది. గురువారం కూడా కాలనీలో కులపెద్దల మధ్య పంచాయితీ సాగింది. కాగా శుక్రవారం మాట్లాడుదామని వారు తెలిపారు. భార్య కాపురానికి రావడం లేదని మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకుని ఉంటాడని ఎస్‌ఐ వివరించారు. అయితే తన కుమారుడిని అత్తింటి వారు చంపి ఉంటారని మృతుడి తల్లి లస్మవ్వ ఫిర్యాదు చేయగా అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశామన్నారు. మృతుడికి భార్య లావణ్యతో పాటు కూతుళ్లు ప్రతిమ, పల్లవి ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆస్పత్రికి తరలించామని ఎస్‌ఐ పేర్కొన్నారు.


చింతల రవి(ఫైల్)

✦ ఏడుగురు పేకాటరాయుళ్లకు జైలు

సిరికొండ(నిజామాబాద్ రూరల్): మండలంలోని తాటిపల్లి గ్రామానికి చెందిన ఏడుగురు పేకాటరాయుళ్లకు పది రోజుల జైలు శిక్ష పడినట్లు ఎస్‌ఐ బషీర్ అహ్మద్ తెలిపారు. ఈనెల 2న గ్రామ శివారులో పేకాడుతున్న మోజేస్, విద్యాసాగర్, అంజయ్య, అనిల్‌కుమార్, భూములు, లక్ష్మణ్, శ్రీనును పట్టుకొని వారి నుంచి రూ.3500 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. వారిపై 9(1) గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేశామన్నారు. శుక్రవారం ఆర్మూర్ అదనపు ప్రథమ శ్రేణి కోర్టు న్యాయమూర్తి ఎదుట ప్రవేశపెట్టగా శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారన్నారు. వారిని జిల్లా జైలుకు పంపినట్లు తెలిపారు.

బాల్కొండ మండలంలో 13 మందికి..

బాల్కొండ: మండలంలోని బోదేపల్లి గ్రామ శివారులో గతేడాది పేకాడి పట్టుబడిన ఐదుగురికి 10 రోజులు, బాల్కొండ మండల కేంద్రంలో రోడ్డు పక్కన కూర్చుండి మద్యం సేవించిన 8 మందికి 2 రోజుల జైలు శిక్ష పడినట్లు ఎస్‌ఐ స్వామీగౌడ్ తెలిపారు. ఆర్మూర్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ భాస్కర్ శుక్రవారం తీర్పు చెప్పినట్లు ఎస్‌ఐ తెలిపారు. పేకాడిన, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నాటుసారా కేసులో ఇద్దరి బైండోవర్

గాంధారి(ఎల్లారెడ్డి): మండలంలోని వెంకటాపూర్ తండాకు చెందిన ఇద్దరిని శుక్రవారం తహసీల్దార్ ఎస్వీ లక్ష్మణ్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎల్లారెడ్డి ఎక్సైజ్ సీఐ స్వామి తెలిపారు. తండాకు చెందిన కాట్రోత్ లక్ష్మి, అభిలాష్ నాటుసారా నిందితులని ఆయన పేర్కొన్నారు. వీరిద్దరు నాటుసారా కాస్తూ తరచూ పట్టుపడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్‌ఐ సృజన, కానిస్టేబుల్ దేవ పాల్గొన్నారు.


తహసీల్దార్ లక్ష్మణ్ ఎదుట బైండోవరైన నిందితులు

ఇసుక అక్రమ రవాణా చేస్తున్న 11 మంది..

దోమకొండ: మండలంలోని అంచనూరు, సంఘమేశ్వర్, అంబారిపేట గ్రామాలకు చెందిన 11 మందిని శుక్రవారం తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్‌ఐ నరేందర్ తెలిపారు. 2016–17 సంవత్సరంలో ఇసుక అక్రమ రవాణా చేస్తూ పోలీసులకు పట్టుబడ్డారని ఆయన పేర్కొన్నారు. తిరిగి ఇసుక అక్రమ రవాణాకు పాల్పడకుండా సత్రవర్తక కలిగి ఉండేందుకు వీరిని తహశీల్దార్ సాయిభుజంగ్‌రావ్ ఎదుట బైండోవర్ చేశామన్నారు.

జేసీబీ, నాలుగు ట్రాక్టర్ల సీజ్

ఇందల్‌వాయి(నిజామాబాద్ రూరల్): మండలంలోని గన్నారంలో గురువారం అక్రమంగా మొరం తవ్వుతున్న జేసీబీ, నాలుగు ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులు సీజ్ చేసి పోలీసులకు అప్పగిం చారు. కాగా ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రాజశేఖర్ తెలిపారు. శుక్రవారం నల్లవెల్లి జీపీ పరిధిలోని కేకే తండా నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్, ట్రాక్టర్‌లపై కూడా కేసు నమోదు చేశామన్నారు. కామారెడ్డి జిల్లాలో జరిగిన వీఆర్‌ఏ మృతి నేపథ్యం లో మండలంలో ఇసుక అక్రమ రవాణపై తహసీల్దార్ సుధాకర్‌రావు, ఎస్‌ఐ స్పందిచారు. అధికారుల కళ్లు గప్పి అక్రమాలకు పా ల్పడితే సహించేది లేదన్నారు.

లైంగికదాడి కేసులో నిందితుడి అరెస్టు

ARREST

నందిపేట(ఆర్మూర్): మండలంలోని ఓ గ్రామానికి చెందిన మైనర్ బాలికను లైంగికదాడి చేసిన నందిపేటకు చెందిన ఈర్నాల బాలును శుక్రవారం అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ సంతోష్‌కుమార్ తెలిపారు. బాధితురాలు పదో తరగతి పూర్తి చేసింది ఇంటి పనులు చేసుకుంటుంది. మూడు రోజుల క్రితం నందిపేటకు చెందిన ఈర్నాల బాలు బాలిక ఇంటికి వెళ్లి మాయమాటలు చెప్పి ఆమెను అక్కడి నుంచి తీసుకువెళ్లాడు. నవీపేటలో ఒక రోజు ఉండి లైంగికదాడి చేశాడు. మరుసటి రోజు నందిపేటకు వచ్చి బాలిక గ్రామానికి వెళ్లే ఆటోలో ఎక్కించి వెళ్లిపోయాడు. బాలిక ఇంటికి చేరుకుని జరిగిన విషయాన్ని కుటుంబీకులకు తెలిపింది. దీంతో బాలిక కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తులో భాగంగా శుక్రవారం సీఐ నరసింహస్వామి, ఎస్‌ఐ సంతోష్‌కుమార్ నందిపేట బస్టాండ్‌లో తనిఖీ చేస్తుండగా ఈర్నాల బాలును పట్టుకున్నారు. నిందితుడిని అరెస్టు చేసి కోర్టుకు తరలించారు.


ఈర్నాల బాలు

ఆటో ఢీకొని సైకిలిస్టు మృతి

భిక్కనూరు: మండలంలోని పెద్దమల్లారెడ్డిలో గురువారం రాత్రి సైకిల్‌ను ఆటో ఢీకొనడంతో సైకిలిస్టు మృతిచెందినట్లు ఎస్‌ఐ రాజుగౌడ్ శుక్రవారం తెలిపారు. గ్రామానికి చెందిన చెట్కూరి ఎల్లయ్య(58) వ్యవసాయ బావి వద్దకు వెళ్లి గ్రామానికి వస్తుండగా ఎదురుగా వస్తున్న ఆటో డ్రైవర్ గుండ్రెడ్డి స్వామి అతివేగంగా నడుపుతూ ఎల్లయ్యను ఢీకొన్నాడు. దీంతో ఎల్లయ్యకు తీవ్రగాయాలు కాగా కామారెడ్డి ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వివరించారు. మృతుడికి భార్య రాజవ్వ ఉంది.

స్వగ్రామం చేరిన మృతదేహం

మాచారెడ్డి: బతుకుదెరువు కోసం బహ్రెయిన్ వెళ్లి అక్కడ మృతిచెందిన ఓ అభాగ్యుడి మృతదేహం శుక్రవారం సొంతూరు చేరుకుంది. మండలంలోని ఘన్‌పూర్(ఎం) గ్రామానికి చెందిన బుర్ర మోహన్(47) బతుకుదెరువు కోసం ఐదు నెలల కింద బహ్రెయిన్ వెళ్లాడు. అక్కడ పక్షవాతం రావడంతో చికిత్స నిమిత్తం ఇటీవలే స్వగ్రామం వచ్చాడు. చికిత్స చేయించుకున్నాక నెలకిందే మళ్లీ బహ్రెయిన్ వెళ్లాడు. డిసెంబర్ 29న పనిచేస్తుండగా తూలిపడి తలకు బలమైన గాయమైంది. దీంతో మోహన్‌గౌడ్ సహచరులు చికిత్స నిమిత్తం అక్కడి ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడికి భార్య, తల్లి, ముగ్గురు పిల్లలున్నారు. ప్రభుత్వం స్పందించి మోహన్‌గౌడ్ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామసర్పంచ్ బుర్ర సుదర్శన్‌గౌడ్, ఉపసర్పంచ్ హంజినాయక్, వీఎస్‌ఎస్ చైర్మన్ దయాకర్‌రావు, ఎంపీటీసీ శ్రీనివాసులు కోరారు.


మోహన్‌గౌడ్ (ఫైల్)

వాతావరణం

రానున్న 24 గంటల్లో పంజాబ్ నుంచి పశ్చిమబెంగాల్ మధ్య ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకుని ఉంటుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు వర్షం కురుస్తుంది. కేరళలో చెదురుమదురు వాన పడే అవకాశం ఉంది. రాజస్తాన్, మధ్యప్రదేశ్‌లలో చల్లని ఈదురు గాలు వీసే అవకాశం ఉంది.

గుంటూరు
నిజామాబాద్
వాతావరణం
వాతావరణం

	గరిష్ఠం	కనిష్ఠం
గుంటూరు	30.0	16.2
నిజామాబాద్	30.5	15.5

జాతీయం

నగరం	గరిష్ఠ	కనిష్ఠ
ఢిల్లీ	18.1	07.2
కోల్‌కతా	22.3	11.1
బెంగళూరు	27.2	15.5
ముంబై	29.6	16.8
చెన్నై	29.5	20.5

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	31.3/20.1	తిరుపతి	29.9/14.2
కర్నూలు	31.2/18.1	విజయవాడ	29.7/17.0
మహబూబ్‌నగర్	31.2/16.6	ఏలూరు	29.6/19.0
కడప	31.1/15.5	రాజమండ్రి	29.6/19.0
ఖమ్మం	31.0/10.4	తాడేపల్లిగూడెం	29.6/19.0
ఆదిలాబాద్	31.0/06.0	నల్లగొండ	29.6/15.2
అనంతపురం	30.7/16.2	కరీంనగర్	29.6/10.7
నెల్లూరు	30.6/20.8	హైదరాబాద్	29.4/13.3
నిజామాబాద్	30.5/15.5	రంగారెడ్డి	29.4/13.3
మెదక్	30.5/11.0	కాకినాడ	29.0/18.4
వరంగల్	30.2/14.0	విశాఖపట్నం	28.2/19.2
గుంటూరు	30.0/16.2	శ్రీకాకుళం	27.7/15.5
చిత్తూరు	29.9/14.2	విజయనగరం	27.7/15.5

బుల్లితెర


W

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.00 న్యూస్ ఫీచర్
ఉ.08.30 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.30 న్యూస్ ఫీచర్
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.12.00 మూవీ మ్యాటర్స్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.00 రీజనల్ న్యూస్
రా.08.00 సాక్షి న్యూస్
రా.08.30 బతుకు చిత్రం
రా.09.00 న్యూస్ 360
రా.09.30 జ్యాక్ బాక్స్
రా.10.30 మూవీ మ్యాటర్స్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 సిరి సిరి మువ్వ
ఉ.09.30 సీతాకోకచిలుక
మ.12.00 రణధీర
సా.06.00 పెళ్లాంతో పనేంటి
రా.09.00 అదృష్టం



మూవీస్ నౌ
ఉ.10.20 శాన్ ఆండ్రియాస్
మ.12.35 క్యాసినో రాయల్
మ.03.30 ద యాక్సిడెంటల్ స్పై
సా.05.15 ఎపిక్ మూవీ
రా.09.00 జర్నీ 2



హెచ్‌బీవో
ఉ.07.28 ఆల్మోస్ట్ హీరోస్
ఉ.10.41 కొల్లాటరల్ బ్యూటీ
మ.12.27 ద డార్క్ నైట్ రైజెస్
సా.05.16 పుస్ ఇన్ బూట్స్
రా.09.00 ద కంజ్యూరింగ్



స్టార్ మూవీస్
ఉ.06.08 హోటల్ ట్రాన్సిల్వేనియా
ఉ.07.55 బేబీస్ డే ఔట్
మ.01.52 డాక్టర్ స్ట్రేంజ్
సా.04.11 చైనీస్ జోడియాక్
రా.09.00 థోర్ 2: ద డార్క్ వరల్డ్



మా మూవీస్
ఉ.09.30 దడ
మ.12.00 సాహసం
మ.03.00 రక్షణ
సా.06.00 మన్మథుడు
రా.09.00 ఉకొడతారా ఉలిక్కిపడతారా



జీ సినిమా
ఉ.04.45 బాంబే టు బ్యాంకాక్
ఉ.08.14 శివలింగ
ఉ.11.08 తారే జమీన్ పర్
మ.02.28 బాఘీ
రా.11.44 ఖేల్ పవర్ కా

కామారెడ్డి రైల్వేస్టేషన్ నుంచి ప్రతిరోజు వెళ్లే రైళ్ల రాకపోకల వివరాలు



వారాంతపు ఎక్స్‌ప్రెస్ రైళ్లు...

రైలు నెం.	నుంచి	వరకు	వారం	సమయం
18503	విశాఖ	షిరిడీ	శుక్ర	12.15 రా.
17231	నర్సాపూర్	నాగర్‌సోల్	సోమ, శని	12.15 రా.
19302	యశ్వంత్‌పూర్	ఇండోర్	గురు	1.46 రా.
16003	చెన్నై సెంట్రల్	నాగర్‌సోల్	సోమ	1.46 రా.
19713	జైపూర్	సికింద్రాబాద్	సోమ	04.06 ఉ.
17019	అజ్మీర్	హైదరాబాద్	గురు	04.06 ఉ.
12765	తిరుపతి	అమరావతి	ఆది, బుధ	05.51 ఉ.
18504	షిర్డీ	విశాఖ	శనివారం	06.46 ఉ.
17418	షిర్డీ	తిరుపతి	గురువారం	06.46 ఉ.
07608	తిరుపతి	నాందేడ్	గురువారం	07.17 ఉ.
18509	విశాఖ	నాందేడ్	ఆది, బుధ, గురు	10.57 ఉ.
12766	అమరావతి	తిరుపతి	సోమ, గురు	03.26 మ.,
17020	హైదరబాద్	అజ్మీర్	శనివారం	5.18. సా.
18510	నాందేడ్	విశాఖ	ఆ.బు.గు	06.55 సా.
18310	నాందేడ్	సంబల్‌పూర్	సో. మ. ఆ	06.55 సా.
19301	ఇండోర్	యశ్వంత్‌పూర్	సోమవారం	07.52 రా.
17214	నాగర్‌సోల్	నర్సాపూర్	ఆ.మ.బు.గు.శు	08.46 రా.
17232	నాగర్‌సోల్	నర్సాపూర్	సోమ, శని	08.46 రా.
17213	నర్సాపూర్	నాగర్‌సోల్	ఆది, శుక్రలేదు	10.06 రా.
12719	అజ్మీర్	హైదరాబాద్	గురు, శని	10.28 రా.
16004	నాగర్‌సోల్	చెన్నై	సోమవారం	10.28 రా.
12720	హైదరాబాద్	అజ్మీర్	సోమ, బుధ	10.36 రా.

డయాగ్నస్టిక్ సెంటర్స్ — నిజామాబాద్

శైలజా డయాగ్నస్టిక్ సెంటర్	08462-229011
విజయ డయాగ్నస్టిక్ సెంటర్, సరస్వతినగర్	08462-222288
థైరోకేర్ డయాగ్నస్టిక్ సెంటర్, నిజామాబాద్	9014339146
విజయ డయాగ్నస్టిక్ సెంటర్	08462-222255
ఎస్ఎన్ డయాగ్నస్టిక్ సెంటర్	9951324841
రాజ్యలక్ష్మి డయాగ్నస్టిక్ సెంటర్	9494140990
శ్రీ సురక్ష డయాగ్నస్టిక్ సెంటర్	9949143278
శ్రీవెంకటేశ్వర డయాగ్నస్టిక్ సెంటర్	08462-221960,231908
విజయ డయాగ్నస్టిక్ సెంటర్	08462-222288
గంగా డయాగ్నస్టిక్ సెంటర్	08462-223666

అంబులెన్స్ — నిజామాబాద్

శ్రీద్వారకమాయి ఆస్పత్రి, నిజామాబాద్	7729999030
లైఫ్‌లైన్ అంబులెన్స్, నిజామాబాద్	9848070402
సాయి సామ్రాట్ అంబులెన్స్, ఖలీల్‌వాడి	9177944757
ఎస్ఆర్ అంబులెన్స్, ఖలీల్‌వాడి	8008502138
అఖిల ఆస్పత్రి, కామారెడ్డి	9849094740
ఎంజీ ఆస్పత్రి, ఆర్మూర్	08463-223333
ప్రగతినగర్ హోమ్	9849863136,08462-236487
ఇందూరు క్యాన్సర్ ఆస్పత్రి అంబులెన్స్	08462-202010
బాంబే నర్సింగ్‌హోమ్	08462-234585
ప్రగతి ట్రస్టు అంబులెన్స్	08462-220393

వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి సన్నిధిలో శుక్రవారం భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం 7 గంటలకు అందిన సమాచారం ప్రకారం గదుల వివరాలు .

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	04	1,000
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	20	750
నందీశ్వర సాదారణ	33	350
రాజేశ్వరపురం ఏసీ	04	750
రాజేశ్వరపురం సాదారణ	09	350
లక్ష్మీ గణపతి	40	250
పార్వతీపురం స్పెషల్	17	500
పార్వతీపురం సాధారణ	19	200
శివపురం	37	150
శంకరపురం	48	50

ఆర్జిత సేవలు, లడ్డూ భోగం అందుబాటులో ఉన్నాయి. – వేములవాడ

'మార్పు' హెల్ప్‌లైన్ నంబర్లు

మార్పు కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఐదు హైరిస్క్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇక్కడ గర్భిణుల కోసం 24 గంటలు సేవలు అందుబాటులో ఉంటాయి.

ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి	8187028111
బోధన్ ఏరియా ఆస్పత్రి	8187028222
ఆర్మూర్ ఆస్పత్రి	8187028333
కామారెడ్డి ఆస్పత్రి	8187028444
బాన్సువాడ ఆస్పత్రి	8187028555

రక్తనిధి (బ్లడ్ బ్యాంకులు)

జిల్లా ఆస్పత్రి బ్లడ్ బ్యాంక్, నిజామాబాద్	08462-251251
రెడ్‌క్రాస్ సొసైటీ, నిజామాబాద్	08462-222002
ఎస్‌బీ వాలంటరీ బ్లడ్ బ్యాంక్, ఖలీల్‌వాడి	9490170727
రెడ్‌క్రాస్ సొసైటీ, కామారెడ్డి	08468-221096

తిరుమల సమాచారం

తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 15 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు



బాసర ఆలయ సమాచారం

బాసర : అన్నదానం రోజు 12.30 గంటలకు ప్రారంభం

శ్రీసరస్వతీ అమ్మవారి ఆలయంలో నిత్యపూజలు..

దర్శన వేళలు

ఉదయం : 04.00 దేవాలయం తెరుచుట, 07.30 గం॥ వరకు శ్రీ అమ్మవారి అభిషేకం, అలంకరణ, హారతి, ప్రసాదాల వితరణ 07.30–12.30గం వరకు సర్వదర్శనం

మధ్యాహ్నం: 12గం॥–12,30 గ॥ వరకు నివేదన హారతి, 12.30 నుండి 2 వరకు ద్వారబంధనం, 2 గంటల నుంచి 6 గంటల వరకు సర్వదర్శన, ఇతర పూజలు

సాయంత్రం : 6.30నుంచి ప్రదోషపూజ, 10.30 గంటలకు మహా– హారతి తీర్థప్రసాదం, ద్వారబంధనం, ఇతర పూజలు

అమ్మవారి ఆలయంలో ముఖ్య పండుగలు

శ్రీవ్యాసపౌర్ణమి–దసరా నవరాత్రోత్సవాలు
శ్రీ వసంత పంచమి – మహాశివరాత్రి

ఫోన్ నంబర్లు ....


గదుల కొరకు	08752-255503
ఈవో కార్యాలయం	255550
కార్యనిర్వహణాధికారి	255903
రైల్వేస్టేషన్	255504
పోలీస్ స్టేషన్	255120
వైశ్యసత్రం	255521
బ్రాహ్మణ సత్రం	255522



భవిష్యం

మేషం: ముఖ్య నిర్ణయాలలో మార్పులు వచ్చే అవకాశం ఉంది. అనుకోని ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. దైవ దర్శనాలు చేసుకుంటారు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.

వృషభం: పనుల్లో స్వల్ప అవరోధాలు. ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. ఆరోగ్య భంగం. రుణాలు చేయాల్సి వస్తుంది. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశ.



మిథునం: బాకీలు వసూలు అవుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. పరిచయాలు పెరుగుతాయి. ఇంటాబయటా అనుకూలం. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు హోదాలు.

కర్కాటకం: కుటుంబ సమస్యలు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

సింహం: అప్రయత్న కార్యసిద్ధి. పోటీపరీక్షల్లో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితులు.

కన్య: కొత్త రుణాలు చేస్తారు. దూర ప్రయాణాలు చేసే అవకాశం ఉంది. ఆరోగ్య భంగం. బంధువులతో మాటపట్టింపులు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిళ్లు.

తుల: ఉద్యోగయత్నాలు కలసివస్తాయి. సంఘంలో గౌరవం. కుటుంబంలో శుభకార్యాలు. ఆర్థికాభివృద్ధి. వృత్తి, వ్యాపారాలు సజావుగా కొనసాగుతాయి.

వృశ్చికం: నూతన ఉద్యోగ యోగం. ముఖ్య నిర్ణయాలు. మీ ఆశయాలు నెరవేరతాయి. స్థిరాస్తి లాభం. వ్యాపారులకు ఊహించని లాభాలు. ఉద్యోగులకు ప్రమోషన్లు.

ధనుస్సు: శ్రమకు ఫలితం కనిపించదు. ఉద్యోగ యత్నాలు నిరాశ కలిగిస్తాయి. ముఖ్యమైన పనులు ముందుకు సాగవు. వ్యాపార, ఉద్యోగాలు నిరుత్సాహపరుస్తాయి.

మకరం: బంధువుల నుంచి సమస్యలు. ఆర్థిక ఇబ్బందులు. ప్రయాణాలు వాయిదా వేస్తారు. వ్యాపారాలలో గందరగోళం. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

కుంభం: కొత్త మిత్రులు పరిచయం అవుతారు. శుభవార్తలు అందుతాయి. వ్యవహారాలలో అనుకూలత. సంఘంలో గౌరవం పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో సమస్యలు అధిగమిస్తారు.

మీనం: విద్యార్థులు శుభవార్తలు అందుకునే అవకాశం ఉంది. వ్యవహార విజయం. ఆహ్వానాలు, గ్రీటింగ్‌లు అందుతాయి. దైవ దర్శనాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

– సింహంభట్ల సుబ్బారావు





కామారెడ్డి అర్బన్: కామారెడ్డి పట్టణం గొల్లవాడ కేంద్ర ఉన్నతర ప్రాథమిక పాఠశాల విద్యాశాఖ నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలిచింది. పాఠశాల ఊరుస్తుండడంతో నిర్మించిన భవనం వృథాగా మారింది. పట్టణం చివరగా ఉండడం, మురికివాడ కావడంతో అటువైపు పిల్లలు వెళ్లట్లేదు. పాఠశాల భవనం శిథిలావస్థకు చేరి ఇలా మొక్కలు పెరుగుతున్నా పట్టించుకున్నవారే లేరు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నెంబర్ : 94942 60200

పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యే లక్ష్యం

ప్రభుత్వవిప్ గంపగోవర్ధన్

భిక్కనూరు: నిరుపేద విద్యార్థులకు కార్పొరేట్ విద్య సీఎం ధ్యేయమని ప్రభుత్వవిప్ గంపగోవర్ధన్ అన్నారు. భిక్కనూరు మండలంలోని శుక్రవారం రామేశ్వర్‌పల్లి గ్రామంలో రాజంపేట మండలానికి చెందిన కస్తూర్బా పాఠశాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ ఒకే ఏడాదిలోనే 506 గురుకుల పాఠశాలలను ప్రారంభించి రికార్డు సృష్టించాడన్నారు. ఒక్కో విద్యార్థిపై ఏడాదికి లక్ష20 వేలు ప్రభుత్వం ఖర్చు పెడుతోందన్నారు. జిల్లాల్లో అన్ని మండలాల్లో కస్తూర్బా పాఠశాలలు ఉన్నాయని వీటిని బాలికలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థినులకు కాస్మోటిక్ కిట్‌లను అం దజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నందరమేశ్, ఎంపీపీ తొగరి సుదర్శన్, మార్కెట్ కమిటీ చైర్మన్ అమృత్‌రెడ్డి, సర్పంచ్‌లు మద్ది శ్యామల చంద్రకాంత్‌రెడ్డి, పుష్ప, డీసీసీబీ డైరెక్టర్ చంద్రారెడ్డి, టీఆర్ఎస్ నాయకులు మోహన్‌రెడ్డి, కృష్ణమూర్తి, భూపాల్‌రెడ్డి, వీడీసీ అధ్యక్షుడు తక్కళ్ల నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ నేత కుటుంబానికి పరామర్శ

కామారెడ్డి రూరల్: మండలంలోని గూడెంలో టీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజాగౌడ్ కుటుంబాన్ని శుక్రవారం ప్రభుత్వవిప్ గంప గోవర్ధన్ పరామర్శించారు. గత వారం రోజుల క్రితం రాజాగౌడ్ తండ్రి రామాగౌడ్ మృతి చెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిప్పిరి ఆంజనేయులు, ఆత్మ కమిటీ చైర్మన్ బల్వంత్‌రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ మసూద్‌అలీ పాల్గొన్నారు.



భిక్కనూరులో కస్తూర్బా పాఠశాలను ప్రారంభిస్తున్న ప్రభుత్వవిప్

న్యూస్ బాక్స్

భౌతికశాస్త్రంతో మంచి భవిష్యత్తు



కామారెడ్డిటౌన్: భౌతికశాస్త్రంతో మంచి భవిష్యత్తు ఉంటుందని తెలంగాణ యూనివర్సిటీ భౌతిక శాస్త్ర విభాగ నిపుణులు డాక్టర్ లలిత అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్కే డిగ్రీ కళాశాలలో జరిగిన భౌతికశాస్త్రంపై అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భౌతికశాస్త్రంలో తగిన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని కోరారు. విద్యార్థులు అడిగిన పశ్నలను నివృత్తి పరిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్‌రెడ్డి, ప్రతినిధులు శ్రీనివాస్ రెడ్డి, సైదయ్య, గంగాధర్, రవి, సంతోష్, భూమేశ్ తదితరులున్నారు.

అయిత ధర్మదీక్ష వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



కామారెడ్డి టౌన్: కామారెడ్డి ఏరియా ఆస్పత్రి ఎదుట సీపీఎస్ ఉద్యోగులు చేపడుతున్న ఆయిత ధర్మదీక్ష కార్యక్రమ వాల్‌పోస్టర్లను వైద్యులు, సి బ్బంది ఆవిష్కరించారు. ప్రభుత్వ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్, ఆస్పత్రి సూపరింటెండెంట్ అజయ్‌కుమార్, వైద్యుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏవీ శ్రీనివాస్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

స.హ.చట్టం క్యాలెండర్ ఆవిష్కరణ

బీబీపేట: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో స.హ.చట్టం క్యాలెండర్‌ను ఎస్సై శోభన్‌బాబు ఆవిష్కరించారు. కార్యక్రమంలో స.హ.చట్టం రాష్ట్ర కమిటీ డైరెక్టర్ సలీం, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్యాంరావు, జిల్లా ఉపాధ్యక్షులు రవి, ప్రతినిధులు సోమయ్య, శంకర్, రాజలింగం, అబ్బయ్య, ఏఎస్సై తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

'స్వచ్ఛ కామారెడ్డి'కి సహకరించాలి



మాట్లాడుతున్న సీఐ శ్రీధర్‌కుమార్

కామారెడ్డిటౌన్: స్వచ్ఛ కామారెడ్డిగా తీర్చి దిద్దడానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని పట్టణ సీఐ శ్రీధర్‌కుమార్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో జరిగిన స్వచ్ఛభారత్ వ్యాపారుల అవగాహన సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. పట్టణంలో ప్రతీ ఇంటికి మరుగుదొడ్డి, సెప్టిక్ ట్యాంక్ నిర్మాణం తప్పని సరి అన్నారు. లేకుంటే అది కూడా చట్టరీత్యా నేరమే అన్నారు. ప్రస్తుతం స్పందించని వారి ఇంటికి విద్యుత్, నీటి సరఫరా కట్ చేస్తున్నారని ఇక గడువులోపు స్పందించకుంటే అవసరమైతే చట్టరిత్యా నేరమే అని కేసులు కూడా నమోదు అవుతాయన్నారు. కమీషనర్ రామాంజనేయరెడ్డి మాట్లాడుతూ రోడ్లపై చెత్త వేస్తే దశలవారిగా భారీగా జరిమానాలు విధిస్తామన్నారు. తడి-పోడి చెత్త వేరు చేసి ఇవ్వాలన్నారు. చెత్త రహిత ప్రాంతాల్లో చెత్త వేయవద్దని తెలిపారు. ఈ సమావేశంలో చైర్‌పర్సన్ పిప్పిరి సుష్మ, టీపీవో శైలజ, ఏంఈ భూమేశ్వర్, జవాన్ పర్వేజ్, పట్టణ వ్యాపారులు ఉన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఆటోడ్రైవర్లు

దోమకొండ: మండల కేంద్రంలో శుక్రవారం ఆటో ట్రాలీ డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తు వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. సీఐటీయూ ఆధ్వర్యంలో ఆటోడ్రైవర్లు ఈనెల 8న కామారెడ్డిలో జరిగే సభను విజయవంతం చేయాలని కోరుతూ వీటిని ఆవిష్కరించారు కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి నాగరపు ఎల్లయ్య, మెంగని రాములు, సురేష్, బాలు, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపులు రాజకీయంగా ఎదగాలి



కామారెడ్డి క్రైం: మున్నూరుకాపులు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని కృష్ణమందిర్ ఆవరణలో శుక్రవారం జరిగిన అశోక్‌నగర్ కాలనీ మున్నూరుకాపు సంఘం సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రంలో 13లక్షల మంది మున్నూరుకాపులు ఉంటారని అంచనాలు వేస్తుందన్నారు. కామారెడ్డి జిల్లాలో 260 గ్రామాల్లో మున్నూరుకాపు కులస్తులు ఉన్నారన్నారు. ఫిబ్రవరిలో లక్షలాది మందితో హైదరాబాద్‌లో మహాగర్జన పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. క్యాలెండర్లను ఆవిష్కరించారు. మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడు మామిండ్ల అంజయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుల శ్రీనివాస్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మహేందర్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గీత, మామిండ్ల రమేశ్, లక్కాకుల రాజ్‌కుమార్, ఉరుదొండ నరేష్, రమేశ్ పాల్గొన్నారు.

ప్రతిఇంట్లో మరుగుదొడ్డి ఉండాలి

మాచారెడ్డి: ప్రతి ఇంట్లో విధిగా మరుగుదొడ్డి నిర్మించుకోవాలని మాచారెడ్డి ఎంపీడీఓ లక్ష్మణ్ సూచించారు. శుక్రవారం మండలంలోని సోమారంపేటలో మరుగుదొడ్ల గురించి అవగాహన కల్పించారు. ప్రతిఇంట్లో మరుగుదొడ్డి నిర్మించుకుని ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మోజ్యానాయక్, ఫీల్డ్‌అసిస్టెంట్ దేవేందర్, గ్రామస్తులు గణేష్‌నాయక్ తదితరులు ఉన్నారు.

తుజాల్‌పూర్‌లో వైద్యశిబిరం

బీబీపేట: మండలంలోని శుక్రవారం తుజాల్‌పూర్‌లో ఉచిత గాలి కుంటు టీకాల శిబిరం నిర్వహించారు. పశు వైద్యురాలు హేమశ్రీ మాట్లాడుతు ఈ రోజు శిబిరంలో బర్రెలు, ఆవులకు టీకాలు వేసినట్లుగా చెప్పారు. ఈ శిబిరానికి గ్రామ సర్పంచ్ చెల్లపురం వెంకట్ గౌడ్, అతిథి గా పాల్గొన్నారు. ఈ శిబిరంలో పశు వైద్యురాలు హేమశ్రీ తో పాటు సిబ్బంది రాము,పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

శివాలయం వద్ద పారిశుధ్య పనులు చేపట్టాలి



కామారెడ్డి అర్బన్: పట్టణంలోని విద్యానగర్ కాలనీలోని శివాలయం వద్ద మున్సిపల్ కార్మికులు ఎలాంటి పారిశుద్ధ్య పనులు చేయడం లేదు. దీంతో శివాలయం పరిసరాలు పిచ్చిమొక్కలు ముళ్ల చెట్లతో పెరిగి పాములు విషపురుగులు తిరుగుతున్నాయి. డ్రైయినేజీ లేకపోవడంతో రోడ్డుపైకి నీరు వస్తోంది.

– టి. మోహన్, కామారెడ్డి.

11నుంచి రెండు జిల్లాల వాలీబాల్ టోర్నీ

సిరికొండ(నిజామాబాద్ రూరల్): మండలంలోని పాకాల గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన రవికుమార్, సందీప్ స్మారకార్థం నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలస్థాయి వాలీబాల్ టోర్నీని నిర్వహిస్తున్నట్లు స్నేహ యూత్ సభ్యులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం వారు మాట్లాడారు. ఈనెల 11, 12 తేదీల్లో ఈ టోర్నీ ఉంటుందన్నారు. టోర్నీలో విజేతలకు ప్రథమ బహుమతిగా రూ. పదివేలు, ద్వితీయ బహుమతిగా రూ.5వేల నగదు ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. టోర్నీలో పాల్గొనాలనుకునేవారు సెల్‌నం.9398278346, 9493451491, 9398673998, 9398456984లలో సంప్రదించాలని వారు కోరారు.

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఉద్యోగులు, జర్నలిస్టులకు మెరుగైన వైద్యం

- ఎంప్లాయీస్ అండ్ జర్నలిస్ట్‌ల హెల్త్ స్కీం సీఈవో కల్వకుంట్ల పద్మ
- రెవెన్యూ గెస్ట్‌హౌస్‌లో వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడి



ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్ రెడ్డితో సమావేశమైన సీఈవో పద్మ, అధికారులు

ఇందూరు(నిజామాబాద్ అర్బన్): ఉమ్మడి జిల్లాల ఉద్యోగులు, జర్నలిస్టులు, పదవీ విరమణ పొందినవారికి సత్వర వైద్య సేవలందించేందుకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో త్వరలో వెల్‌నెస్ కేంద్రాన్ని ప్రారంభిస్తామని ఎంప్లాయీస్ అండ్ జర్నలిస్ట్స్ హెల్త్ స్కీం(ఈహెచ్‌ఎస్) సీఈవో కల్వంకుంట్ల పద్మ అ న్నారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్‌లో రెవెన్యూ అతిథి గృహంలో వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటుపై పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడారు. ఈ భవ నం సెంటర్‌కు అనుకూలంగా ఉందన్నారు. ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, జర్నలిస్టుల కుటుంబ సభ్యులు 40వేల వరకు ఉన్నా రన్నారు. వారందరికీ జ్వరం నుంచి క్యాన్సర్ వరకు వివిధ రోగాలకు చికిత్స, మందులు ఉచితంగా అం దిస్తామన్నారు. ఈ వెల్‌నెస్ సెంటర్‌లో అత్యాధునిక వైద్య పరికరాలు, స్పెషలిస్టులు, వైద్యులు, ఒక జనరల్ మెడిసిన్ సర్జన్‌తోపాటు ఆయుర్వేద, హోమియోపతి, యోగాకు సంబంధించిన వైద్యులు ఉంటారన్నారు. రెవెన్యూ అతి థి గృహం అద్దెకు కాకుండా ఉచితంగా ఇవ్వాలని, దానికి తోడు పునరుద్ధరణ, ఆధునీకరణ పనులు పూర్తి చేసిన పిద ప వైద్య పరికరాలను, సంబంధిత వైద్యులను నియమిస్తామన్నారు. అంతకు ముందు ఈహెచ్‌ఎస్ సీఈవో పద్మ ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డిని కలిశారు. వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటుపై చర్చించారు. ఇందులో టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు కిషన్, కలెక్టరేట్ ఏవో శ్రీధర్, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ ఉన్నారు.

జర్నలిస్టులందరికీ హెల్త్‌కార్డులు

నిజామాబాద్‌నాగారం: జిల్లాలో ఉన్న ఉద్యోగులు, జర్నలిస్టులందరికీ హెల్త్‌కార్డుల ద్వారా వైద్యం అందిస్తామని వెల్‌నెస్ సెంటర్ సీఈవో కల్వకుంట్ల పద్మ అన్నారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జర్నలిస్టుల సాధకబాధకాలు తెలుసున్నారు. ఉద్యోగులతో సమానంగా వైద్యం అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జర్నలిస్టు కుటుంబంలో భార్య, భర్త, పిల్లలు అందరికీ ఈ సదుపాయం ఉంటుందన్నారు. జర్నలిస్టులు ఎవరు కూడా అపోహలు చెందకుండా హెల్త్‌కార్డులతో మెరుగైన వైద్యం పొందాలన్నారు. సమావేశంలో టీఎన్‌జీవోస్ జిల్లా సభ్యులు దయానంద్, అమృత్‌కుమార్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

టీఆర్‌ఎస్‌లో చేరిన బద్యానాయక్



టీఆర్‌ఎస్‌లో చేరిన బద్యానాయక్‌కు కండువా వేసిన మంత్రులు కేటీఆర్, పోచారం

బాన్సువాడ: టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, ఆలిండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు బద్యానాయక్ శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో రాష్ట్ర మునిసిపల్, ఐటీశాఖ మంత్రి కేటీఆర్, వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేస్తోన్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పార్టీకి భారీ స్పందన వస్తోందన్నారు. మంత్రి పోచారం మాట్లాడుతూ ప్రజాసంక్షేమం ద్వారా పార్టీ ప్రజల్లో దూసుకెళ్తోందన్నారు. పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. పార్టీలో చేరిన బద్యానాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం, నియోజకవర్గంలో మంత్రి పోచారం చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి టీఆర్‌ఎస్‌లో చేరానన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో తన వంతు సహకారం అందిస్తూ, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పార్టీలో చేరినవారిలో గిరిజన నేతలు గోప్యానాయక్, అంబర్‌సింగ్, బలరాం సింగ్, రాము రాథోడ్, మోహన్, హరిదాస్, రవికుమార్, గంగారాం, రాములు, 300 మంది కార్యకర్తలు ఉన్నారు.

జాతీయస్థాయి నెట్‌బాల్ టోర్నీకి భవాని



విద్యార్థిని అభినందిస్తున్న హెచ్‌ఎం, టీచర్లు

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): ఎస్‌జీఎఫ్ జాతీయ స్థాయి అండర్–14 నెట్‌బాల్ టోర్నీకి డిచ్‌పల్లి మండలం సుద్దులంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని కోటగిరి భవాని ఎంపికైనట్లు హెచ్‌ఎం ఏ.శంకర్ తెలిపారు. శుక్రవారం పాఠశాలలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇటీవల హైదరాబాద్ వీపీజీలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టు ద్వితీయ స్థానం సాధించడంలో భవాని కీలక పాత్ర పోషించి రాష్ట్ర జట్టుకు ఎంపికైందన్నారు. ఈనెల 13 నుంచి 16వ తేదీ వరకు సికింద్రాబాద్ జింఖానా మైదానంలో జరగబోయే జాతీయస్థాయి పోటీల్లో భవాని పాల్గొంటుందని తెలిపారు. భవానిని గ్రామ సర్పంచ్ సుంకం మోహన్, ఎంపీటీసీ ప్రవీన్‌గౌడ్, ఉప సర్పంచ్ శ్రావన్‌రెడ్డి, విద్యాకమిటీ చైర్మన్ దాస్, వీడీసీ సభ్యులు, టీచర్లు, పీఈటీ రమేశ్ అభినందించారు.

జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు వినోద్



వినోద్

సిరికొండ(నిజామాబాద్ రూరల్): జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు హుస్సేన్ నగర్ గ్రామ పరిధిలోని లొంక తండాకు చెందిన బానోత్ వినోద్‌నాయక్ ఎంపికయ్యాడు. గతేడాది నవంబర్‌లో వరంగల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి టోర్నీలో వినోద్ పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించాడు. పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని కోల్‌కతాలో ఈడెన్ గార్డెన్స్‌లో ఈనెల 8 నుంచి 10 వరకు బెంగాల్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే జాతీయస్థాయి టోర్నీలో వినోద్ పాల్గొననున్నాడు. పాలిటెక్నిక్ పూర్తి చేసిన వినోద్ ప్రస్తుతం కరీంనగర్‌లో డిఫెన్స్ అకాడమీలో ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, నేవీ విభాగాల్లో ఉండే ఉద్యోగాల కోసం శిక్షణ తీసుకుంటున్నాడు.

గెయిల్ స్పీడ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక..

కామారెడ్డి అర్బన్: జాతీయ యువ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన గెయిల్ స్పీడ్ స్టార్ సీజన్–3 జిల్లాస్థాయి క్రీడల్లో 37 మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని జిల్లా ప్రతినిధి మర్రి బాపురెడ్డి తెలిపారు. శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాస్థాయిలో 100 నుంచి 400 మీటర్ల వరకు పరుగుపందెం నిర్వహించామన్నారు. వీటిలో 37 మంది క్రీడాకారులు ఎంపికయ్యారన్నారు. వీరిని ఈనెల 9, 10, 11 తేదీల్లో విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తున్నామన్నారు. సమావేశంలో జాతీయ యువ సహకార సంఘ ప్రతినిధులు తునికి వేణు, జి.బాలకిషన్, జే.నరేష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

సాయిలు కుటుంబానికి రూ.25 లక్షలు ఇవ్వాలి

కలెక్టరేట్ ఎదుట వీఆర్‌ఏల ధర్నా



నిజామాబాద్ కలెక్టరేట్ ఎదుట నినాదాలు చేస్తున్న వీఆర్‌ఏలు

ఇందూరు(నిజామాబాద్ అర్బన్): కామారెడ్డి జిల్లాలో ఇసుక మాఫియా చేతిలో హత్యకు గురైన వీఆర్‌ఏ సాయిలు కుటుంబానికి ప్రభుత్వం రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జిల్లా వీఆర్‌ఏల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా చేశారు. అనంతరం టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు కిషన్ ఆధ్వర్యంలో ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీఆర్‌ఏల సంఘం జిల్లా అధ్యక్షుడు గైని దయాసాగర్ మాట్లాడారు. పిట్లం మండలం కంబాపురంలో కారేగావ్ వీఆర్‌ఏ సాయిలు ఇసుక కాపాలాకు వెళ్లాడన్నారు. అక్కడ ఇసుక అక్రమ రవాణాను అడ్డుకునే ప్రయత్నంలో సాయిలుపై ఇసుక మాఫియా ట్రాక్టర్ ఎక్కించి హత్య చేశారని ఆరోపించారు. అయితే కేసును కొందరు నాయకులు పక్కదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని, సీఐడీకి అప్పగించి విచారించాలన్నారు. ఉమ్మడి జిల్లాల్లో విధి నిర్వహణలో వీఆర్‌ఏలపై ఇసుక మాఫియా దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని, అరికట్టాలని కోరారు. వీఆర్‌ఏల సంఘం నాయకులు అబ్బయ్య, అనిల్, బాబు, రాఘవేందర్, సాయిలు, జనార్దన్, లింగం ఉన్నారు.

స్త్రీలను గౌరవించడం సంప్రదాయం

ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్

కామారెడ్డి క్రైం :

మహిళాలోకానికి వెలుగులు నింపిన సావిత్రిబాయిపూలేను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ప్రభుత్వవిప్ గంపగోవర్ధన్ అన్నారు. జిల్లాల కేంద్రంలోని వరలక్ష్మిగార్డెన్‌లో శుక్రవారం సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వవిప్ మాట్లాడుతూ స్త్రీలను గౌరవించడం, సమున్నత స్థానాన్ని కల్పించడంతోనే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందన్నారు. వివక్ష తొలగిపోవాలంటే విద్యాపరంగా మహిళలు ముందుండాలన్నా స్థానిక సంస్థల్లో ఇప్పటికే మహిళలకే 50 శాతం రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయన్నారు. చట్టసభల్లోనూ మహిళలకు రిజర్వేషన్ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం ఎస్సీ, ఎస్టీ మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.


మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ప్రభుత్వవిప్

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సత్తయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ పిప్పిరిసుష్మ, వైస్‌చైర్మన్ మసూద్‌అలీ, కౌన్సిలర్లు ముప్పారపు ఆనంద్, కుంభాల రవి యాదవ్, సంగిమోహన్, నాయకులు పిప్పిరి ఆంజనేయులు, భిక్కనూరు జడ్పీటీసీ నందరమేశ్, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు కొంగల వెంకటి, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌నాయక్, ప్రతినిధులు జంగం శ్రీశైలం, రెడ్యా, పూల్యా, గోపి, యాదయ్య, రాజ్‌కుమార్, టీఆర్‌ఎస్‌వి నాయకుడు చందు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల కోసం..


పింఛన్ల కోసం గుమిగూడిన లబ్ధిదారులు

దోమకొండ(కామారెడ్డి): దోమకొండ మండల కేంద్రంలో పింఛన్ల కోసం వృద్ధులు, మహిళల పాట్లు శుక్రవారం కొనసాగాయి. పింఛన్ డబ్బుల కోసం ఉదయం నుంచి తిరిగి పడిగాపులు పడ్డారు. బ్యాంకు నుంచి డబ్బులు తక్కువగా వచ్చాయని పోస్టుమస్టర్ తెలుపినా వారు వినలేదు. క్యూలైన్‌లో గొడవలకు దిగారు. వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని వారిని క్యూ లైన్‌లో పంపించారు. ఈనెల 10వతేదీ వరకు పింఛన్లు పంపిణీ చేస్తామని పోస్టుమాస్టర్ తెలిపారు.

కామారెడ్డిలో వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేయాలి


వినతిపత్రం ఇస్తున్న టీయూడబ్ల్యూజే సభ్యులు

కామారెడ్డిటౌన్(కామారెడ్డి): కామారెడ్డి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో వెల్‌నెస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ సీఈవో పద్మకు టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు లతీఫ్ తదితరులు వినతిపత్రం అందజేశారు. కామారెడ్డి జిల్లాలో 700లకు పైగా జర్నలిస్టులు విధులు నిర్వహిస్తున్నారని వారికి వైద్య చికిత్సల నిమిత్తం ప్రభుత్వ ఉద్యోగులకు కేటాయించిన విధంగా జర్నలిస్టులకు వెల్‌నెస్ సెంటర్ కేటాయించాలని వారు కోరారు.

తెలుగులోనే సంతకాలు పెట్టాలి

డీఈవో మదన్‌మోహన్


విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న డీఈవో

తాడ్వాయి(ఎల్లారెడ్డి): ప్రభుత్వ పాఠశాలలో ప ని చేసే ఉపాద్యాయులు హాజరు రిజిస్టరులో తె లు గు భాషలోనే సంతకాలను పెట్టాలని జిల్లా విద్యాశాఖాధికారి మదన్‌మోహన్ అన్నారు. ఆ యన శుక్రవారం తాడ్వాయి మండలంలోని క్రిష్ణాజివాడి గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి నాలుగవ శనివారం పాఠశాల ఆవరణలో ఉన్న మరుగు దొడ్లను శుభ్రం చేయాలన్నారు. ప్రతి శుక్రవారం మొక్కల కు నీళ్లను పోయాలన్నారు. మొక్కల చుట్టూ కంచెలు, టీగార్డులను ఏర్పాటు చేసి సంవరక్షించుకోవాలని సూచించా రు. ప్రతిరోజు స్వచ్ఛ భారత్‌కు సంబందించిన ప్రతిజ్ఞ చే యాలని, మెన్ ప్రకారం భోజనాన్ని అందించాలన్నారు. వ చ్చే వార్షిక పరీక్షలో 10వ తరగతి విద్యార్థులు ర్యాంకులు సా. దించేలా ఉపాద్యాయులు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా మొక్కలకు నీళ్లను పోశారు. అనంతరం పాఠశాల, ఉపాధ్యాయులు హాజరు రికార్డులను పరిశిలించారు. ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయిలో సైన్స్‌ఫేర్ గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఎంఈవో రామ స్వామి, ఎచ్‌ఎం గాలమ్మ, టీచర్లు ఉన్నారు.

సిద్ధరామేశ్వరాలయంలో ట్రెజరీ డైరెక్టర్ ప్రత్యేక పూజలు


ట్రెజరీ డైరెక్టర్‌ను సన్మానిస్తున్న ఆలయ అధికారులు

భిక్కనూరు(కామారెడ్డి): సిద్ధరామేశ్వరాలయంలో రాష్ట్ర ట్రెజరీ శాఖ డైరెక్టర్ ఎస్.ఆర్‌కే మూర్తి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన స్వామి వారికి ప్రత్యేకంగా అభిషేకం చేశారు. ఆలయ చరిత్రను అడిగి తెలుసుకున్నారు. మూర్తికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ప్రభులింగంప్ప, సదాశివమహంత్, ఫౌండర్ ట్రస్టీ ఇన్‌ఛార్జి ప్రభులింగప్ప, పూజారి సిద్ధగిరిశర్మ, సిబ్బంది లక్ష్మణ్, సత్యనారాయణ, ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు అందె దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై తపస్ ఆందోళనలు

కామారెడ్డిటౌన్: తపస్ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలపై దశలవారిగా ఆందోళనల కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తపస్ జిల్లా అధ్యక్షుడు రమేష్‌గౌడ్ తెలిపారు. ఈనెల 19న, 31వ తేదీలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమ కరపత్రాలను స్థానిక కార్యలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్లుగా ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాలల పట్ల ఉదాసీన వైఖరి కనబరుస్తుందని విమర్శించారు. సీపీఎస్ విధానం రద్దు చేయాలన్నారు. తపస్ ఆధ్వర్యంలో 20 విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు పుల్గం రాఘవరెడ్డి, లక్ష్మన్‌రావు, జిల్లా కార్యదర్శులు శ్రీరాం లక్ష్మిపతి, దత్తాచారి, నాయకులు గిరి, రాజశేఖర్, సంగమేశ్వర్, శశిధర్, రమేశ్‌రెడ్డి తదితరులున్నారు.

7న విద్యార్థులకు ప్రతిభ పరీక్ష

కామారెడ్డి అర్బన్(కామారెడ్డి): దీన్‌దయాళ్ పరిశథ్ యోజన కింద నెలనెలా ఉపకార వేతనాలు అందజేయడానికి పాఠశాల విద్యార్థులకు ఈనెల 7న ఆదివారం మధ్యాహ్నం 3గంటల నుంచి 4గంటల వరకు కామారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతిభ పరీక్ష నిర్వహించనున్నట్లు కామారెడ్డి ప్రధాన తపాలాధికారి గంగరాంగౌడ్ తెలిపారు. జిల్లాలోని 6, 7, 8, 9 తరగతుల విద్యార్థులు 213 మంది హాల్‌టిక్కెట్లు పొందారని ప్రధాన తపాలాధికారి పేర్కొన్నారు.

లబ్ధిదారులందరికీ 'దీపం' కనెక్షన్లు ఇస్తాం



సదాశివనగర్(ఎల్లారెడ్డి): ఇంటింటికీ దీపం సిలిండర్లను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో దీపం పథకం కింద లబ్ధిదారులకు సిలిండర్లను అందజేశారు. సదాశివనగర్ మండలానికి 929 మంజూరైనట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సిలిండర్లను అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బంజ విజయ శివకుమార్, జడ్పీటీసీ పడిగెల రాజేశ్వర్ రావ్, సీడీసీ చైర్మన్ నారెడ్డి లింగారెడ్డి, వైస్ ఎంపీపీ రూపెందర్ రెడ్డి,ఏఎంసీ చైర్మన్ శ్యామ్‌రావ్, ఏఎంసీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, హెచ్‌పీ గ్యాస్ డీలర్ గాదారి గంగారెడ్డి, శ్రీనివాస్, ప్రదీప్ రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీభూమాగౌడ్, తహశీల్దార్ అమీన్‌సింగ్ తదితరులున్నారు.

ట్యాబ్‌లపై అవగాహన కలిగి ఉండాలి

సిబ్బంది తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన వైద్యాధికారి



సదాశివనగర్(ఎల్లారెడ్డి): ట్యాబ్‌లపై సూపర్‌వైజర్లకు కనీస అవగాహన లేకుంటే డ్యూటీ చేయడం ఎందుకని వాటిపై పూర్తి అవగాహన ఉండాలని జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ట్యాబ్‌ల నిర్వహణపై ఏఎన్‌ఎంలకు అవగాహన కల్పించే బాధ్యత సూపర్‌వైజర్లదేనన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేయవద్దన్నారు. ప్రతీరోజు నిర్వహిస్తున్న ఓపీని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ వైద్యాధికారి చంద్రశేఖర్, సూపర్‌వైజర్లు శ్రీనివాస్ రెడ్డి, రాజశ్రీ, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

7న జిల్లా గాండ్ల తేలికుల సంఘం ఎన్నికలు



పిట్లం(జుక్కల్): ఈనెల 7న బిచ్కుంద మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గాండ్ల తేలికుల జిల్లా ఎన్నికలు నిర్వహించనున్నట్లు జిల్లా కార్యదర్శి గాండ్ల లింగం తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ ఎన్నికలు ఉదయం 11 గంటల ప్రాంతంలో నిర్వహిస్తున్నందున, సంఘంలో సభ్యత్వం గల సభ్యులందరూ సకాలంలో హాజరై ఎన్నికలు విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు సత్యం, భాస్కర్, నాగనాథ్, సాయిలు, హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వాస్పత్రులు



భిక్కనూరు: ప్రైవేట్ ఆస్పత్రులకు ధీటుగా ప్రభుత్వాస్పత్రుల్లో సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని జిల్లా కాయకల్ప పర్యావేక్షణ బృందం సభ్యులు హేమరాజ్‌సింగ్, రాములులు చెప్పారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిని వారు సందర్శించారు. ఈ సందర్భంగా రోగులకు అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. వారి వెంట వైద్యులు సంజీవ్, ఫార్మాసిస్టు విఠోభా, ఎంపిహెచ్‌ఈఓలు రమేశ్, రామక్రిష్ణ, సుజాత, మమత తదితరులు ఉన్నారు.

జిల్లాలో 92 శాతం 'భగీరథ' పనులు పూర్తి


చౌదరీ నాయుడు

బాన్సువాడ: జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో 92శాతం మిషన్ భగీరథ పనులు పూర్తయ్యాయమని ఆశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ చౌదరీనాయుడు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సింగూరు వద్ద నిర్మిస్తున్న ఇంటెక్ వెల్స్‌లో 270హెచ్‌పీ మోటర్ల బిగింపు పూర్తయిందన్నారు. బాన్సువాడ, ఎల్లారెడ్డి, జుక్కల్, బోధన్ నియోజవర్గాల పరిధిలో 1520కి.మీ పైప్‌లైన్ వేయాల్సి ఉండగా, ఇప్పటికే 1468కి.మీ పైప్‌లైన్ పనులు పూర్తయిందన్నారు. రూ.1,300 కోట్లతో ఈ పనులు కొనసాగుతున్నాయన్నారు. 745 గ్రామాలకు నీటిని సరఫరా చేస్తామని, ఏడాదికి 1.9టీఎంసీల నీరు అవసరముంటుందన్నారు. 40చోట్ల భారీ ట్యాంకుల నిర్మాణపు పనులు పూర్తయ్యాయన్నారు. మరో నెల రోజుల్లోపు పనులన్నీ పూర్తవుతాయని తెలిపారు.

బంధనాలు విడిపిం
సాక్షికి వందన



నాలుగేళ్ల క్రితం తాడ్వాయి మండలం కృష్ణాజీవాడిలో తూకంలో మోసం చేస్తున్నాడని మక్కల వ్యాపారిపై రైతులు తిరగబడ్డారు. ఈ విషయమై పోలీసులు జోక్యం చేసుకోగా రైతులకు పోలీసులకు మధ్య ఘర్షణ జరిగింది. దీంతో పోలీసులు రైతులపై హత్యాయత్నం కేసులు నమోదు చేసి, 22 మందిని అరెస్టు చేసి జైలుకు పంపారు. రౌడీషీట్లు కూడా తెరిచారు. రైతులపై నమోదైన హత్యాయత్నం కేసులు కోర్టులో కొట్టివేసినా వారిపై రౌడీషీట్లు కొనసాగుతూ వచ్చాయి. పోలీసు స్టేషన్ నోటీసుబోర్డుపై రైతుల ఫొటోలు నాలుగేళ్లుగా ఉండసాగాయి.

గత నవంబర్ 9న 'సాక్షి' మెయిన్ పేజీలో 'రైతన్నపై రౌడీముద్ర' శీర్షికన ప్రచురించిన కథనంతో పోలీసు అధికారులు స్పందించారు. అప్పట్లోనే జిల్లా ఎస్పీ శ్వేత రైతుల ఫొటోలను నోటీసుబోర్డు నుంచి తొలగించాలని ఆదేశించారు.

రౌడీషీట్ ఎత్తివేతపై రైతుల హర్షం

'సాక్షి' కథనంతోనే పోలీసులు స్పందించారు..

రెండేళ్లుగా వేదన అనుభవించాం..

ఏ గొడవ జరిగినా బైండోవర్ చేసేవారు..

పత్రికకు రుణపడి ఉంటాం.. : కృష్ణాజీవాడి రైతులు

కామారెడ్డి జిల్లా కృష్ణాజీవాడి రైతులపై రౌడీముద్ర
శ్వేత ప్రకటించిన విషయం తెలిసిందే.. ఈ నిర్ణయ
శుక్రవారం 'సాక్షి'తో బాధిత రైతులు మాట్లాడారు.
రౌడీషీట్ కేసులు నమోదు చేశారని, రెండేళ్లుగా త
గ్రామంలో ఏ చిన్న గొడవ జరిగినా దినమంతా ప
ఎదుట బైండోవర్ చేసేవారని వాపోయారు. పోలీ
రౌడీషీటర్లుగా పెట్టడంతో.. గ్రామంలో తలెత్తుకోలే
పోలీసులు, అధికారులు స్పందించారన్నారు. తమ
చిన సాక్షికి వందనాలు తెలుపుతున్నామన్నారు.

ప్రతి ఒక్కరిలో ఏదో ఒక కళ ఉంటుంది. దానిని అందిపుచ్చుకున్నవారే ఆయా రంగాల్లో రాణిస్తారు. జిల్లాకేంద్రానికి చెందిన నరసింహం పట్టుదలతో చిత్రలేఖనంలో రాణిస్తున్నారు. చిన్నప్పటి నుంచే పెయింటింగ్‌పై ఉన్న ఆసక్తితో అద్భుతమైన చిత్రాలను వేస్తూ, వాటిని ఆన్‌లైన్‌లో విక్రయిస్తున్నారు. కొంతకాలం బెంగళూరులో ఉన్న ఆయన ప్రస్తుతం జిల్లాకేంద్రంలోనే పెయింటింగ్‌లను విక్రయిస్తున్నారు. లివర్ సంబంధిత వ్యాధితో చనిపోయిన తన భార్య పేరిట వచ్చిన ఆదాయంలో కొంత పేదలకు ఆర్థిక సహాయం అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు.





భళా.. నరసింహ చిత్రకళ

- ఆకట్టుకునే పెయింటింగ్‌లతో ప్రదర్శన
- ఆన్‌లైన్‌లోనూ విక్రయం
- భార్య పేరిట పేదలకు ఆర్థిక సహాయం
- ఆదర్శంగా నిలుస్తున్న చిత్రకారుడు

నిజామాబాద్‌కల్చరల్(నిజామాబాద్‌అర్బన్): జిల్లా కేంద్రంలోని ఆర్యనగర్‌కు చెందిన నరసింహకు చిన్నప్పటి నుంచే చిత్రాలు వేయడంలో ఆసక్తి ఉండేది. పాఠశాల, కళాశాల స్థాయిలో ఎన్నో చిత్రలేఖన పోటీల్లో పాల్గొని బహుమతులు సాధించారు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా డిగ్రీ మధ్యలోనే మానేసిన నరసింహం చిత్రలేఖనంను ఉపాధిగా మలచుకున్నారు. మొదట కార్డ్‌బోర్డు, కాగితాలపై చిత్రాలను గీసేవారు. తరువాత కాన్వాస్ పెయింటింగ్‌లో పట్టు సాధించారు. రవివర్మ పెయింటింగ్స్‌ను ఆదర్శంగా తీసుకుని మరిన్ని అద్భుతమైన చిత్రాలను వేస్తున్నానంటున్నారు నరసింహం.

ఆదరణ లేక బెంగళూరుకు..

నరసింహం తాను గీసిన చిత్రాలను ప్రదర్శనల్లో పెట్టి విక్రయించేవారు. అయితే జిల్లాలో చిత్రాలకు అంతగా ఆదరణ లేకపోవడంతో 1993లో హైదరాబాద్‌కు వెళ్లారు. అక్కడే చిన్న కార్యశాలను ఏర్పాటు చేసుకొని ప్రదర్శనలిచ్చేవారు. పిల్లలకు చిత్రలేఖనంలో శిక్షణ ఇస్తూ ఉపాధి పొందారు. చేతితో గీసిన చిత్రాలకు బెంగళూరులో మంచి ఆదరణ ఉందని స్నేహితుల ద్వారా తెలుసుకొని అక్కడికి వెళ్లారు. 2011 వరకు అక్కడే ఉన్నారు. పదుల సంఖ్యలో ప్రదర్శనలిచ్చి ఆకట్టుకున్నారు. అక్కడి ప్రజల జీవనశైలి, పల్లెటూరి వాతావరణం నేపథ్యంలో అందమైన చిత్రాలు గీసేవారు.



భార్య మరణంతో..

2011లో నరసింహం భార్య అనారోగ్యానికి గురికావడంతో తిరిగి జిల్లాకు చేరుకున్నారు. 2014 వరకు చిత్రలేఖనానికి దూరంగా ఉండి భార్యకు సేవలందించారు. కానీ ఆమె లివర్ సంబంధిత వ్యాధితో మృతి చెందారు. అప్పటినుంచి ఈ వ్యాధి బారిన పడిన పేదలకు అండగా ఉంటున్నారు నరసింహం. తాను వేసిన చిత్రాలను విక్రయిస్తూ అందులో నుంచి 20 శాతం డబ్బును పేదలకు ఇస్తూ సేవాభావాన్ని చాటుకుంటున్నారు. ప్రస్తుతం జిల్లాకేంద్రంలో ఉంటున్న నరసింహం తన కాన్వాస్ చిత్రాలను ఆన్‌లైన్‌లోనే ప్రదర్శిస్తూ విక్రయిస్తున్నారు. నరసింహ.కామ్ అనే వెబ్‌సైట్‌లో తన చిత్రాలను ప్రదర్శనకు ఉంచుతున్నారు. యూరప్ దేశాల్లో సౌత్‌బేస్, ఆర్ట్‌నేచర్ వంటి అంతర్జాతీయ ఆన్‌లైన్ ప్రదర్శనల్లో తన చిత్రాలను పెడుతున్నారు. ఇప్పటికీ వందల సంఖ్యలో చిత్రాలను ఆలయాలకు, చర్చిలకు, నూతన గృహాలకు, ప్రైవేట్ కంపెనీలకు విక్రయిస్తున్నారు.

చిత్రలేఖనమే పోషిస్తోంది..

నాకు చిన్నప్పటి నుంచి చిత్రలేఖనం ఎంతో ఇష్టం. అదే అలవాటుగా మారడంతో పూర్తి పట్టు సాధించాను. ప్రస్తుతం కాన్వాస్ పెయింటింగ్స్ వేస్తున్నాను. గతంలో జిల్లాలో ఆదరణ అంతగా ఉండేది. కాదు ఇప్పుడిప్పుడే ఆదరణ పెరుగుతోంది. శిక్షణ లేకుండానే చిత్రలేఖనం వేయడం సాధన చేశాను. పనిపై ఇష్టం ఉంటే ఏదైనా సాధించవచ్చు. ప్రస్తుతం ఆన్‌లైన్ ప్రదర్శనలిస్తున్నాను.

– నరసింహ, చిత్రకారుడు

బోధనలో నేర్పరి

- బట్టాపూర్ ఉపాధ్యాయుడు నర్సయ్య
- విద్యార్థుల కోసం వర్క్‌బుక్‌ల రూపకల్పన
- సులభంగా అక్షరాలను గుర్తుంచుకునేలా..

మోర్తాడ్(బాల్కొండ): బుడి బుడి అడుగులతో బడిలో చేరే విద్యార్థులకు ఆకట్టుకునేలా విద్యను బోధించడంలో నేర్పరి అయిన ఏర్గట్ల మండలం బట్టాపూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు నర్సయ్య మరో సులభమైన పద్ధతికి శ్రీకారం చుట్టారు. విద్యార్థుల కోసం ''బడికి రడీ'', ''ఏటూజడ్'' అనే రెండు వర్క్‌బుక్‌లను తయారు చేశారు. వీటిని ఇటీవల ఎంఈవో బక్కూరి రాజేశ్వర్, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు భాస్కర్‌లు ఆవిష్కరించారు. తెలుగులోని అన్ని అక్షరాలు నేర్చుకోవడంతో పాటు రాయడం, అక్షరాలను గుర్తుంచుకోవడానికి సులభమైన పదాలతో సరికొత్త వర్క్‌బుక్ తయారు చేశారు నర్సయ్య. అలాగే ఇంగ్లీష్ అక్షరాలను నేర్చుకోవడానికి, పదాలను అర్థం చేసుకోవడం కోసం మరో వర్క్‌బుక్‌ను రూపొందించారు. విద్యా విధానంలో సమగ్ర మూల్యాంకనంను అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా చదవడం, రాయడం, నేర్చుకోవడం కోసం త్రిపుల్ ఆర్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ప్రతి విద్యా సంవత్సరంలో ఆగస్టు నుంచి నవంబర్ వరకు త్రిపుల్ ఆర్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి అనుగుణంగానే రెండు వర్క్‌బుక్‌ను రూపొందించినట్లు నర్సయ్య వివరించారు. ఈ వర్క్‌బుక్‌లను పాఠశాలలోనే కాకుండా హోంవర్క్ చేయడానికి ఉపయోగపడే విధంగానే తయారు చేసినట్లు నర్సయ్య తెలిపారు. ఈ రెండు వర్క్‌బుక్‌లు విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఉన్నాయని మండల విద్యాశాఖ అధికారి బక్కూరి రాజేశ్వర్ వివరించారు. విద్యార్థుల కోసం రెండు వర్క్‌బుక్‌లను రూపొందించిన ఉపాధ్యాయుడు నర్సయ్యను పలువురు అభినందిస్తున్నారు.



విద్యార్థుల కోసం రూపొందించిన వర్క్‌బుక్‌లు, నర్సయ్య

...దిన ...ాలు

...తొలగించింది. రౌడీషీట్ తొలగిస్తున్నట్లు ఎస్పీ ...ంపై బాధిత రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 2014లో తమపై అకారణంగా పోలీసులు ...మనోవేదనకు గురయ్యామని అన్నారు. ...స్టేషన్‌లో ఉంచేవారని, తహసీల్దార్ ...స్టేషన్‌లో నోటీసుబోర్డుపై తమ ఫొటోలను ...యామన్నారు. సాక్షి కథనంతోనే ...రౌడీషీట్ బంధనాల నుంచి విముక్తి కల్పిం

తాడ్వాయి(ఎల్లారెడ్డి):

సాక్షికి కృతజ్ఞతలు..



సాక్షి దినపత్రిక వచ్చిన కథనంతోనే మాపై కేసులు ఎత్తివేశారు. అందుకు కృషిచేసిన 'సాక్షి'కి కృతజ్ఞతలు తెలుపుతున్నాం. రౌడీ ముద్రతో రెండేళ్లుగా చాలా ఇబ్బందులు పడ్డాను. రౌడీషీట్ తొలగిస్తున్నట్లు ఎస్పీ ప్రకటించారు. ఇప్పుడు కుటుంబ సభ్యులతో చాలా సంతోషంగా ఉంటున్నాను. గ్రామంలోనే వ్యవసాయం చేసుకుంటున్నాను.

– గడి ముందటి విఠల్‌రావు, రైతు

చిన్న గొడవైనా.. బైండోవర్..



మాపై రౌడీషీట్ ఉండడంతో గ్రామంలో ఏ చిన్న గొడవ జరిగినా పోలీసులు మమ్మల్ని పోలీసు స్టేషన్‌కు పిలిపించుకునే వారు. దినమంతా పోలీసు స్టేషన్‌లోనే ఉంచి సాయంత్రం తహసీల్దార్ ముందు బైండోవర్ చేసేవారు. 'సాక్షి' పుణ్యమా అని ఆ బాధ తొలగిపోయింది.

– మామిండ్ల చిన్న నర్సయ్య, రైతు

రుణపడి ఉంటాం..



రౌడీముద్ర నుంచి మాకు విముక్తి కలిగించినందుకు సాక్షి పేపర్‌కు ఎంతో రుణపడి ఉంటాం. పోలీసులు అనవసరంగా మాపై రౌడీషీటర్లుగా కేసులు పెట్టి బాధలకు గురిచేశారు. సాక్షి కథనంతో మాపై కేసులు ఎత్తేయడం మాకు ఎంతో ఆనందంగా ఉంది. సాక్షికి ఎంతో రుణపడి ఉన్నాం.

– దాసరి చిన్న నర్సిములు, రైతు

రాష్ట్రమంతా మా గురించే..



రైతన్నలపై రౌడీముద్ర అని సాక్షి పేపరులో వార్త రావడంతోనే పోలీసు అధికారులు స్పందించారు. రాష్ట్రమంతటా ఈ వార్త పాకింది. రోజు కూలీనాలీ చేసుకుంటూ జీవనం గడుపుకునే వాళ్లం. ఈ కేసుతో రెండు సంవత్సరాలు నరకయాతన పడ్డాం. ఏ ఊరికి పోదామన్నా వీలు కాకపోయేది. ఇప్పుడు చాలా సంతోషంగా ఉంది. సాక్షికి ధన్యవాదాలు..

– తొడెంగల స్వామి, రైతు

సాక్షి మొదట స్పందించింది..



తాడ్వాయి పోలీసు స్టేషన్‌లో రౌడీషీటర్ల పేరుతో మా ఫొటోలు అతికించారు. ఈ ఫొటోలను పోలీసు స్టేషన్‌కు వెళ్లిన ప్రతి ఒక్కరు చూసేవారు. దీంతో మేం గ్రామంలో తల ఎత్తుకుని తిరిగే పరిస్థితి లేకపోయింది. మానసికంగా, ఆర్థికంగా చాలా కుంగిపోయినం. ఈ విషయాన్ని సాక్షి పేపర్‌లోనే మొట్టమొదట వార్త వచ్చింది. మమ్మల్ని బంధ విముక్తులను చేసింది. ధన్యవాదాలు..

– దాసరి రాజేందర్, రైతు

ఎలక్షన్ వస్తే అదుపులోకి..



మాపై రౌడీషీట్ ఉండడంతో ఎన్నికల సమ యంలో పోలీసు లు మమ్మల్ని రెండు రోజుల ముందే అదుపులోకి తీసుకునేవారు. కేసులు నమోదు అయినప్పటి నుంచి వేరే గ్రామాలకు వెళ్లాలంటే భయపడేవాళ్లం. ఈ సమయంలో సాక్షి మాపై వార్త ప్రచురించింది. మాపై కేసులు తొలగిపోయాయి. ఇప్పుడు చాలా సంతోషంగా ఉంది.

– దాసరి పెద్ద నర్సయ్య, రైతు

గ్రీన్ జనార్దన్

- పర్యావరణ ప్రేమికుడు
- ఉద్యమంలా మొక్కల పెంపకం
- ఇప్పటివరకు లక్షకుపైగా..
- కట్టూబొట్టూ పచ్చదనమే..
- కరపత్రాలతో అవగాహన

రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యం బారి నుంచి పర్యావరణాన్ని కాపాడాలంటే పచ్చదనంతోనే సాధ్యమనుకున్నాడు. అందుకే మొక్కల పెంపకంను ఉద్యమంలా చేపట్టాడు. దాదాపు లక్షకుపైగా సొంతంగా మొక్కలు నాటారు. పచ్చదనంపై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఆకుపచ్చ రంగు షర్టు, వాహనంపై కనిపిస్తుంటాడు. కరపత్రాలు ముద్రించి పంపిణీ చేస్తుంటారు. ఆయనే జిల్లాకేంద్రానికి చెందిన రావుట్ల జనార్దన్.

నిజామాబాద్‌కల్చరల్(నిజామాబాద్‌అర్బన్):



శ్మశాన వాటికలో మొక్కలు నాటుతున్న జనార్దన్ (ఫైల్)



అప్పటి కలెక్టర్ రోనాల్డ్‌రోస్ చేతులమీదుగా పచ్చదనం పుస్తకం ఆవిష్కరణ

పచ్చదనం అంటే ప్రాణం..

కాలుష్యం బారి నుంచి పర్యావరణాన్ని రక్షించాలని కంకణం కట్టుకున్నాడు జనార్దన్. పరిసరాలు పచ్చదనంతో కళకళలాడాలని ఎల్లప్పుడు పరితపిస్తుంటాడు. పచ్చని చెట్లంటే ఆయనకు ఎంతో మక్కువ. నగరంలోని పద్మానగర్‌లో నివాసం ఉండే రావుట్ల జనార్దన్ సిరికొండ మండలానికి చెందినవారు. వ్యాపారరీత్యా జిల్లా కేంద్రంలో రెండు దశాబ్దాల కింద స్థిరపడ్డారు. మొదటగా 2009లో ధర్పల్లి మండలం మైలారం గ్రామంలో మొక్కలు నాటారు. అప్పటి నుంచి ఇప్పటివరకు పలు సందర్భాల్లో మొక్కలు నాటుతూనే ఉన్నారు. తన వ్యాపారంలో వచ్చే లాభాల్లో నుంచి కొంత మొక్కల సంరక్షణ కోసం కేటాయిస్తున్నారు. కేవలం పర్యావరణ హితం కోసమే మొక్కలు నాటుతున్నానని, ప్రజలకు పచ్చదనంపై అవగాహన కల్పిస్తున్నానని అంటున్నాడు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహార కార్యక్రమాల్లోనూ పాల్గొంటూ జిల్లావ్యాప్తంగా పెద్దఎత్తున మొక్కలు నాటారు.

కరపత్రాలతో అవగాహన..

పచ్చదనంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు 40 వేల కరపత్రాలు ముద్రించి పంపిణీ చేశారు. 'చెట్లుంటే పురోగతి–లేకుంటే అధోగతి' పుస్తకంతోపాటు మరో రెండు పుస్తకాలను ముద్రించారు. ఓ మానవా! ప్లాస్టిక్ కవర్లు మానవా కరపత్రాలు, 'ఒక్కసారి ఆలోచించండి' అని ముద్రించిన కరపత్రాలు పంపిణీ చేశారు. 2015 ఆగస్టు 3న అప్పటి కలెక్టర్ రోనాల్డ్‌రోస్ చేతుల మీదుగా చెట్ల ప్రాముఖ్యతపై ముద్రించిన పుస్తకాన్ని, 2015 సెప్టెంబర్ 8న రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్సీ వీజీ గౌడ్ చేతులమీదుగా కరపత్రాలను ఆవిష్కరించారు. జనవిజ్ఞాన వేదిక అవగాహన కార్యక్రమంలో చెట్ల ప్రాముఖ్యతపై ప్రసంగించారు.

గ్రీన్ సొసైటీ పేరుతో..

ఏటా తరిగిపోతున్న అటవీ సంపదను పెంచేందుకు 2006లోనే 'సిరివెన్నెల గ్రీన్ సొసైటీ' పేరుతో స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశారు. ఈ వేదికగా మొక్కలు నాటే ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. పదేళ్ల కాలంలో జిల్లావ్యాప్తంగా తిరుగుతూ లక్ష మొక్కలు నాటారు. డిచ్‌పల్లి మండలంలోని 15 గ్రామాల్లో, నగరంలోని 60 పాఠశాలలు, కాలనీలు, పార్కులు, స్మశాన వాటికలు, నగర శివారులోని రైస్ మిల్లులు, జూనియర్ కళాశాలలు, పలు ప్రదేశాల్లో ఎక్కడ ఖాళీ స్థలం కనబడినా మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను అక్కడి స్థానికులకు అప్పగించారు. మొక్కలను తరలించేందుకు ఇటీవల ఒక ఆటోను సైతం కొనుగోలు చేశారు. ఎవరైనా మొక్కలు కావాలని సంప్రదిస్తే ఆటోలో మొక్కలు వేసుకొని స్వయంగా తీసుకెళ్లి అందిస్తున్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యతను కూడా తరచూ పర్యవేక్షిస్తున్నారు.



ప్రజల్లో చైతన్యం తెస్తా..

ప్రస్తుతం వాతావరణంలో కాలుష్యం పెరిగిపోయింది. అటవీ సంపద తగ్గిపోతోంది. ఈ సమస్య రానున్న రోజుల్లో జటిలం కావద్దనే ఉద్దేశంతో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి. నావంతుగా ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు కృషి చేస్తున్నా.

– రావుట్ల జనార్దన్, సిరివెన్నెల సొసైటీ వ్యవస్థాపకుడు

త్వరలో సీఎం వద్దకు లాయర్ల సమస్యలు

–రాష్ట్ర ఫెడరేషన్ అధ్యక్షుడు హరిమోహన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు హరిమోహన్‌రెడ్డి

నిజామాబాద్ లీగల్(నిజామాబాద్ అర్బన్): న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరలో సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తామని, అందుకు న్యాయవాదులంతా కలిసి రావాలని ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ రాష్ట్ర అధ్యక్షుడు హరిమోహన్‌రెడ్డి కోరారు. శుక్రవారం జిల్లా కోర్టు న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి హరిమోహన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటుకు న్యాయవాదులు చేసిన ఉద్యమం గొప్పదన్నారు. అలాంటి న్యాయవాదులకు ప్రభుత్వం ఎలాంటి సంక్షేమాలు ప్రకటించలేదన్నారు. న్యాయవాదులకు ఇండ్ల స్థలాలు కేటాయించే విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లి సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయవాదులు తమ వృత్తి నుంచి విరమించుకుంటే వారి భవిష్యత్‌కు సరిపడ ఆర్థిక భృతిని అందాల్సిన అవసరం ఉందన్నారు. వైద్యులపై దాడులు చేసినవారిని శిక్షించేందుకు ఎలాంటి చట్టాలు తెచ్చారో, న్యాయవాదుల వృత్తిని రక్షించేందుకు అలాంటి చట్టాలు అవసరమన్నారు. న్యాయవాదులకు ఆరోగ్య భద్రత కార్డులు, జూనియర్ న్యాయవాదులకు స్టయిఫండ్ ఇచ్చేలా ప్రభుత్వంతో మాట్లాడుతామన్నారు. న్యాయవాదుల కోసం హైదరాబాద్‌లో అతిథి గృహాన్ని నిర్మించుచాల్సిన అవసరం ఉందన్నారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ న్యాయవాదులు తమ డిమాండ్లు సాధించుకునేందుకు 2018 సంవత్సరాన్ని ఉపయోగించుకోవాలన్నారు. కామారెడ్డి, ఎల్లారెడ్డి, బోధన్ బార్ అసోసియేషన్ల అధ్యక్షులు వెంకట్‌రాంరెడ్డి, గోపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు దేశాయి, నిజామాబాద్ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్, న్యాయవాదులు పాల్గొన్నారు.

జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌డీవో వెంకటేశ్వర్లు

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): మహిళా సంఘాల రుణాలు మంజూరు, రికవరీలో నిజామాబాద్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపాలని డీఆర్‌డీవో వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శుక్రవారం డిచ్‌పల్లిలోని టీటీడీసీలో జిల్లా సమాఖ్య సమావేశం నిర్వహించారు. దీనిలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. స్త్రీనిధి రుణాల మంజూరు, రికవరీలో రాష్ట్రస్థాయిలో జిల్లాకు 8 అవార్డులు రావడం హర్షణీయమన్నారు. జిల్లా, మండల సమాఖ్యలు, ఐకేపీ సిబ్బంది సంయుక్త కృషితోనే ఈ అవార్డులు వచ్చాయన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో మరిన్ని అవార్డులు సాధించేలా స్వయం సహాయక సంఘాల సభ్యులు సహకరించాలన్నారు. జిల్లా సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు, డీపీఎం సంధ్యారాణి, ఐకేపీ సిబ్బంది ఉన్నారు.

పురుగుల మందుతో తహసీల్ ముట్టడి

డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించొద్దంటూ ఆందోళన



మాచారెడ్డి: అన్యాయంగా తమ భూమిలో డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించేందుకు సన్నద్ధమవుతున్నారని పురుగుల మందుతో తహసీల్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సంఘటన శుక్రవారం మాచారెడ్డిలో చోటు చేసుకుంది. మండలంలోని ఘన్పూర్(ఎం) గ్రామానికి చెందిన 20 కుటుంబాలు మాచారెడ్డి చౌరస్తా సమీపంలోని షుగర్ ఫ్యాక్టరీ వద్ద ఉన్న భూమిని కొన్నేళ్లుగా సాగు చేసుకుంటున్నారు. ఇటీవల అదే స్థలంలో డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించాలనే యోచనతో రెవెన్యూ అధికారులు భూమిని చదును చేశారు. దీంతో ఘన్‌పూర్(ఎం) వాసులు తహసీల్ కార్యాలయాన్ని ముట్టడించి ఆందోళన చేశారు. తమ భూమి తమకు ఇవ్వకుంటే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు. దీంతో స్పందించిన తహసీల్దార్ శ్యామల సర్వే చేసి మీ భూమి మీకు అప్పగిస్తామని హామీ ఇచ్చారు. అంతటితో ఆగకుండా జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌కు తరలివెళ్లారు. వారు జిల్లాకేంద్రంలో జేసీకి వినతిపత్రం అందించారు.

ఆరుతడికి నై.. వరికే సై

- యాసంగిలోనూ తగ్గని జోరు
- ఆసక్తి చూపని అన్నదాతలు
- వరి వద్దని అధికారులు సూచించినా..
- పట్టించుకోని రైతులు
- తక్కువ కాల రకాలకు ప్రాధాన్యత

ముందుచూపుతో ఒకరు ఆలోచిస్తే.. గతాన్ని చూసి మరొకరు నడుస్తున్నారు. రాబోయేది వేసవి అని, ఆరుతడి పంటలు వేయాలని కోరుతున్నారు వ్యవసాయ, విద్యుత్ శాఖల అధికారులు. గత వానకాలంలో వానలు బాగా పడ్డాయని, ఇప్పుడు కూడా ఏ ధోకా ఉండదని వరి వేసేందుకే మొగ్గు చూపుతున్నారు రైతులు. ఫలితంగా ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో వరినాట్లు జోరుగా సాగుతున్నాయి. దీనికితోడు ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం 24గంటల పాటు విద్యుత్ సరఫరాను ప్రారంభించింది.

మోర్తాడ్/బాల్కొండ:

గత వర్షాకాలంలో ఆశించిన రీతిలో వర్షాలు కురువలేదు. దీంతో యాసంగి సీజనులో ఆరుతడి పంటలను సాగు చేయాలని వ్యవసాయ, విద్యుత్ శాఖల అధికారులు సూచించారు. అయినా రైతులు మాత్రం వరి సాగుకే మొగ్గుచూపుతున్నారు. యాసంగి సీజను ఆరంభం కావడంతో వరి నాట్లు వేయడంలో రైతులు బిజీబిజీగా ఉన్నారు. గడచిన ఖరీఫ్‌లో జిల్లాలో లక్ష హెక్టార్‌లలో వరి సాగు చేశారు. ఈ యాసంగి సీజనులో మాత్రం 50 వేల హెక్టార్‌లలో వరి పంటను సాగు చేస్తున్నారని అంచనా. బోరుబావుల్లో నీరు సమృద్ధిగా లేకపోవడం, చెరువుల్లోను నీటి శాతం తక్కువగా ఉండటంతో ఆరుతడి పంటలను మాత్రమే సాగు చేయాలని వ్యవసాయ శాఖ సూచించింది. అయితే తక్కువ కాల పరిమితి గల రకాలను యాసంగి సీజనుకు రైతులు సాగు చేస్తున్నారు. 1010, తెల్లహంస, సత్య, బతుకమ్మ వంటి రకాలను ఈ సీజనులో రైతులు సాగు చేస్తున్నారు. ఈ కొత్త రకాలను విత్తడంతో 115 రోజుల నుంచి 120 రోజుల్లో పంట చేతికి వస్తుంది. ఏప్రిల్‌లో వడగండ్ల వర్షం, ఈదరగాలులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. దీంతో మార్చి నెలాఖరులోగా పంటను కోసి ధాన్యంను విక్రయించేందుకు రైతులు తక్కువ కాల పరిమితిగల రకాలను సాగు చేస్తున్నారు.



వరి నారు కొనుగోలు చేసి ట్రాక్టర్‌లో తెస్తున్న రైతులు



ముప్కాల్‌లో వరి నాట్లు వేస్తున్న కూలీలు

కొనసాగుతున్న సాగర్ నీటి విడుదల

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారా బాల్కొండ, ముప్కాల్, మెండోరా, కమ్మర్‌పల్లి, మోర్తాడ్ మండలాల్లో లక్ష్మి కాలువ ద్వారా నీటి విడుదలకు షెడ్యూల్‌ను ఖరారు చేసి గత నెల 25 నుంచి కొనసాగిస్తున్నారు అధికారులు. దీంతో రైతులు వరి నాట్లు వేసేందుకు సిద్ధమయ్యారు. ఒక్కో కూలీకి రోజుకు మహిళలకు రూ.300, మగవారికి రూ.500 వరకు రైతులు చెల్లిస్తున్నారు. మన జిల్లాతో పాటు నాట్లు వేసేందుకు బిహార్ నుంచి కూడా కూలీలు వచ్చారు. అయినా కూలీల కొరత తీరడం లేదంటున్నారు. పసుపు తవ్వకాలు కూడ జోరందు కోవడంతో రెండు వైపుల పనులకు కూలీలు లభించడం లేదంటున్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు భూముల్లో రైతులు వరి పంటను సాగు చేస్తున్నారు. క్వింటాలు వరి ధాన్యంకు రూ.1,590 వరకు మద్దతు ధర ఉంది. దీంతో వరి సాగుకు రైతులు మొగ్గు చూపుతున్నారు. వరి నారు పోయని రైతులు నారును కొనుగోలు చేస్తున్నారు. యాసంగి సీజనులో ఆరుతడి పంటలను సాగు చేసేందుకు విత్తనాలను సబ్సిడీపై అందించేందుకు వ్యవసాయ శాఖ ఏర్పాట్లు చేసినా రైతులు వరి సాగుకు మొగ్గుచూపడం గమనార్హం.

24 గంటల విద్యుత్‌తో మరింత...

వ్యవసాయానికి షిఫ్టుల పద్ధతిలో విద్యుత్ సరఫరాకు స్వస్తి పలికిన ప్రభుత్వం 24 గంటల పాటు నిరంతరం విద్యుత్‌ను సరఫరా చేస్తోంది. దీంతో బోరుబావుల్లో నీరు ఉన్న పంట పొలాల్లో యాసంగి సీజనుకు రైతులు వరి సాగు చేసేందుకు మరింత ఉత్సాహం చూపుతున్నారు. తమ పంటకు సరిపడేంత నీరు ఉంటుందనే ఉద్దేశంతో పాటు నిరంతర విద్యుత్ కారణంగా రైతులు వరి సాగుకు ఆసక్తిని కనబరుస్తున్నారు.

అరిగిన టైర్లకు డిమాండ్

పసుపు ఉడికించేందుకు వినియోగం

- ఒక్కో టైరు ధర రూ.450
- ప్రత్యామ్నాయం లేదంటున్న రైతులు
- భారం పెరుగుతోందని ఆవేదన



బాల్కొండ: పసుపు పంటను ఉడికించేందుకు రైతులు నానా అవస్థలు పడుతున్నారు. వంట చెరుకు లేక పోవడంతో రైతులు అరిగిన టైర్లను అధికంగా వినియోగిస్తున్నారు. దీంతో వాటికి డిమాండ్ పెరిగింది. నాలుగేళ్ల క్రితం వరకు అరిగిన టైర్లే పసుపు ఉడికించేందుకు దిక్కుగా ఉండేవి. అయితే యంత్రాలు రాకతో వంట చెరుకును అధికంగా వినియోగించారు. వంట చెరుకుతో పసుపును ఉడికించారు. దీంతో కట్టెలకు డిమాండ్ ఎక్కువగా పెరిగింది. టన్నుకు రూ.6500పైగా పలకడం తో రైతులు టైర్ల వైపు దృష్టి మళ్లించారు. దీంతో కరీంనగర్, హైదరాబాద్ వంటి సుదూర ప్రాంతాల నుంచి టైర్లను తీసుకు వచ్చి వ్యాపారులు రైతులకు విక్రయిస్తున్నారు. ఒక్కో టైర్‌ను ఆరు ముక్కలు చేసి రూ.450కు అమ్ముతున్నారు. ఒక్కో టైరు ద్వారా మూడు డ్రమ్ముల కొమ్ము ఉడుకుతుందని రైతులు అంటున్నారు. నాలుగేళ్ల నుంచి చెట్లు నరకడం ఎక్కువ కావడంతో పంట పొలాల చుట్టూ ఉన్న చెట్లు మాయమయ్యాయి. దీంతో కట్టెలు లభించడంలేదు. దీంతో రైతులు అరిగిన టైర్లను వాడుతున్నారు. ఈ కారణంగా వాతావరణ కాలుష్యం పెరుగుతుందని తెలిసినా ప్రత్యామ్నాయ పరిస్థితులు లేకపోవడంతో రైతులు టైర్ల ద్వారానే పసుపును ఉడికిస్తున్నారు.

దశాబ్ద కాలంగా కోరుతున్నా..

ప్రభుత్వం సబ్సిడీపై బొగ్గును సరఫరా చేయాలని దశాబ్ద కాలంగా పసుపు రైతులు డిమాండ్ చేస్తున్నారు. అయితే ఇప్పటి వరకు ఏ పాలకవర్గాలు వచ్చిపోతున్నా ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు. దీంతో రైతులకు పసుపు ఉడికించేందుకు కూడా ప్రతి ఏడాది భారంగా మారుతోంది. ప్రత్యేక రాష్ట్రంలోనైనా పసుపు రైతుల కోసం ప్రభుత్వం సబ్సిడీపై బొగ్గును సరఫరా చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.


కట్టెలు దొరుకుత లేవు



పసుపు పంటను ఉడికించేందుకు కట్టెలు దొరుకుత లేవు. చెట్లను నరికితే చర్యలు ఉంటాయంటున్నారు. తప్పక అరిగిన టైర్లనే వాడుతున్నాం. టైరుకు రూ.450లు పెట్టి కొనుగోలు చేస్తున్నాం. ఒక్కో టైరుతో మూడు డ్రమ్ముల కొమ్ము ఉడికించ వచ్చు.

–గంగారెడ్డి, రైతు, కొత్తపల్లి

భారం పెరుగుతోంది..



పసుపు పంటను ఉడికించి, శుద్ధి చేసి మార్కెట్‌కు తరలిస్తాం. పసుపును ఉడికించడం ఏటేటా భారమవుతూనే ఉంది. మార్కెట్‌లో కట్టెలు దొరుకుత లేవు. దొరికినా ఎక్కువ ధర ఉంటున్నాయి. టైర్లు కూడా ఎక్కువ ధరనే పలుకుతున్నాయి. దీంతో తమకు ఖర్చు ఎక్కువ అవుతుంది.

–వెంకట్‌రాజ్, రైతు, కొత్తపల్లి



గల్ఫ్‌లో 87,64,829 మంది భారతీయులు

గల్ఫ్ దేశాల సహకారమండలిలోని (గల్ఫ్ కోపరేషన్ కౌన్సిల్ –జీసీసీ) ఆరు దేశాలలో ప్రవాస భారతీయుల జనాభా 87 లక్షల 64 వేల 829కు చేరిందని లోక్ సభలో జితేంద్ర చౌదరి అడిగిన ప్రశ్నకు విదేశాంగ శాఖ సహాయ మంత్రి వీకే సింగ్ డిసెంబరు 27న లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. సౌదీ అరేబియాలో 32,53,901 మంది, యూఏఈలో 28 లక్షలు, కువైట్‌లో 9,17,970, ఒమన్‌లో 7,83,040, ఖతార్‌లో 6.97 లక్షలు, బహరేన్‌లో 3,12,918 మంది ప్రవాస భారతీయులు ఉన్నారని తెలిపారు. ఆరు గల్ఫ్ దేశాలలో 11,774 మంది భారత సంతతి ప్రజలు ఉన్నట్టు చెప్పారు. ప్రపంచంలోని 208 దేశాలలో ఎన్నారైలు, పీఐఓలు కలిపి 3 కోట్ల 12 లక్షల 33 వేల 234 మంది భారత ప్రవాసులున్నారని ప్రకటించారు. ఇందులో కోటి 33 లక్షల 27 వేల 438 మంది ప్రవాస భారతీయులు, కోటి 79లక్షల 5వేల 796 మంది భారత సంతతి ప్రజలు ఉన్నారని వివరించారు.

ప్రవాసీ భారతీయ దివస్‌కు భారత సంతతి పార్లమెంటేరియన్లు

జనవరి 9న ఢిల్లీలో నిర్వహించనున్న ప్రవాసీ భారతీయ దివస్‌కు ప్రపంచంలోని వివిధ దేశాలలో ఉన్న భారత సంతతికి చెందిన 285 మంది పార్లమెంటేరియన్లను భారత ప్రభుత్వం ఆహ్వానించింది. ఇప్పటివరకు 125 మంది పార్లమెంటేరియన్లు తమ సమ్మతిని తెలియజేశారని విదేశాంగ శాఖలోని ప్రవాసీ భారతీయ వ్యవహారాల శాఖ కార్యదర్శి జ్ఞానేశ్వర్ మూలే తెలిపారు. భారత ప్రభుత్వం దౌత్యాన్ని ప్రజాపక్షం చేసిందని, భారత సంతతితో పరస్పరం అభిప్రాయాలను పంచుకోవడం, మాతృభూమితో వారి బంధాన్ని దృఢపరచడం తమ లక్ష్యమని అయన అన్నారు. విదేశాల్లోని భారతీయుల కోసం తక్షణం స్పందించే ఆన్‌లైన్ వ్యవస్థ 'మదద్' (కాన్సులర్ సర్వీసెస్ మేనేజ్‌మెంట్ సిస్టం) ద్వారా 26 వేల ఫిర్యాదులు వచ్చాయని, ఇందులో 21 వేలు పరిష్కరించామని వివరించారు.

ఖతార్‌లో ఎన్నారైలకు దౌత్య సేవలు

ఖతార్ దేశ రాజధాని దోహాలోని ఇండియన్ ఎంబసీ (భారత దౌత్య కార్యాలయం) అధికారులు ఈనెల 12న శుక్రవారం అల్ బనూష్ క్లబ్‌లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కాన్సులర్ క్యాంపు (దౌత్య సేవల శిబిరం) నిర్వహిస్తారు. ఎన్నారైలు వారి పాస్‌పోర్ట్, దౌత్య సంబంధ సేవలు గురించి, వేతనాలు తదితర సమస్యల గురించి అధికారులకు దరఖాస్తులు సమర్పించవచ్చు. మరిన్ని వివరాలకు ఎంబసీ హెల్ప్‌లైన్ నంబర్ **+97455808254** ఇ–మెయిల్: labour.doha@mea.gov.inకు సంప్రదించవచ్చు.

సౌదీలో 'ప్రవాసీ ప్రజావాణి'

సౌదీ అరేబియాలోని జిద్దా ఇండియన్ కాన్సులేట్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఈనెల 12న శుక్రవారం 'కాన్సులేట్ ఎట్ యువర్ డోర్' (మీ ముంగిట్లోకి దౌత్య కార్యాలయం) కార్యక్రమాన్ని భారత దౌత్య అధికారులు నిర్వహిస్తున్నారు. అభాలోని ఖమీస్ ముషాయిత్‌లో 054 6722909, మక్కాలోని ఇండియన్ హజ్ మిషన్‌లో 012 5603580, నజరాన్‌లో 017 5221949 నంబర్లలో సంప్రదించవచ్చు.

సేకరణ: మంద భీంరెడ్డి, అధ్యక్షులు, ప్రవాసీ మిత్ర

నిర్దిష్ట విధానం కావాలి

- శిక్షణ లేక కూలీలుగా వెళ్తున్న యువత
- సరైన ఉపాధి దొరకక అఘాయిత్యాలు
- కేరళ తరహా విధానం రూపొందించాలి
- వలసదారుల సంక్షేమ, హక్కుల వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు కోటపాటి నర్సింహనాయుడు

ఉపాధి వేటలో ఎడారి దేశాల బాటపడుతున్న నిరుద్యోగ యువత కొందరు నకిలీ ఏజంట్ల చేతుల్లో మోసపోయి నష్టపోతుంటే.. మరికొందరు జీతాలు సరిగా రాక.. అప్పులు తీరక.. అనారోగ్య కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వలసదారుల సంక్షేమ, హక్కుల వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు కోటపాటి నర్సింహనాయుడు అన్నారు. ఇక్కడి నుంచి వెళ్లేవారికి స్కిల్ డెవలప్‌మెంట్ లేకపోవడంతో ఎక్కువ శాతం కూలీ పనులే చేస్తున్నారని అన్నారు. గల్ఫ్ బాధితుల పక్షాన నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ కేంద్రంగా పోరాటాలు చేస్తున్న నర్సింహనాయుడు తన అభిప్రాయాలను 'సాక్షి'తో పంచుకున్నారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..

- కొండవీటి సురేష్‌కుమార్, ఆర్మూర్


కోటపాటి నర్సింహనాయుడు

గల్ఫ్ దేశాలతో పాటు ఇరాన్, ఇరాక్, అఫ్ఘానిస్తాన్, ఇజ్రాయిల్, సింగపూర్, మలేసియా తదితర దేశాలకు తెలంగాణ నుంచి యువత ఉపాధి కోసం వెళ్తున్నారు. కానీ నిరక్షరాస్యులు, శిక్షణ లేనివారు కావడంతో 90 శాతం మంది కూలీలుగానే వెళ్తున్నారు. కేరళ రాష్ట్రీయులు మాత్రం స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణలు పూర్తి చేసుకొని గల్ఫ్ దేశాలకు వెళ్లడంతో మంచి ఉద్యోగాల్లో స్థిరపడుతున్నారు. మనవారికి సరైన శిక్షణ లేక పనులు సరిగా దొరకడం లేదు. దీంతో చేసిన అప్పులు తీరక స్వదేశానికి వచ్చిన వారు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. గల్ఫ్ దేశాల్లోని మృతదేహాలను స్వదేశాలకు తరలించడానికి నెలల తరబడి ఎదురు చూసే దయనీయ స్థితిని చూశాము. 2013లో వలసదారుల సంక్షేమ, హక్కుల వేదికను ఏర్పాటు చేసి కొన్ని గల్ఫ్ బాధితుల కుటుంబాలకు ప్రతి నెల 500 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశాము. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో గల్ఫ్ మృతుల కుటుంబాలకు లక్ష రూపాయల పరిహారాన్ని అందజేసేవారు. టీఆర్ఎస్ పార్టీ నాయకులు పరిహారాన్ని ఐదు లక్షల రూపాయలకు పెంచు తామని ఎన్నికల సమయంలో ప్రకటించినా ఇప్పటికీ అమలు కాలేదు. అంతే కాదు.. గత ప్రభుత్వాలు ఇచ్చిన తరహాలో లక్ష రూపాయలు కూడా ఇవ్వలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన 2 జూన్ 2014 నుంచి 2 అక్టోబర్ 2017 నాటికి 431 మంది తెలంగాణ ప్రజలు గల్ఫ్‌లో మృత్యువాత పడ్డట్లు రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా ధ్రువీకరించింది. వీరిలో ఒక్క కుటుంబానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ఆర్థిక సహాయమూ అందజేయలేదు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం కలగజేసుకొని మృతదేహాలను వెంటనే స్వగ్రామాలకు చేర్చుతున్నప్పటికీ వారి కుటుంబాలకు భరోసా కల్పించడంలో విఫలమవుతుతోంది.

కేరళ, పంజాబ్ తరహాలో..

గల్ఫ్ దేశాల్లో సంక్షోభం గురించి తెలియక ఉపాధి వేటలో ఏడారి దేశాలకు వెళ్లి కష్టాలపాలవుతున్న రాష్ట్ర నిరుద్యోగులను ఆదుకోవడానికి ఒక ప్రత్యేక విధానమంటూ లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యపై విధానపరమైన నిర్ణయాన్ని తీసుకోవాల్సిన అవసరం ఉంది. కేరళ, పంజాబ్ రాష్ట్రాల తరహాలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడం, గల్ఫ్ బాధితులను ఆదుకోవడం కోసం కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం, ప్రతి ఏటా వంద కోట్ల రూపాయల నిధిని కేటాయించడం లాంటి చర్యలు తీసుకోవాలి. నకిలీ ఏజంట్లను కఠినంగా శిక్షించడంతో పాటు ప్రత్యేక వ్యవస్థ ద్వారా రాష్ట్ర ప్రభుత్వమే విదేశాల్లో ఉద్యోగావకాశాలను తెలియపరచాలి. యువతకు అందుకు తగ్గ శిక్షణ ఇచ్చి ఉపాధి కోసం విదేశాలకు పంపే వ్యవస్థను ఏర్పాటు చేయాలి. గల్ఫ్ దేశాల్లో అనారోగ్యం, ఉద్యోగపరంగా సమస్యలతో నష్టపోయి తిరిగి స్వదేశానికి వచ్చిన వారికి పావలా వడ్డీతో రుణాలు అందజేసి స్వయం ఉపాధి రంగాల్లో ప్రోత్సహించి వారి జీవితాలకు భరోసా కల్పించాలి. గల్ఫ్ దేశాలలో సంపాదించి తెలంగాణ రాష్ట్రానికి మన వాళ్లు ప్రతీ నెల పంపిస్తున్న డబ్బుపై పన్నుల రూపంలో వందల కోట్ల రూపాయలను ఆర్జిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ బాధితుల సంక్షేమం గురించి కూడా ఆలోచించాలి. గల్ఫ్ మృతుల కుటుంబాలకు పింఛన్‌ను అందజేయాలి.

వైద్యం అందని దైన్యం

- దుబాయ్‌లో గాయపడిన సిరిసిల్లవాసి
- అచేతనంగా స్వగ్రామానికి
- ఆదుకునే వారి కోసం ఎదురుచూపు

పాలమాకుల శేఖర్, సిరిసిల్లటౌన్:

> **ఉన్న ఊర్లో పనుల్లేక పొట్ట చేతబట్టుకుని పోయిన బడుగు జీవి అక్కడ పనికోసం ఎన్నో అవస్థలు పడ్డాడు. ఏదో ఒక పనిలో కుదిరిన ఆయనను విధి వెంటాడింది. నిచ్చెన జారి కిందపడిపోయాడు. ఆ ప్రమాదంలో కాలు విరిగితే పనిలో పెట్టుకున్న కంపెనీ కనీసం వైద్యం కూడా చేయించలేదు. దూర దేశంలో పడిన కష్టాలు ఆయన మాటల్లోనే..**

నా పేరు చిలుముల చంద్రశేఖర్. మాది సిరిసిల్ల పట్టణం బీవైనగర్. స్వర్ణకారుడిగా పనిచేస్తూ నా భార్య అరుణ, కొడుకులు సాయికుమార్, తేజలను పోషించుకునే వాడిని. పదేళ్ల క్రితం కులవృత్తికి పనులు తక్కువయ్యాయి. పిల్లల భవిష్యత్తు కోసం దుబాయ్ పోయి సంపాదించాలనుకున్న. కోనరావుపేట మండలం కనగర్తికి చెందిన ఓ ఏజెంటు రూ.1.30లక్షలను తీసుకుని దుబాయ్‌కి పంపిండు. అక్కడ ఆంధ్రాకు చెందిన అన్‌లైసెన్స్‌డ్ ఏజెంటు నన్ను మూడు నెలలు ఏ పనీ లేకుండా తిప్పిండు. చేతిల డబ్బుల్లేకుండా అక్కడ చాలా రోజులు పస్తులుంటూ.. తెలుగు వారి వద్ద తలదాచు కునేటోన్ని. ఆ తర్వాత ఏమైందో గానీ అతని ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి ఎక్కడికో పారిపోయిండు. అక్కడ మనవాళ్లు నా పరిస్థితి తెలుసుకుని ఎక్కడైనా పని ఉంటే చెప్పేటోళ్లు. లేకుంటే రూములోనే ఉండేటోన్ని. కొద్ది రోజులకు మన తెలుగోళ్ల సాయంతో ఓ కంపెనీలో చేరాను. మూడున్నర సంవత్సరాలు కార్పెంటర్ పనిచేసిన. యజమానులు జీతం సరిగా ఇవ్వక పోయేటోళ్లు. కంపెనీలో చేరేటప్పుడు నెలకు రూ.1200 దర్‌హమ్‌లు ఇస్తానన్నరు. కానీ నాలుగు నెల్లకోసారి కూడా జీతం ఇచ్చేటోళ్లు కాదు. తర్వాత ఖల్లవెళ్లి వీసాతో కార్పెంటర్ పనులే చేసేటోన్ని. నన్ను అక్కడ పనిలో పెట్టిన సబ్‌కాంట్రాక్టర్ నాకు డబ్బులు సరిగా ఇచ్చేటోడు కాదు. కచ్చితంగా జీతం ఇవ్వాలని నిలదీస్తే.. జైలుకు పంపుతానని బెదిరించిండు. ఇట్లా నేను అక్కడ ఏజెంట్ల వద్ద రూ.23వేల దర్‌హమ్స్ మునిగాను. డిసెంబర్ 5న ఓ భవనంలో సీలింగ్ పనులు చేస్తూ నిచ్చెన జారీ కిందపడి పోయాను. సబ్‌కాంట్రాక్టర్ ఆసుపత్రికి తీసుకుపోయిండు. కేవలం మందులు మాత్రమే ఇప్పించిండు. కాలి ఎముక మూడుముక్కలైందని అక్కడి డాక్టర్లు చెప్పగా.. రూ.10 వేల దర్‌హమ్స్ ఖర్చయితాయన్నరు. చేసేది లేక నా పరిస్థితిని ఇంటివాళ్లకు చెప్పుకున్నా. పొత్తూరుకు చెందిన రవీందర్‌రెడ్డికి మావాళ్లు చెబితే.. ఆయన గల్ఫ్ కార్మిక నాయకుడు అడవి పదిరకు చెందిన మహేందర్‌రెడ్డి, షార్జాలో ఉన్న ముస్తాబాద్‌కు చెందిన జనగామ శ్రీనివాస్, ఢిల్లీకి చెందిన గిరీష్‌పంత్‌కు సమాచారం ఇచ్చారు. వారి సాయంతో ఎంబసీకి పోయి నా పరిస్థితిని వివరించగా.. ఎంబసీ వారు మానవతా దృక్పథంతో ఉచిత విమాన ప్రయాణ టికెట్ ఇచ్చి పంపారు. కాలికి ఆపరేషన్ చేయించుకోవాలంటే చేతిలో చిల్లిగవ్వలేదు. మంచం పట్టిన నాకు భార్య, పిల్లలు సేవలు చేస్తున్నారు. ఇప్పుడు నేను ఎట్లా నడిచి వారిని సాదుకోవాలి. కరీంనగర్ ఆసుపత్రికి పోతే ఆరోగ్యశ్రీ ఈ ఆపరేషన్‌కు వర్తించదన్నారు. రూ.80వేలు ఖర్చవుతుందట. ప్రభుత్వం ఆదుకోవాలి.


దుబాయ్‌లో చంద్రశేఖర్‌ను పరామర్శిస్తున్న జనగామ శ్రీనివాస్, గిరీష్‌పంత్

మన కామారెడ్డి
సాక్షి కామారెడ్డి
శనివారం | జనవరి | 6 | 2018

వెండితెర



ఎంసీఏ
ప్రియా ఏసియన్ (కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15
2 కంట్రీస్
దర్శన్ (కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులే..



మాట్లాడుతున్న ఎస్సై రాజుగౌడ్

భిక్కనూరు: ఆటోడ్రైవర్లు నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని భిక్కనూరు ఎస్సై రాజుగౌడ్ అన్నారు. శుక్రవారం పీఎస్‌లో ఆటో డ్రైవర్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడారు. ప్రతి ఒక్క డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్, బ్యాడ్జి నంబర్, డ్రెస్‌కోడ్ పాటించాలన్నారు. ఆటోల్లో వెనుకభాగంలో జాలీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆటోడ్రైవర్ యూనియన్ ప్రతినిధులు నాగులు, సిద్దిరాములు, రాజమల్లు, కుమార్,నర్సింలు, రాజేందర్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి సాయం

రాజంపేట: మండలంలోని పొందుర్తి గ్రామానికి చెందిన కుమ్మరి నర్సింలు (40) మంగళవారం అనారోగ్యంతో మరణించడంతో ఆయనకు ఇద్దరు కుమార్తెలున్నారు. బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు గ్రామప్రజలు అందరు కలిసి రూ.20వేల నగదు అందజేశారు. బాధిత కుటుంబాన్ని తమవంతు సాయంగా ఈ నగదు అందజేసినట్లు తెరాస ప్రచార కార్యదర్శి గంగాకిషన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమాపతి, రాములు, శ్రీకాంత్, లింగం, షర్మి, రాజలింగం, లక్ష్మణ్, సిద్దరాములు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపో ఎదుటధర్నా

కామారెడ్డిటౌన్: రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కామారెడ్డి డిపో ముందు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. 1 ఏప్రిల్ 2017 నుంచి వేతన సవరణ జాప్యంపై యాజమాన్యం మొండి వైఖరి వీడాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో నాయకులు నారాయణ, రంజిత్‌రెడ్డి, హరినాథ్ మూర్తి, చెందర్, చారి, తిరుపతి, సంగారెడ్డి, గోపాల్, రాజు, సీతారం, సుభాష్‌రెడ్డి, అలీ కార్మికులు తదితరులున్నారు.

గ్రామ సభలతోనే సమస్యల పరిష్కారం

దోమకొండ: మండలంలోని గొట్టిముక్కులలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ కర్రోల్ల గీత అధ్యక్షతన గ్రామ సభ జరిగింది. గ్రామంలో సీసీరోడ్లు, మురికి కాలువల నిర్మాణం, తాగునీటి వసతి గురించి చర్చించి తీర్మానాలు చేశారు. ఉపసర్పంచ్ ఆసాని జ్యోతి, వార్డుసభ్యులు మల్లారెడ్డి, సంజీవ్‌రెడ్డి, నాగయ్య, నరేష్, కళావతి, అనసూయ, బాలమణి, పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సర్పంచ్ గీత

కామారెడ్డి రూరల్‌లో..

కామారెడ్డి రూరల్: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గ్రామ సభల ద్వారా పరిష్కరించుకోవాలని ఈవోపీఆర్‌డీ నాగేశ్వర్ సూచించారు. శుక్రవారం కామారెడ్డి మండలంలోని లింగాపూర్, క్యాసంపల్లి, గూడెం గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌ల అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించారు. లింగాపూర్ గ్రామ సభకు హాజరైన ఈవోపీఆర్‌డీ నాగేశ్వర్ మాట్లాడుతూ స్వచ్ఛ గ్రామాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నా రు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు నీరడి బాల్‌రాజు, కట్లకుంట భారతిరాజయ్య, చిందాల సుష్మశ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్‌లు బండారి నర్సారెడ్డి, రాజిరెడ్డి, ఎంపీటీసీలు ఖాసీంబీ, లక్ష్మీ, నిమ్మవిజయ్‌కుమార్‌రెడ్డి, కార్యదర్శులు రవీందర్‌రావు పాల్గొన్నారు.

భిక్కనూరులో..

భిక్కనూరు: గ్రామాల అభివృద్ధికే గ్రామసభలను, గ్రామజ్యోతి సభలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని భిక్కనూరు ఎంపీపీ తొగరి సుదర్శన్ అన్నారు. ఆయన శుక్రవారం భిక్కనూరు మండలం కాచాపూర్‌లో నిర్వహించిన గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. సర్పంచ్ యాదయ్య, ఉపసర్పంచ్ సుల్తానా, ఎంపీటీసీ కవిత, కారోబార్ తిర్మల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బీబీపేటలో..

బీబీపేట: మండలంలోని శుక్రవారం కోనాపూర్‌లో సర్పంచ్ సాయాగౌడ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో పలు అభివృద్ధి పనుల గురించి చర్చించారు. కోనాపూర్ సర్పంచ్ సాయాగౌడ్, ఉప సర్పంచ్ గోపాల్, పంచాయతీ సెక్రటరి ఇంతియాజొద్దిన్, వార్డు సభ్యులు సుదర్శన్,అంగన్‌వాడి టీచర్ మమత ఫీల్డ్ అసిస్టెంట్ అశోక్, కిషన్, పెంటయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తహసీల్ ఎదుట బీజేపీ నాయకుల దీక్ష



బీజేపీ నాయకులను అరెస్ట్ చేస్తున్న పోలీసులు

దోమకొండ: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం బీజేవైఎం ఆధ్వర్యంలో ఒక్క రోజు రిలే దీక్షను చేశారు. నిరుద్యోగ సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తు నాయకులు దీక్షలో కూర్చున్నారు. రూ.వేలు పెట్టి కోచింగ్ తీసుకుంటున్న నిరుద్యోగులు ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లాలో 22 మండలాలు ఉండగా కేవలం ఒక్కే ఎంఈవో రెగ్యూలర్‌గా ఉన్నారని విమర్శించారు. దీక్ష చేస్తున్న బీజేపీ బీజేవైయం నాయకులను భిక్కనూర్‌సీఐ కోటేశ్వర్‌రావు, ఎస్సై నరేందర్‌ల ఆధ్వర్యంలో అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయినవారిలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్రి రవికుమార్, పార్టీ నాయకులు మోహన్‌రెడ్డి, చింతల రాజేష్, కాశిరెడ్డి, బత్తిని సిద్దరాములు, అంకత్ మహేష్, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, సజ్జన్ తదితరులు ఉన్నారు.

భారత్ స్వాభిమాన్ ఆవిర్భావ దినోత్సవం

కామారెడ్డి క్రైం: పతంజలి యోగా సమితి ఆధ్వర్యంలో భారత్ స్వాభిమాన్ ఆవిర్భావ దినోత్సవ ర్యాలీని జిల్లా కేంద్రంలో శుక్రవారం



ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పాతబస్టాండ్ నుంచి సిరిసిల్లా రోడ్, మాయబజార్, సుభాష్‌రోడ్ మీదుగా రైల్వేస్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. పతాంజలి యోగా సమితి జిల్లా అధ్యక్షుడు గడ్డం రాంరెడ్డి, ప్రతినిధులు అంజయ్య, పి.అంజయ్య, జనార్దన్‌రెడ్డి, ఈశ్వర్, సుదర్శన్, సత్యనారాయణ, ప్రతాప్, రమేశ్, రంజిత్‌మోహన్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి

కామారెడ్డి క్రైం: కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి చట్టబద్దత కల్పించాలని డిమాండ్ చేస్తు జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయానికి ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం తరలివచ్చారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షు డు జూలూరి సుధాకర్‌కు మెమోరాండం అందజేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఫిరంగి రాజేశ్వర్, ఇన్‌చార్జి సోమారపు వెంకన్న ఉన్నారు.

గ్రంథాలయ సంస్థకు విరాళం

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థకు ప్రవాస భారతీయులు కే.రామకృష్ణ, ఆయన తండ్రి విశ్రాంత హెచ్‌ఎం వెంకటేశంలు కలిసి



రూ.20వేల విలువైన 2 అల్మారాలను విరాళంగా అందజేశారు. శుక్రవారం కామారెడ్డి గ్రంథాలయ సంస్థలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సంపత్‌గౌడ్, కార్యదర్శి సురేష్‌బాబు, కవి,రచయిత సిరిగాధశంకర్, విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి కృష్ణమూర్తి సమక్షంలో దాతలు రామకృష్ణ, వెంకటేశంను జ్ఞాపికతో సన్మానించారు.

అయుత ధర్మదీక్షకు టీటీఎఫ్ మద్దతు

కామారెడ్డి అర్బన్: జనవరి 7న జరిగే గజ్వేల్‌లో జరిగే అయుత ధర్మదీక్షకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని టిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.అనిల్‌కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం సీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు కుంట యెల్లారెడ్డి, నాయకులు భాస్కర్, శ్రీకాంత్‌లు టిటిఎఫ్ రాష్ట్ర జిల్లా బాధ్యులను కలిసి ధర్మదీక్షకు మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్, జిల్లా అధ్యక్షులు వై.సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే.రమణ, జిల్లా సలహాదారులు పి.అంజయ్య పాల్గొన్నారు.

Zone Guide

నేడు ఆలయాల్లో అన్నదానం

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి శ్రీ పంచముఖి హనుమాన్, శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు మధ్యాహ్నం 1 నుంచి 2.30 గంటల వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త తృప్తి అనిల్‌కుమార్ తెలిపారు. భక్తులు పాల్గొనాలన్నారు.

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

దోమకొండ: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఉంటుందని ఎంపీపీ గంగు బాలరాజవ్వ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు సమావేశం ఉంటుందన్నారు. ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ పాల్గొంటారన్నారు.

నేడు భవన నిర్మాణ కార్మికుల 'చలో కలెక్టరేట్'

కామారెడ్డి అర్బన్: భవన నిర్మాణం కార్మికుల సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేస్తు జనవరి 6న ఛలో కామారెడ్డి కలెక్టరేట్ నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏఐటియూ జిల్లా అధ్యక్షుడు తిరుపతి, కార్యదర్శి సంజీవరెడ్డి పిలుపునిచ్చారు.

7న బ్రాహ్మణ వికాస పరిషత్ సభ

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి బ్రహ్మణ వికాస్ పరిషత్ అధ్వర్యంలో ఈనెల 7న ఉదయం 11 గంటలకు కామారెడ్డిలో జిల్లా కార్యవర్గ అభినందన సభ నిర్వహిస్తున్నట్లు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ షబ్బీర్‌అలీ హాజరు కానున్నట్లు వికాస పరిషత్ కామారెడ్డి పట్టణ అధ్యక్షుడు వైద్య కిషన్‌రావు తెలిపారు.

బీబీపేటలో బైకుల వేలం



బీబీపేట: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం తహసీల్దార్ బాబా పరీఫొద్దీన్ ఆధ్వర్యంలో బైకులను వేలం వేశారు. మాచారెడ్డికి చెందిన హమీద్ వేలంపాటలో రూ.41,300లకు పదకొండు బైకులను స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శోభన్‌బాబు, ఏఎస్సై భువనేశ్వర్, కానిస్టేబుళ్లు నవీన్, రాజయ్య, భూపతి ఉన్నారు.

ఇంటర్వ్యూ

సిహెచ్ అంజయ్య
ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్,
రోడ్లు భవనాశాఖ
అంశం : రోడ్లు-భవనాలు



కామారెడ్డి అర్బన్:

- డివిజన్‌లో రోడ్లు, భవనాలశాఖ పరిధిలోని రోడ్ల పరిస్థితి?
- డివిజన్‌లో ఆర్అండ్‌బీ రోడ్ల మరమ్మతులు చేపడుతున్నాం. జంగంపల్ల బీటీఎస్ నుంచి దోమకొండ వరకు 6.5 కి.మీ రోడ్డును రూ.8వేల కోట్లతో 3.66 మీటర్ల వెడల్పు నుంచి 7మీటర్ల వెడల్పుకు విస్తరించాం.
- కరీంనగర్-కామారెడ్డి-ఎల్లారెడ్డి (కేకేవై) రోడ్డు పరిస్థితి మెరుగుపర్చడానికి ఏం చర్యలు తీసుకున్నారు?
- దాదాపు 66 కి.మీ ఈ రోడ్డును అనేక గుంతలు ఏర్పడడంతో ఇటీవలనే మరమ్మత్తులు చేపట్టాం. పనులు నడుస్తున్నాయి. రూ.7కోట్లతో మరమ్మతు పనులు నడుస్తున్నాయి.
- తూంపల్లి రోడ్డు పనుల అభివృద్ధి ఏమిటీ?
- రెడ్డిపేట నుంచి తూంపల్లి వరకు 12 కి.మీ రోడ్డును కూడా 7 మీటర్ల వెడల్పునకు విస్తరించడానికి రూ.12 కోట్లతో పనులు చేపట్టాం. మే వరకు పనులు అవుతాయి.
- కలెక్టర్ కాంప్లెక్స్, ఎమ్మెల్యే క్వార్టర్ల నిర్మాణం ఎంతవరకు వచ్చింది?
- రూ.51 కోట్ల వ్యయంతో కలెక్టర్ కాంప్లెక్స్ పనులు జరుగుతున్నాయి. ఎల్లారెడ్డి, కామారెడ్డిలో ఎమ్మెల్యే క్యాంపస్ ఆఫీస్ భవన నిర్మాణ పనులు ప్రారంభించాం. ఐదారు నెలల్లో పూర్తి చేస్తాం.

లక్ష్యాల సాధనకు దేశం అమలు చేసే నిబంధనల రాజపత్రం



బొమ్మనబోయిన శ్రీనివాస్,
సీనియర్ ఫ్యాకల్టీ, హన్మకొండ

స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణం

పరిచయం: రాజ్యం మనుగడకు ప్రధాన ఆధారం.. రాజ్యాంగం. ప్రతి ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగం అత్యవసరం. ఒక దేశ ప్రభుత్వ యంత్రాంగ రథచక్రాలు సాఫీగా సాగేందుకు రాజ్యాంగ సూత్రాలు మార్గదర్శకాలుగా పనిచేస్తాయి. రాజ్యాంగం అంటే.. దేశ పాలనా స్వభావం, లక్ష్యాల సాధన కోసం దేశం అమలు చేసే నిబంధనల రాజపత్రం. ప్రజల ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలు, ఆసక్తులు, ఆదర్శాలను రాజ్యాంగం ప్రతిబింబిస్తుంది. స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణాన్ని, రాజ్యాంగ సభ ఉద్దేశాలను, భారత రాజ్యాంగ విశిష్ట లక్షణాలను ఈ పాఠం స్థూలంగా వివరిస్తుంది. ఈ పాఠ్యాంశ అధ్యయనం ద్వారా విద్యార్థులు భారత రాజ్యాంగ ప్రాథమిక స్వరూపాన్ని సంపూర్ణంగా అవగాహన చేసుకుంటారు.

- బ్రిటీష్ సామ్రాజ్యవాద, వలసవాద పాలన నుంచి భారతదేశం 1947, ఆగస్టు 15న స్వాతంత్ర్యం పొందింది. అయితే స్వాతంత్ర్యానికి ముందే స్వతంత్ర భారత ప్రభుత్వ పాలనా విధానాల రూపకల్పన (రాజ్యాంగం) అవసరాన్ని గుర్తించారు. అందులో భాగంగా రాజ్యాంగ రచనకు 389 మంది మేధావులతో 1946, ఆగస్టులో రాజ్యాంగ సభ (పరిషత్తు) ఏర్పడింది. వీరిలో 292 మంది వివిధ రాష్ట్రాల నుంచి, 93 మంది స్వదేశీ సంస్థానాల నుంచి, 4 గురు చీఫ్ కమిషనర్ (కేంద్రపాలిత) ప్రాంతాల నుంచి ఎన్నికయ్యారు. రాజ్యాంగ సభకు ఎన్నికైన వారిలో వివిధ వర్గాలు, ప్రాంతాలు, పార్టీలకు చెందినవారు ఉన్నారు. రాజ్యాంగ సభకు ఎన్నికైన వారిలో 26 మంది షెడ్యూల్డ్ కులాలకు చెందినవారితోపాటు 9 మంది మహిళలు కూడా ఉన్నారు. మెజార్టీ సభ్యులు మాత్రం భారత జాతీయ కాంగ్రెస్‌కు చెందినవారు కాగా, తర్వాత స్థానంలో ముస్లింలీగ్ పార్టీకి చెందినవారు ఉన్నారు. అయితే 1947, ఆగస్టు 14న దేశ విభజన జరిగి పాకిస్తాన్ ఆవిర్భవించింది. దాంతో పాకిస్తాన్‌కు చెందిన 90 మంది సభ్యులు తగ్గి, రాజ్యాంగ సభ సభ్యుల సంఖ్య 299కు చేరింది. రాజ్యాంగ సభ సభ్యులంతా ప్రజలతో ప్రత్యక్షంగా ఎన్నికవ్వలేదు. అయినప్పటికీ దేశ ప్రజలందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని రాజ్యాంగాన్ని రచించారు. రాజ్యాంగ సభ అధ్యక్షుడిగా బాబూ రాజేంద్రప్రసాద్ ఎన్నికయ్యారు.

ముఖ్యాంశాలు

- రాజ్యాంగంలో పొందుపరచాల్సిన వివిధ అంశాల అధ్యయనానికి కొన్ని కమిటీలను ఏర్పాటు చేశారు. వాటిలో రాజ్యాంగ ముసాయిదా (డ్రాఫ్టింగ్) కమిటీ అతి ముఖ్యమైంది. దీన్ని 1947, ఆగస్టు 29న ఏర్పాటు చేశారు. డా.బి.ఆర్.అంబేద్కర్ నాయకత్వంలోని 6 గురు సభ్యులు గల ఈ కమిటీ రాజ్యాంగ సభ సమావేశాల చర్చల ఆధారంగా రాజ్యాంగాన్ని రూపొందించింది. రాజ్యాంగం 1949, నవంబర్ 26న రాజ్యాంగ సభతో ఆమోదం పొంది 1950, జనవరి 26 నుంచి పూర్తిగా అమల్లోకి వచ్చింది. దీనికి గుర్తుగా ఏటా జనవరి 26న గణతంత్ర (రిపబ్లిక్) దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నాం.
- ముసాయిదా రాజ్యాంగంలో 315 అధికరణలు, 8 షెడ్యూళ్లు ఉండగా, రాజ్యాంగం ఆమోదం పొందే సమయానికి 395 అధికరణలు, 8 షెడ్యూళ్లు ఉన్నాయి. తర్వాత కాలంలో రాజ్యాంగానికి వివిధ సవరణలు చేయడంతో రాజ్యాంగ అధికరణల సంఖ్య 448కు, షెడ్యూళ్ల సంఖ్య 12కు చేరుకున్నాయి. రాజ్యాంగ రచనకు 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజుల సమయం పట్టింది.
- ప్రపంచంలో రెండు రకాల ప్రభుత్వాలు ఉన్నాయి. అవి.. పార్లమెంటరీ తరహా ప్రభుత్వ వ్యవస్థ, అధ్యక్ష తరహా ప్రభుత్వ వ్యవస్థ. ఇండియాలో మొదటి పద్ధతి అమల్లో ఉంది. రెండో తరహా వ్యవస్థకు అమెరికా మంచి ఉదాహరణ.
- ఏకీకృత విధానం (ఏకకేంద్ర), సమాఖ్య విధానమనే రెండు రకాల రాజ్యాంగ రూపాలు ఉన్నాయి. భారత రాజ్యాంగం.. సమాఖ్య లక్షణాలతోపాటు ఏకీకృత లక్షణాలు కూడా కలిగుంది. భారతదేశ రాజ్యాంగంలో అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా దేశాల రాజ్యాంగాల్లో ఉన్న మంచి సమాఖ్య లక్షణాలు లేవు. అదే సమయంలో బ్రిటన్‌లో ఉన్న పూర్తి ఏకీకృత లక్షణాలు కూడా లేవు.
- భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం.
- భారత రాజ్యాంగం అంటరానితనాన్ని నిషేధించింది. సమాజంలోని అన్ని వర్గాలు సమానంగా అభివృద్ధి చెందాలనే సంకల్పంతో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లను కల్పించారు.
- పరిస్థితులకు అనుగుణంగా నిబంధనల ప్రకారం రాజ్యాంగాన్ని సవరించొచ్చు. 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగ ప్రవేశికలో 'సామ్యవాదం, లౌకికత్వం, సమగ్రత' పదాలను చేర్చారు. ఇది రాజ్యాంగ ప్రవేశికకు చేసిన ఏకైక సవరణ.
- కేశవానంద భారతి వర్సెస్ కేరళ (1973) కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ మౌలిక సూత్రాల గురించి ప్రస్తావించింది. వీటిని సవరించే అధికారం పార్లమెంట్‌కు లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

4 మార్కుల ప్రశ్న

1. రాజ్యాంగంలో మౌలిక సూత్రాలుంటాయి. అయితే ప్రజలు వ్యవస్థతో తలపడినప్పుడే సామాజిక మార్పు వస్తుంది. ఈ వ్యాఖ్యతో మీరు ఏకీభవిస్తారా? మీ కారణాలను పేర్కొనండి?
(సమకాలీన అంశాలపై ప్రతిస్పందన – ప్రశ్నించడం)

జ: పై వ్యాఖ్యతో నేను పూర్తిగా ఏకీభవిస్తాను. ఏ దేశ రాజ్యాంగంలోఅయినా కొన్ని మౌలిక సూత్రాలుంటాయి. అవి.. రాజ్యాంగ స్వరూపాన్ని, ఉద్దేశాలను ప్రతిబింబిస్తాయి. రాజ్యాంగ ప్రవేశికలో పొందుపర్చిన మౌలిక సూత్రాల లక్ష్యాలకు అనుగుణంగా వ్యవస్థలో మార్పులు రావాలి. దీంతోపాటు ప్రజల ఆకాంక్షలు నెరవేరాల్సిన అవసరం కూడా ఉంది. ప్రజలు రాజ్యాంగ పద్ధతిలో వ్యవస్థతో తలపడినప్పుడే ఈ సామాజిక మార్పు సాధ్యమవుతుంది. నేను ఈ వాస్తవాలతో ఏకీభవించడానికి కారణాలు..

- దేశ సార్వభౌమాధికారం ప్రజల చేతిలో ఉంటుంది. ప్రజలే పాలకులు, ప్రజల కోసం ప్రజలే చట్టాలు చేసుకుంటారు. ప్రజలతో కూడిందే వ్యవస్థ. ఇలాంటి వ్యవస్థలో అభివృద్ధి పూర్వక మార్పులకు ప్రజలు సిద్ధపడాలి.
- లౌకిక, సామ్యవాద సూత్రాలు జాతీయ సమైక్యతను, ప్రజల సంక్షేమాన్ని పెంపొందిస్తాయి. పాలనా వ్యవస్థ వీటిని అమలు చేయాలి. ప్రజలు జాగరూకులై అభివృద్ధి ఫలాలను అందుకోవాలి. పాలనా వ్యవస్థ ప్రజల కోరికలు, ఆకాంక్షలను పట్టించుకోనప్పుడు ప్రజలే ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి.
- రాజ్యాంగ సూత్రాల ప్రకారం పౌరులందరికీ సామాజిక, ఆర్థిక రాజకీయ న్యాయాన్ని అందించాలి. అలాగే పౌరుల్లో సమానత్వం, సౌభ్రాతృత్వాలను పెంపొందించాలి.



వీటి ఆధారంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అప్పుడే ప్రజల జీవితాల్లో ఫలప్రదమైన మార్పులు సంభవిస్తాయి. తద్వారా సామాజిక మార్పును ఆశించవచ్చు.

- రాజ్యాంగ మౌలిక సూత్రాలను పాలనా వ్యవస్థ విస్మరించినప్పుడు ప్రజలు సమూహంగా ఏర్పడి సామాజిక వ్యవస్థలో మార్పు కోసం ప్రజాప్రతినిధులతో కూడిన పాలనా వ్యవస్థతో తలపడాల్సి వస్తుంది. రాజ్యాంగం కూడా దీన్నే కోరుకుంటుంది. పాలనా వ్యవస్థకు సామాజిక వ్యవస్థే ఆధారం.

2 మార్కుల ప్రశ్నలు

1. 73వ రాజ్యాంగ సవరణ ద్వారా గ్రామాలకు ఎలాంటి స్వయంప్రతిపత్తి కల్పించారో తెలపండి.
(సమాచార సేకరణ నైపుణ్యం)

జ: భారత రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల్లో పేర్కొన్న 40వ ప్రకరణ.. పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పాటు, గ్రామాలకు స్వయం పాలనాధికారాల గురించి ప్రస్తావించింది. దానికి అనుగుణంగా పార్లమెంట్ 1992లో 73వ రాజ్యాంగ సవరణ చేసింది. ఇది 1993, ఏప్రిల్ 24 నుంచి అమల్లోకి వచ్చింది. 73వ రాజ్యాంగ సవరణ.. గ్రామ పంచాయతీలకు స్వయం ప్రతిపత్తిని కల్పించింది. దీంతోపాటు గ్రామ స్వయంపాలనకు అవసరమైన అధికారాలు, విధులు, బాధ్యతలను పంచాయతీ వ్యవస్థలకు కల్పించింది. వాటిలో ముఖ్యమైనవి.. గ్రామసభ ఏర్పాటు, ప్రత్యక్ష ఎన్నికలు, సీట్ల రిజర్వేషన్, మూడంచెల వ్యవస్థ, రాష్ట్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ఆర్థిక సంఘం ఏర్పాటు, నిర్దేశిత పదవీకాలం తదితరాలు.

2. భారత్, అమెరికా సమాఖ్య వ్యవస్థల మధ్య ముఖ్య భేదాలను పేర్కొనండి.
(విషయావగాహన)

జ: అమెరికా, ఇండియాల్లో సమాఖ్య వ్యవస్థ అమల్లో ఉంది. ఈ దేశాల్లో అనుసరిస్తున్న సమాఖ్య విధానాల్లో స్పష్టమైన తేడాలున్నాయి. అవి..

భారత సమాఖ్య వ్యవస్థ: 1. ఏక పౌరసత్వం, ద్వంద్వ ప్రభుత్వాలు, ఏక న్యాయ వ్యవస్థ, 2. సివిల్, క్రిమినల్ చట్టాల్లో సారూప్యత, ఏక విధానం, 3. అఖిల భారత సర్వీసులు.

అమెరికా సమాఖ్య వ్యవస్థ:
1. ద్వంద్వ పౌరసత్వం, ద్వంద్వ ప్రభుత్వాలు, ప్రత్యేక న్యాయ వ్యవస్థలు. 2. చట్టాల్లో సారూప్యత, ఏక విధానం లేదు 3. ప్రత్యేకంగా వేర్వేరు సర్వీసులు.

3. అధ్యక్ష తరహా, పార్లమెంటరీ తరహా వ్యవస్థల మధ్య తేడా ఏమిటి?

జ: అధ్యక్ష తరహా వ్యవస్థ: దేశ పరిపాలనాధికారాలన్నీ అధ్యక్షుడి చేతిలోనే ఉండే ప్రభుత్వ వ్యవస్థ. అధ్యక్షుణ్ని ప్రభుత్వాధినేత, దేశాధినేత అని కూడా పిలుస్తారు. అధ్యక్షుడు ప్రభుత్వ వాస్తవ కార్యనిర్వహణాధికారిగా ఉంటాడు. **ఉదా:** అమెరికా

పార్లమెంటరీ తరహా వ్యవస్థ: పార్లమెంట్‌లో ప్రజాస్వామ్యబద్ధంగా మెజారిటీ సీట్లు పొందిన పార్టీ లేదా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. ప్రభుత్వ కార్యనిర్వాహక అధికారాలను మంత్రిమండలి నిర్వర్తిస్తుంది. ఈ విధంగా శాసననిర్మాణ శాఖ, కార్యనిర్వాహక శాఖల అధికారాల సమన్వయంతో కూడిన వ్యవస్థను పార్లమెంటరీ తరహా ప్రభుత్వ వ్యవస్థ అంటారు. మంత్రిమండలి నాయకుడిని ప్రధానమంత్రి అంటారు. ఆయనే ప్రభుత్వాధినేతగా ఉంటారు. ఆయన సలహాలు, సూచనల మేరకే దేశాధినేత అయిన అధ్యక్షుడు (రాష్ట్రపతి) నడచుకోవాల్సి ఉంటుంది. ఈ వ్యవస్థలో వాస్తవ కార్యనిర్వాహణాధికారి ప్రధానమంత్రి.
ఉదా: బ్రిటన్, ఇండియా

1 మార్కు ప్రశ్నలు

1. రాజ్యాంగ ముసాయిదా సంఘం అంటే ఏమిటి? దాని చైర్మన్ ఎవరు?

జ: రాజ్యాంగ సభ నియమించిన వివిధ కమిటీల నివేదికలపై రాజ్యాంగ సభ తీసుకున్న నిర్ణయాల సారాంశం ఆధారంగా రాజ్యాంగాన్ని రూపొందించే మేధావుల బృందం (కమిటీ). భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్ డా.బి.ఆర్. అంబేద్కర్.

2. రాజ్యాంగ ప్రవేశిక అంటే ఏమిటి?

జ: రాజ్యాంగ స్థూల స్వరూపాన్ని క్లుప్తంగా పరిచయ వాక్యాలతో చెప్పే పత్రమే రాజ్యాంగ ప్రవేశిక. ఇది రాజ్యాంగ మౌలిక సూత్రాలను తెలుపుతోంది. దీన్ని రాజ్యాంగానికి దర్పణంగా, ముందుమాటగా కూడా పేర్కొంటారు.

3. ఏకీకృత విధానం, సమాఖ్య విధానం మధ్య ప్రధానమైన తేడా ఏమిటి?

జ: ఏకీకృత విధానం: దేశ పాలనాధికారాలన్నీ కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే ఉండటం. ఇది ఏకకేంద్ర ప్రభుత్వ వ్యవస్థ ముఖ్య లక్షణం. **ఉదా:** బ్రిటన్.
సమాఖ్య విధానం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికారాలు స్పష్టంగా విభజితమై ఉండటం.
ఉదా: అమెరికా, ఇండియా మొదలైనవి.

4. ఉమ్మడి జాబితా అంటే ఏమిటో తెలపండి.

జ: ఉమ్మడి జాబితా: కేంద్రానికి, రాష్ట్రాలకు ఉమ్మడిగా గల అధికారాలను తెలిపే అంశాల జాబితాను ఉమ్మడి జాబితా అంటారు. సమాఖ్య వ్యవస్థలో కేంద్రం, రాష్ట్రాల మధ్య చట్టాలు చేసే అధికారాలు విభజితమై ఉంటాయి. **ఉదా:** భారత రాజ్యాంగంలోని ఉమ్మడి జాబితాలో 47 అంశాలను పేర్కొన్నారు.

5. రాజ్యాంగ సవరణ అంటే ఏమిటి?

జ: రాజ్యాంగబద్ధంగా దేశ మౌలిక రాజ్యాంగంలో చేసే అవసరమైన మార్పునే రాజ్యాంగ సవరణ అంటారు. సవరణ అంటే రాజ్యాంగంలో అప్పటికే ఉన్న అధికరణలను తొలగించవచ్చు లేదా మార్చవచ్చు, కొత్తవాటిని చేర్చవచ్చు. దేశాభివృద్ధికి అవసరమైన రాజ్యాంగ సవరణలను చట్టసభలు ఆమోదిస్తాయి.

‘నాదేశం నశించే పరిస్థితుల్లో నేను జన్మించాను’



మగ్గం వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
నాగార్జున ప్రభుత్వ డిగ్రీ
కళాశాల, నల్లగొండ

మాదిరి ప్రశ్నలు

1. కింది వాటిలో ‘అక్షరాజ్య కూటమి’లోని దేశాలేవి?
1) నార్వే, స్వీడన్, డెన్మార్క్
2) ఇటలీ, జర్మనీ, జపాన్
3) అమెరికా, చైనా, స్పెయిన్
4) రష్యా, ఫ్రాన్స్, బ్రిటన్

2. ‘కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా’ తొలి సమావేశం ఎక్కడ జరిగింది?
1) బీజింగ్ 2) నాన్‌కింగ్
3) షాంఘై 4) పెకింగ్

3. ఇటలీ ఏకీకరణోద్యమంలో కీలక పాత్ర పోషించిన గారీబాల్డీ ఎక్కడ జన్మించాడు?
1) నైస్ 2) టస్కనీ
3) సార్డీనియా 4) వెనిస్

4. ముస్తాఫ కెమాల్ పాషాకు ఉన్న బిరుదు అయిన ‘కెమాల్’ అంటే?
1) వేగు చుక్క 2) పరిపూర్ణుడు
3) రక్షకుడు 4) విమోచకుడు

5. కింది వాటిలో సరైన జత ఏది?
1) హిట్లర్ ఆత్మహత్య -1945
2) ఐక్యరాజ్య సమితి సచివాలయం – న్యూయార్క్
3) ఉదయించే సూర్యుడి భూమి – జపాన్
4) పైవన్నీ సరైనవే

6. అడాల్ఫ్ హిట్లర్ ఎవరి తత్వ సిద్ధాంతాలకు ప్రభావితుడయ్యాడు?
1) హిడెన్‌బర్గ్ 2) ముత్సుహిటో
3) జోసెఫ్ గోబెల్స్ 4) నీషే

7. కింది వాటిలో నల్లమందు యుద్ధాలు ఏయే దేశాల మధ్య జరిగాయి?
1) చైనా – బ్రిటన్
2) జర్మనీ – ఆస్ట్రియా
3) జపాన్ – అమెరికా
4) ఫ్రాన్స్ – ఇటలీ

8. ‘చైనా జాతి పిత’ అని ఎవరిని పిలిచారు?
1) సన్ యెట్ సేన్ 2) చౌ ఎన్ లై
3) చూటే 4) మావో సే టుంగ్

9. రెండో విక్టర్ ఇమ్మాన్యుయేల్ ఏ ప్రాంత పాలకుడిగా కీర్తిగాంచి నిజాయితీపరుడైన రాజుగా ప్రసిద్ధి చెందాడు?
1) సార్డీనియా 2) ఫ్లారెన్స్
3) వెనిస్ 4) సెవాయ్

10. ‘నల్లచేయి’ అనే గుర్తు ఉన్న ‘నరోదా ఒబ్రానా సంస్థ’ ఏ దేశ విప్లవ సంస్థ?
1) బోస్నియా 2) సెర్బియా
3) ఆస్ట్రియా 4) మొరాకో

11. కౌంట్ కవూర్ స్థాపించిన పత్రిక ఏది?
1) పీపుల్స్ అబ్జర్వర్
2) ఇల్ రిసార్జిమెంటో
3) ఇస్క్రా 4) అవంతి

12. ‘మతం లేని రాజ్యం దిక్సూచి లేని నౌక లాంటిది’ అని అన్నదెవరు?
1) మెటర్నిక్ 2) ఆటోవాన్ బిస్మార్క్
3) మొదటి విలియం
4) నెపోలియన్ బోనాపార్టే

13. ఆస్ట్రియా యువరాజు ‘ఆర్చ్‌డ్యూక్ ఫెర్డినాండ్’ను ఎక్కడ హత్య చేశారు?
1) సరాజెవో 2) వార్సా
3) బెర్న్ 4) జెనీవా

14. ఫ్రాన్స్ చక్రవర్తి నెపోలియన్ బోనా పార్టే ‘కంకార్డేట్’ అనే మత ఒప్పందం ఎవరితో చేసుకున్నాడు?
1) పోప్ 10వ లియో
2) పోప్ 6వ అలెగ్జాండర్
3) పోప్ 7వ పయస్
4) పోప్ 5వ పయస్

15. వర్సయిల్స్ సంధి సమావేశంలో పాల్గొన్న ఇటలీ ప్రధాన మంత్రి ఎవరు?
1) ఆర్లాండో 2) జార్జ్ క్లెమెన్సో
3) లాయిడ్ జార్జ్ 4) ఉడ్రో విల్సన్

16. ‘యుద్ధం ప్రష్యన్‌ల జాతీయ పరిశ్రమ’ అని అన్నదెవరు?
1) డాంటన్ 2) మిరాబూ
3) రాబిస్పియర్ 4) లఫాయితే

17. కింది వాటిలో జోసెఫ్ మాజినీ స్థాపించిన సంస్థ?
1) ఎర్ర చొక్కాల దళం
2) నల్ల చొక్కాల దళం
3) తుంగ్ మెంగ్ హుయి విప్లవ సంస్థ
4) యంగ్ ఇటలీ సంస్థ

18. జపాన్‌లో ‘షింటో’ ప్రాచీన మతం. ‘షింటో’ అంటే?
1) విప్లవ భూమి 2) పవిత్ర భూమి
3) దేవతల మార్గం
4) దైవ శాపగ్రస్త దేశం

19. నెపోలియన్ బోనా పార్టే ఏ తేదీన జన్మించాడు?
1) 1769 ఆగస్టు 15
2) 1779 జనవరి 26
3) 1789 మార్చి 19
4) 1766 అక్టోబర్ 14

20. ‘ఆసియా ఆసియావాసులకే’ అనే నినాదం ఏ దేశానిది?
1) జపాన్ 2) చైనా
3) భారత్ 4) శ్రీలంక

21. నెపోలియన్ బోనాపార్టేకి సంబంధించి కింది వాటిలో సరైంది?
1) 1804లో ఫ్రాన్స్ చక్రవర్తిగా అధికారం చేపట్టాడు
2) రెండో జస్టీనియన్‌గా కీర్తి పొందాడు
3) 1815లో వాటర్లూ యుద్ధం చేశాడు
4) పైవన్నీ సరైనవే

22. వ్యాపార నిమిత్తం చైనాలో అడుగుపెట్టిన తొలి ఐరోపావాసులు ఎవరు?
1) బ్రిటిషర్లు 2) ఫ్రెంచ్‌వారు
3) పోర్చుగీస్‌వారు 4) డచ్చివారు

23. నెపోలియన్ బోనాపార్టే ‘భూఖండ విధానం’ ఏ దేశానికి వ్యతిరేకంగా చేపట్టాడు?
1) ప్రష్యా 2) ఇంగ్లండ్
3) రష్యా 3) ఆస్ట్రియా

24. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో 21 డిమాండ్ల పత్రాన్ని జపాన్ ఏ దేశానికి పంపింది?
1) ఇంగ్లండ్ 2) రష్యా
3) ఫ్రాన్స్ 4) చైనా

25. టర్కీ.. నానాజాతి సమితిలో ఎప్పుడు సభ్యత్వం పొందింది?
1) 1932 2) 1934
3) 1936 4) 1938

26. ‘బ్లడ్ అండ్ ఐరన్ పాలసీ సృష్టికర్త ఎవరు?
1) జోసెఫ్ మాజినీ
2) డాక్టర్ సన్‌యెట్‌సేన్
3) ఆటోవాన్ బిస్మార్క్
4) మూడో నెపోలియన్

27. ‘స్త్రీ సంపూర్ణ వ్యక్తిత్వానికి మాతృత్వం ఎలాంటిదో, సంపూర్ణ వికాసానికి యుద్ధం అలాంటిది’ అని అన్నదెవరు?
1) లెనిన్ 2) స్టాలిన్
3) అడాల్ఫ్ హిట్లర్
4) బెనిటో ముస్సోలినీ

28. నానాజాతి సమితి సచివాలయం కేంద్ర కార్యాలయం ఎక్కడ ఉంది?
1) జెనీవా 2) న్యూయార్క్



పోటీ పరీక్షల ప్రత్యేకం
వరల్డ్ హిస్టరీ

3) బెర్లిన్ 4) మాస్కో

29. అడాల్ఫ్ హిట్లర్ స్థాపించిన ‘రహస్య పోలీస్ దళం’ ఏది?
1) రీచ్‌స్టాగ్ 2) థర్డ్ సెక్షన్
3) గెస్టాపో 4) ఆగ్‌పూ

30. నానాజాతి సమితిని ఎప్పుడు స్థాపించారు?
1) 1918 2) 1920
3) 1922 4) 1924

31. ‘ప్రాచ్య విజ్ఞాన కోశం’ అని ఏ దేశాన్ని పిలుస్తారు?
1) శ్రీలంక 2) జపాన్
3) చైనా 4) బర్మా

32. కింది వాటిలో అడాల్ఫ్ హిట్లర్ రాసిన గ్రంథం ఏది?
1) ఏప్రిల్ థీసిస్ 2) మీన్‌కాంఫ్
3) ద స్టడీ ఆఫ్ ఫిజికల్ కల్చర్
4) దాస్ కాపిటల్

33. బెనిటో ముస్సోలిని.. ఫాసిస్ట్ పార్టీని ఎక్కడ స్థాపించాడు?
1) వెనిస్ 2) మిలాన్
3) ఫ్లారెన్స్ 4) రోమ్

34. ‘కార్బోనరీ’ అంటే?
1) సంగీత బృందం 2) గ్రామీణ రైతులు
3) బొగ్గును కాల్చేవారు
4) యుద్ధ ఖైదీలు

35. ‘టర్కీ టర్కులకే’ అనే నినాదం ఇచ్చిందెవరు?
1) ఇస్మత్ ఇనోను
2) ముస్తాఫ కెమాల్ పాషా
3) అలీ ఫతేహి ఒక్యార్
4) జెనిటో జౌరజ్

36. ఐరోపా ఖండంలో వియన్నా కాంగ్రెస్ సమావేశం ఎప్పుడు జరిగింది?
1) 1815 2) 1817
3) 1819 4) 1821

37. కింది వాటిలో సరైన జత ఏది?
1) ఫ్యూరర్ – అడాల్ఫ్ హిట్లర్
2) ఇల్‌డ్యూస్ – బెనిటో ముస్సోలిని
3) అటాటర్క్ – ముస్తాఫా కెమాల్ పాషా
4) పైవన్నీ సరైనవే

38. పెరల్ హార్బర్ సంఘటన ఏ తేదీన జరిగింది?
1) 1941 డిసెంబర్ 7
2) 1942 డిసెంబర్ 17
3) 1943 ఆగస్టు 16
4) 1944 మార్చి 19

39. ఫాసిస్ట్ పార్టీ చిహ్నాలు ఏవి?
1) సూర్యుడు, నాగలి
2) స్వస్తిక్, నక్షత్రం 3) పావురం, పులి
4) పుల్లల మోపు, గొడ్డలి

40. ‘ఇటలీ జాతీయోద్యమానికి ఆత్మ’ అని ఎవరిని పేర్కొంటారు?
1) మాజినీ 2) గారీబాల్డీ
3) కౌంట్‌కవూర్ 4) విన్సెంట్ జియోబర్టీ

41. చైనాలో ‘బాక్సర్ తిరుగుబాటు’ ఎప్పుడు జరిగింది?
1) 1900 2) 1902
3) 1904 4) 1906

42. కింది వాటిలో సరైన జత ఏది?
1) సమురాయ్ – సైన్యాధికార వర్గం (జపాన్)
2) మంచూ – చైనాను పాలించిన చివరి రాజవంశం
3) 20వ శతాబ్దపు కన్ఫ్యూషియస్ – సన్‌యెట్‌సేన్
4) పైవన్నీ సరైనవే

43. అడాల్ఫ్ హిట్లర్ తన ఆర్థికమంత్రిగా ఎవరిని నియమించాడు?
1) లియోపాల్డ్ 2) బెనెడెట్టి
3) షాట్ 4) వాన్‌రూన్

44. ‘మెయిజీ’ అంటే?
1) విజ్ఞతతో వ్యవహరించడం
2) నియంతృత్వ పాలన
3) పెద్ద భూస్వామ్య వర్గం
4) దైవలోక చక్రవర్తి

45. చౌఎన్‌లై ప్రధానిగా ‘ప్రజా రిపబ్లిక్’ ఏ దేశంలో ఏర్పడింది?
1) జపాన్ 2) చైనా
3) ఆస్ట్రియా 4) ప్రష్యా

46. ఆటోవాన్ బిస్మార్క్ ప్రష్యా చాన్స్‌లర్‌గా ఎప్పుడు పదవీ బాధ్యతలు చేపట్టాడు?
1) 1862 2) 1864
3) 1866 4) 1868

47. ‘నాదేశం నశించే పరిస్థితుల్లో నేను జన్మించాను’ అని అన్నదెవరు?
1) మొదటి విలియం
2) 16వ లూయి 3) ముత్సుహిటో
4) నెపోలియన్ బోనాపార్టే

48. ఫ్రాంక్‌ఫర్ట్ సంధి(1871) ఏయే దేశాల మధ్య జరిగింది?
1) ఫ్రాన్స్, ప్రష్యా 2) ప్రష్యా, డెన్మార్క్
3) డెన్మార్క్, ఆస్ట్రియా
4) ఫ్రాన్స్, ఆస్ట్రియా

49. ‘ఐరోపా జబ్బు మనిషి’ అని ఏ దేశానికి పేరు ఉంది?
1) జర్మనీ 2) టర్కీ
3) ఇంగ్లండ్ 4) ఫ్రాన్స్

50. నెపోలియన్ బోనాపార్టే.. ప్రెస్‌బర్గ్ సంధి ఏ దేశంతో చేసుకున్నాడు?
1) పోలాండ్ 2) డెన్మార్క్
3) రష్యా 4) ఆస్ట్రియా

51. మొదటి ప్రపంచ యుద్ధం జరిగిన కాలం?
1) 1914-1918 2) 1915-1918
3) 1914-1917 4) 1914-1924

52. ‘బ్యాటిల్ ఆఫ్ నేషన్స్’ అని ఏ యుద్ధానికి పేరు?
1) లీప్‌జిగ్ యుద్ధం 2) వాటర్లూ యుద్ధం
3) జీనా యుద్ధం 4) ఆస్టర్లిట్జ్ యుద్ధం

53. ‘పొడెస్టాస్’ అనే ప్రభుత్వ ఉద్యోగుల పాలనలో స్థానిక స్వపరిపాలనా సంస్థలు ఏ దేశంలో పనిచేశాయి?
1) జర్మనీ 2) ఇటలీ
3) ఆస్ట్రియా 4) రష్యా

54. ముస్తాఫ కెమాల్ పాషా మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో ఏ ప్రాంతంలో బ్రిటన్ దాడిని తిప్పికొట్టాడు?
1) కైరో 2) అంకారా
3) గాల్లిపోలి 4) టోక్యో

55. నెపోలియన్ బోనా పార్టే.. స్పెయిన్ పాలకుడిగా నియమించిన అతని సోదరుడు ఎవరు?
1) జెరోమ్ 2) టాలీరాండ్
3) ఆర్థర్ వెల్లస్లీ 4) జోసెఫ్

56. రష్యాలో ట్రాట్‌స్కీ, ఆయన అనుచరులు శత్రు సైన్యాలను ఏమని పిలిచేవారు?
1) తెల్ల సైన్యం 2) పచ్చ సైన్యం
3) నీలి సైన్యం 4) ఎర్ర సైన్యం

57. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో భారత్‌లో ఏ స్వాతంత్ర్యోద్యమం కీర్తిగాంచింది?
1) శాసనోల్లంఘనోద్యమం
2) సహాయ నిరాకరణోద్యమం
3) సైమన్ కమిషన్ వ్యతిరేక ఉద్యమం
4) క్విట్ ఇండియా ఉద్యమం

58. చైనాను పాలించిన మంచూ రాజవంశ ఆఖరి చక్రవర్తి ఎవరు?
1) పూయీ 2) షియోవాంగ్టీ
3) యువాన్ 4) ముత్సుహిటో

59. జపాన్‌ను తన ఆధీనంలోకి తెచ్చుకుని, (1945) మిత్ర రాజ్యాల సైన్యానికి నాయకత్వం వహించింది ఎవరు?
1) జార్జి వాషింగ్టన్ 2) ట్రూమన్
3) జనరల్ మెకార్థర్
4) ఐసన్ హోవర్

సమాధానాలు

1) 2	2) 3	3) 1	4) 2	5) 4
6) 4	7) 1	8) 1	9) 1	10) 2
11) 2	12) 4	13) 1	14) 3	15) 1
16) 2	17) 4	18) 3	19) 1	20) 1
21) 4	22) 3	23) 2	24) 4	25) 1
26) 3	27) 4	28) 1	29) 3	30) 2
31) 3	32) 2	33) 2	34) 3	35) 2
36) 1	37) 4	38) 1	39) 4	40) 1
41) 1	42) 4	43) 3	44) 1	45) 2
46) 1	47) 4	48) 1	49) 2	50) 4
51) 1	52) 1	53) 2	54) 3	55) 4
56) 1	57) 4	58) 1	59) 3	

నాన్నా చెప్పవా

బుల్లెట్ ప్రూఫ్ రహస్యం ఏమిటి?



బుల్లెట్ ప్రూఫ్ గుండా బుల్లెట్ దూసుకుపోకుండా ఒక రకమైన ప్లాస్టిక్ నిరోధిస్తుంది. దానిని లామినేట్ అంటారు. మొదట గాజు, ఆ తరువాత ప్లాస్టిక్, మళ్ళీ గాజు ఇలా బుల్లెట్ ప్రూఫ్ అమరిక ఉంటుంది. ఇది మామూలు అద్దం కంటే మందంగా ఉంటుంది. ఇందులో మధ్యలో వాడే లామినేట్ ప్లాస్టిక్ పాలీ కార్బనేట్ పదార్థం. ఇది చాలా దృఢమైనదే కాక పారదర్శకంగానూ ఉంటుంది. కవచం వంటి ఈ బుల్లెట్ ప్రూఫ్ గుండా బుల్లెట్ (తూటా) దూసుకు రాలేదు. మొదటి పొర అయిన గాజు లోంచి చొచ్చుకుపోయినా ఆ తర్వాత పొర అయిన పాలీ కార్బనేట్ లామినేట్ బుల్లెట్‌కు గల దూసుకుపోయే శక్తిని అడ్డుకుంటుంది. దీంతో బుల్లెట్ లోనికి చొచ్చుకు పోలేదు.


గాలితో పని లేని జీవులున్నాయా?



ఉన్నాయనే అంటున్నారు పరిశోధకులు. మధ్యధరా సముద్ర గర్భంలో ఏ మాత్రమూ ప్రాణ వాయువు జాడ లేని ప్రాంతంలో కొత్త జీవరాశిని పరిశోధకులు కనుగొన్నట్టు సైన్సు డైలీ ప్రకటించింది. చుట్టూ విషపూరిత సల్ఫైడ్‌లు కలిగిన వాతావరణంలో సముద్రగర్భంలో ఉన్న ఆ జీవులను లోరిసీఫెరా వర్గంలో చేర్చారు. ఈ జీవుల్లో జీవక్రియలు బాగానే సాగుతున్నాయని, అంతే కాకుండా ఏ మాత్రమూ ప్రాణ వాయువు లేని ప్రాంతంలో పునరుత్పత్తి ప్రక్రియ కూడా ఈ జీవుల్లో సజావుగా సాగుతోందని గుర్తించారు. ప్రస్తుతం వీటిపై పరిశోధన కొనసాగుతోంది.


రంగులు వేయండి








పైన ఉన్న వింత మనిషి కింద ఉన్న పండు దగ్గరికి రావాలి. దారి చూపండి.



పైన ఉన్న రెండు బొమ్మల మధ్య 15 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

పూరించండి




పైన కొన్ని బాక్సులు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లిష్ పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎదురుపైన కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

పూరించండి – జవాబు
Vampire Bat

కింది పజిల్‌లో పక్కన ఉన్న బొమ్మల పేర్లు అడ్డం, నిలువులుగా ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

toy	b	o	a	t	p	p
boat	x	y	b	c	e	o
star	f	s	e	m	a	t
potty	s	t	a	o	c	t
peach	y	a	c	s	h	y
beach	p	r	h	y	o	t

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



రెక్కలపై వైద్యసేవలు

- పథకాన్ని ప్రారంభించిన ప్రభుత్వం
- ఆరోగ్య కార్యకర్తలకు బైక్‌లు
- జిల్లాలో దరఖాస్తు చేసుకున్న 136 మంది ఏఎన్‌ఎంలు
- ప్రారంభమైన వాహనాల బుకింగ్‌లు



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు సకాలంలో వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య కార్యకర్తలకు సబ్సిడీపై ద్విచక్ర వాహనాలను అందించేందుకు 'రెక్కలు' అనే పథకాన్ని ప్రారంభించింది.

నూతన పథకం 'రెక్కలు'

గ్రామీణ ప్రాంతాలలో విధులను నిర్వర్తించే ఆరోగ్య కార్యకర్తలు ఉదయం 9 గంటల వరకల్లా గ్రామాలకు, తాండాలకు వెళ్లేందుకు రవాణా సౌకర్యాలు సరిగా లేక పోవడంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆరోగ్యకార్యకర్తల సమస్యలను తీర్చేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ద్విచక్ర వాహనాలను అందించేందుకు రెక్కలు అనే పథకాన్ని ప్రవేశ పెట్టింది.

169సబ్ సెంటర్లు 265మంది ఏఎన్‌ఎంలు

జిల్లాలో 169 సబ్‌సెంటర్ల పరిధిలో 318 మంది ఆరోగ్య కార్యకర్తలు విధులను నిర్వర్తించాల్సి ఉండగా ప్రస్తుతం 265 మంది ఏఎన్‌ఎంలు విధులను నిర్వర్తిస్తున్నారు. వీరిలో రెగ్యులర్ ఏఎన్‌ఎంలు 85 మంది, కాంట్రాక్టు పద్ధతిలో ఫస్ట్ ఏఎన్‌ఎంలు 24 మంది, సెకండ్ ఏఎన్‌ఎంలు 156 మంది విధులను నిర్వర్తిస్తున్నారు. సరిపడా ఆరోగ్య కార్యకర్తలు లేకపోవడంతో ఒక్కో ఏ ఎన్‌ఎం రెండు నుంచి మూడు గ్రామాల్లో వైద్యసేవలను అందిస్తున్నారు.

10 వేల సబ్సిడీపై ద్విచక్రవాహనాలు

రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ద్విచక్ర వాహనాలు తీసుకునే ఏఎన్‌ఎంలకు రూ.10వేల సబ్సిడీని అందిస్తున్నారు. ఆరోగ్యకార్యకర్తలకు ద్విచక్ర వాహనాలను అందించేందుకు హీరో, హోండా, టీవీఎస్ తదితర కంపెనీలు ఆసక్తి కనబర్చగా రుణాలిచ్చేందుకు బ్యాంకులు సిద్ధంగున్నాయి.

బైక్‌లకోసం 136 మంది దరఖాస్తులు

సబ్సిడీపై ద్విచక్ర వాహనాలను తీసుకునేందుకు జిల్లాలో 136మంది ఆరోగ్య కార్యకర్తలు దరఖాస్తులను చేసుకున్నారు. వీరికి రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అందించే రూ.10వేల సబ్సిడీ పోను, బ్యాంకు నుంచి తీసుకున్న రుణానికి ప్రతి నెల వాయిదా పద్ధతిలో చెల్లించాల్సి ఉంటుంది.

సంతోషకరం..



గ్రామాలకు రవాణా సౌకర్యాలు సరిగా లేకపోవడంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నాం. ప్రభుత్వం తమ సమస్యలను దృష్టిలో ఉంచుకుని సబ్సిడీపై ద్విచక్ర వాహనాలను అందించడం సంతోషకరం. ద్విచక్రవాహనాలు ఉంటే గ్రామాలకు సకాలంలో వెళ్లి సేవలను అందించగలం.

– స్వరూప, ఏఎన్‌ఎం, లింగారెడ్డిపేట

ఆటోల కోసం ఎదురుచూసేవాళ్లం..



వేలల్లో వెచ్చించి వాహనాలను ఒకేసారి కొనలేని పరిస్థితి. దీంతో ఏమి చేయాలో తెలియని పరిస్థితిలో ప్రభుత్వం ద్విచక్ర వాహనాలను అందించడం శుభ పరిణామం. స్వతహాగా వాహనాలు ఉన్నట్లయితే గంటల తరబడి ఆటోల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఉండదు సమయం వృథా కాదు. గ్రామాలకు సకాలంలో చేరుకుంటాం.

– బాల నర్సమ్మ, ఏఎన్‌ఎం, మత్తమాల

సకాలంలో మెరుగైన వైద్యం



ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సకాలంలో వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో రెక్కలు అనే పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ద్విచక్ర వాహనాలు అందిస్తున్నది. దీని వలన ఆరోగ్య కార్యకర్తలు సమయానికి గ్రామాలకు చేరుకుని విధులను నిర్వర్తించేందుకు ఆస్కారం ఏర్పడుతుంది.

– డాక్టర్ మధుశ్రీ, డీఎంహెచ్‌వో, కామారెడ్డి

పారిశుధ్యం ఉంటేనే ఆరోగ్యం

- 215 గ్రామాల్లో 100 శాతం ఓడీఎఫ్
- కలెక్టర్ సత్యనారాయణ
- ఓడీఎఫ్‌గా బాణాపూర్ ప్రకటన



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్



ఆత్మ గౌరవయాత్రలో పాల్గొన్న కలెక్టర్

లింగంపేట(ఎల్లారెడ్డి): మరుగుదొడ్డి ఉన్న కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని కలెక్టర్ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఆయన లింగంపేట మండలం బాణాపూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. బాణాపూర్ గ్రామాన్ని మరుగుదొడ్డి రహిత గ్రామంగా ప్రకటించారు. అంతకు ముందు గ్రామ వీధుల గుండా ఉన్నత పాఠశాల వరకు ఆత్మ గౌరవ యాత్రలో పాల్గొన్నారు. కుటుంబంలో తల్లి ఆరోగ్యం గా ఉంటే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారన్నారు.అందుకు ప్రతీ ఇంటికి మరుగుదొడ్డి ఉంటేనే కుటుంబ సభ్యులు ఆరోగ్యంగా ఉంటారన్నారు. అన్నం తినే ముందు చేతులు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలన్నారు. ఆరుబయటకు మల విసర్జనకు వెళ్తే వ్యక్తి స్థాయిని బట్టి జరిమానాలు విధించాలన్నారు. జిల్లాలో 323 గ్రామ పంచాయతీలకు 215 గ్రామాల్లో 100 శాతం నిర్మాణాలు పూర్తయినట్లు ప్రకటించామన్నారు. మిగతావి జనవరి 15 వరకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రపంచంలో 193 దేశాల్లో 750 కోట్ల జనాభా ఉండగా 600 మిలియన్ జనాభా ఆరుబయట మలమూత్ర విసర్జనలు చేస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ తేల్చిందన్నారు. విద్యార్థులకు కలెక్టర్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పీడీ చంద్రమోహన్‌రెడ్డి, ఆర్డీవో దెవెందర్‌రెడ్డి, ఎంపీడీవో శంకర్‌రెడ్డి, తహసిల్దార్ మోతిసింగ్, ఎంపీపీ ఆసియామోహిద్, జడ్పీటీసీ శ్రీలత, సర్పంచి కళా సుజాత, ఎంపీటీసీ నారాయణ, నర్సింలు, సాకీ వాటర్ ప్రతినిధి గంగాధర్, మహెందర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

వామ్మో మొసలి..

మెండోరా మండలంలోని సోన్‌పేట్ చెరువులో గల బండపై శుక్రవారం మొసలి కనిపించడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఆనకట్ట దిగువనే ఉన్న ఈ చెరువులో గతంలో సైతం మొసళ్లు కనిపించాయి. గతేడాది మత్స్యకారులు ఓ మొసలిని పట్టుకుని ఫారెస్ట్ అధికారులకు అప్పగించారు. అధికారులు స్పందించి మొసలిని బంధించి తరలించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

– బాల్కొండ



చెరువులోని బండరాయిపై మొసలి

వైద్యసేవలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి



కామారెడ్డి క్రైం: వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తాము అందిస్తున్న సేవలను ఎప్పటికప్పుడు తమ ట్యాబ్‌ల ద్వారా అన్మోల్ పోర్టల్‌లో నమోదు చేయాలని డీఐవో చంద్రశేఖర్ సూచించారు. జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో శుక్రవారం ఏఎన్‌ఎంలకు మంజూరైన బీఎస్ఎన్ఎల్ సిమ్‌కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని ఆరోగ్య ఉపకేంద్రాల్లో పనిచేసే ఏఎన్‌ఎంలకు గతంలోనే ట్యాబ్‌లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. నేటి నుంచి వారు అందిస్తున్న ఆరోగ్యసేవలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారని తెలిపారు. గర్భిణీలకు, బాలింతలకు, చిన్నపిల్లలకు సకాలంలో టీకాలు, అవసరమైన వైద్యసేవలను అందించి వాటికి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధానాన్ని వివరించారు. కేసీఆర్ కిట్లను ఆర్థిక నగదు సహాయాన్ని సకాలంలో అందించాలన్నారు. ఆన్‌లైన్ విధానంపై సిబ్బంది పట్టు సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్మోల్ జిల్లా శిక్షకుడు సంజీవరెడ్డి, అధికారులు అశోక్‌రెడ్డి, మల్లికార్జున్, ఆయా గ్రామాల ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

నేడు ఆలూర్‌లో 'రైతు సదస్సు'

ఆర్మూర్: మండలంలోని ఆలూర్‌లో శనివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో రైతు సదస్సు నిర్వహించనున్నట్లు టీపీసీసీ అధికార ప్రతినిధి మార చంద్రమోహన్ శుక్రవారం తెలిపారు. సదస్సుకు టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ మంత్రి షబ్బీర్ అలీతో పాటు ముఖ్య నాయకులు హాజరవుతారన్నారు. ఉదయం 11 గంటలకు ఆర్మూర్ మండలం మామిడిపల్లిలో నాయకులకు ఘనస్వాగతం పలుకుతామన్నారు. ఆర్మూర్ పట్టణం నుంచి ఇస్సాపల్లి, గగ్గపల్లి గ్రామాల మీదుగా ఆలూర్ వరకు రోడ్ షో ఉంటుందన్నారు.

నేడు నిజామాబాద్‌కు కొత్త కలెక్టర్ రాక

ఇందూరు(నిజామాబాద్ అర్బన్): జిల్లా కలెక్టర్‌గా నియమితులైన ఎం. రామ్మోహన్‌రావు శనివారం జిల్లాకు రానున్నారు. ఉదయం 10 గంటలకు కలెక్టర్ కార్యాలయంలోని చాంబర్‌లో ఆయన బాధ్యతలు తీసుకుంటారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలో జాయింట్ సెక్రెటరీగా విధులు నిర్వర్తిస్తున్న రామ్మోహన్‌రావును రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 2న జిల్లా కలెక్టర్‌కు బదిలీ చేసిన విషయం తెలిసిందే. కొత్త కలెక్టర్ బాధ్యతల స్వీకరణకు కలెక్టరేట్ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

విద్యావ్యవస్థలో ఎన్నో మార్పులొస్తున్నాయ్..

పెర్కిట్(ఆర్మూర్): ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం తరువాత విద్యా వ్యవస్థలో ప్రభుత్వం ఎన్నో మార్పులు తీసుకువస్తోందని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెర్కిట్ కేజీబీవీ పాఠశాలలో జిల్లాలోని 25 కేజీబీవీ పాఠశాలల విద్యార్థులు, పీఈటీలకు షీ టీం ఆధ్వర్యంలో మార్షల్ ఆర్ట్స్‌పై మూడు రోజుల పాటు కొనసాగిన శిక్షణ శుక్రవారం ముగిసింది. కార్యక్రమానికి ఇన్‌చార్జి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులకు చదువుతో పాటు ఆత్మరక్షణ విద్య అవసరమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ స్వాతి సింగ్ బబ్లూ, వైస్ చైర్మన్ లింగాగౌడ్, డీఈవో రాజేశ్, ఎంపీడీవో లింగయ్య, కేజీబీవీ జిల్లా కోర్డినేటర్ సరళ ఉన్నారు.



బాన్సువాడ టౌన్: పట్టణంలోని శేక్‌చాంద్ హోటల్ సమీపంలో నిత్యం పదుల సంఖ్యలో పందులు సంచరిస్తున్నాయి. పలుమార్లు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నెంబర్ : 9951907862 9705346578

ఇసుక రవాణా నిలిపేయాలి

- గ్రామ సభలో తీర్మానం చేసిన అధికారులు, రైతులు

బీర్కూర్: మండలంలోని కిష్టాపూర్ గ్రామం మంజీరా నదినుంచి ఇసుక తరలింపును నిలిపివేయాలని గ్రామస్తులు శుక్రవారం గ్రామసభలో తీర్మానించారు. ప్రభుత్వ పనుల పేరిట రోజూ ఇసుక తరలించడం వల్ల భూగర్భజలాలు తగ్గిపోతున్నాయని వాపోయారు. అలాగే ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయన్నారు. ఇసుక నిల్వలు తగ్గిపోయి భవిష్యత్తులో గ్రామస్థులకు కూడా ఇసుక దొరకని పరిస్థితి నెలకొందన్నారు. గ్రామ సభలో సర్పంచ్ గంగొండ, కార్యదర్శి వనజ, ఎంపీటీసీ లక్ష్మి, బాబు, మాజీ సర్పంచ్ గంగాధర్ పాల్గొన్నారు.

గ్రామసభలను విజయవంతం చేయండి

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే గ్రామ సభలకు ప్రజలు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని బీర్కూర్ ఎంపీడీవో భరత్‌కుమార్ శుక్రవారం కోరారు. శనివారం బీర్కూర్ మండల కేంద్రంతో పాటు నస్రుల్లాబాద్ మండలంలోని బొమ్మన్‌దేవుపల్లి గ్రామంలో గ్రామ సభలు నిర్వహిస్తామన్నారు. గ్రామ సర్పంచ్‌ల అధ్యక్షతన జరిగే ఈసమావేశాలకు గ్రామ స్థాయిలోని అన్ని శాఖల అధికారులు హాజరై విజయవంతం చేయాలన్నారు.



బీర్కూర్: తీర్మానాన్ని చదువుతున్న కార్యదర్శి వనజ



నస్రుల్లాబాద్: సభలో మాట్లాడుతున్న సర్పంచ్ మోహన్

నామమాత్రంగా గ్రామ సభలు

నస్రుల్లాబాద్: మండలంలోని పలు గ్రామాల్లో గ్రామ సభలను నామమాత్రంగా నిర్వహించారు. గ్రామ సర్పంచుల అధ్యక్షతన జరిగే ఈ సభలకు గ్రామ పంచాయతీ అధికారులు లేకుండా సభలు నిర్వహించారు. అంకోల్, దుర్కి గ్రామాల్లో కార్యదర్శులు ముందుగా గ్రామ ఆదాయ, వ్యయాలను చదివి వినిపించారు. అనంతరం గ్రామ ప్రజలు సమస్యలు వినిపించుకునే నాథుడే కరువయ్యాడు. గ్రామంలో పారిశుధ్యంపై ప్రజలు అభ్యంతరం తెలుపగా సంబంధిత అధికారులు మాట్లాడలేదు. వీధి దీపాలు, వంగిన విద్యుత్ స్తంభాల మరమ్మతుల గురించి వివరించినా విద్యుత్ శాఖ అధికారులు లేకపోవడంతో గ్రామ ప్రజలు నిమ్మకుండిపోయారు. దుర్కి సర్పంచు మోహన్, కార్యదర్శి సునీత గ్రామప్రజలు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

దుండగులను కఠినంగా శిక్షించాలి



ఆందోళన చేస్తున్న వీఆర్‌ఏలు

బీర్కూర్: కారేగాం క్వారీలో అన్యాయంగా వీఆర్‌ఏను హత్యచేసిన దుండగులను శిక్షించాలని బీర్కూర్ మండల వీఆర్‌ఏలు కోరారు. శుక్రవారం తహసీల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. రాత్రనక, పగలనక విధులు నిర్వర్తిన్న వీఆర్‌ఏలకు రక్షణ ఉండటంలేదని వాపోయారు. ఇసుక అక్రమ రవాణాను ఉక్కుపాదంతో అణచివేయాలన్నారు. ఆం దోళనలో వీఆర్‌ఏలు సాయిలు, గణేష్, రాజు, గంగారాం, గౌస్ పాల్గొన్నారు.

బీసీ విద్యార్థి సంఘం డివిజన్ అధ్యక్షుడి ఎన్నిక



విజయ్‌కుమార్

బాన్సువాడ టౌన్: బీసీ విద్యార్థి సంఘం డివిజన్ అధ్యక్షుడిగా విజయ్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రవీణ్‌గౌడ్ తెలిపారు. ఉపాధ్యక్షుడిగా గంగాధర్‌ను ఎన్నుకున్నట్లు ఆయన వివరించారు. బీసీ విద్యార్థి సంఘం నాయకులు భాస్కర్, నవీన్, శివ, అనీల్, రాజు, రమేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

బీజేవైఎం నాయకుల దీక్ష

బాన్సువాడ టౌన్: బీజేవైఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం బాన్సువాడలో బీజేవైఎం నాయకులు ఒక్క రోజు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు రీటుసింగ్ మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. దీక్షలో బీజేవైఎం నాయకులు ప్రవీణ్‌గౌడ్, రాజు సింగ్, సాయికిరణ్, సిద్దార్థ, సదానంద్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిరెడ్డి, సాయిలు, శంకర్‌గౌడ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

రుణాలు మంజూరు చేయాలి



సదస్సులో మాట్లాడుతున్న అధికారులు

బీర్కూర్: స్త్రీనిధి రుణాలను డ్వాక్రా మహిళలకు పారదర్శకంగా మంజూరు చేయాలని స్త్రీనిధి జిల్లా సమన్వయకర్త ఐలమ్మ సూచించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో బీర్కూర్, నస్రుల్లాబాద్ మండలాలకు చెందిన ఐకేపీ సీసీలు, వీవోఏలు, గ్రామ సంఘాల అధ్యక్షులకు అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. స్త్రీనిధి రుణాల మంజూరు బేధాభిప్రాయాలు చూపరాదన్నారు. స్త్రీనిధి రుణాలతో మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నారు. రుణాల మంజూరు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. రుణాలను జీవనోపాధికోసం సక్రమంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. మార్చి మాసంలోపు స్త్రీనిధి రుణాల మంజూరు లక్ష్యాన్ని పూర్తిచేసి గత సంవత్సరం వలే జిల్లాలో మొదటి స్థానంలో నిలువాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో భరత్‌కుమార్, ఏపీయం గంగాధర్ యాదవ్ , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వరిసాగు ఖర్చు తగ్గించుకోవాలి



సాలు ప్రకారం నాటు వేయిస్తున్న ఏఈఓలు

బీర్కూర్: రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించి వరిపంట సాగు ఖర్చులు తగ్గించుకోవాలని బీర్కూర్ మండల వ్యవసాయ విస్తీర్ణాధికారి శ్రావణ్‌కుమార్ సూచించారు. శుక్రవారం ఆయన బీర్కూర్ శివారులోని కొ్రిశేషాద్రికి చెందిన ఒక ఎకరం పొలంలో వరుస సాలు ప్రకారం నాటు వేయించి మాట్లాడారు. సంప్రదాయ పద్ధతిలో నాట్లేసే విధానానికి పూర్తి భిన్నంగా ఒకపక్క వరుసలు వచ్చేలా ప్రత్యేకంగా తయారు చేసిన మార్కర్ ద్వారా లైన్లు మార్కింగ్ చేసి ఆ గీతల్లో నాట్లేయించారు. ఈ పద్ధతి ద్వారా ఎకరానికి 30కిలోల నారుకు బదులు కేవలం 12నుంచి 15కిలోల విత్తనం సరిపోతుందన్నారు. అలాగే వరినారు వయస్సు కేవలం 15 రోజులు ఉన్నా సరిపోతుందన్నారు. నాటు వేసేటప్పుడు లోతుగా కాకుండా పైపైన వేయాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఏఈఓలు కావ్యశ్రీ, అపర్ణ, స్థానిక రైతులు పాల్గొన్నారు.

'తపస్' క్యాలెండర్ల ఆవిష్కరణ



తపస్ క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న డీఎస్పీ

బాన్సువాడ టౌన్: స్థానిక డీఎస్పీ కార్యాలయంలో శుక్రవారం తపస్ 2018 క్యాలెండర్లు, డైరీలను డీఎస్పీ నర్సింహారావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేశ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్‌ఆర్య, మండల అధ్యక్ష, కార్యదర్శిలు బాల్‌రాజ్, రాజు, జిల్లా కార్యదర్శి భూనేకర్ సంతోష్, ఉపాధ్యాయులు కృష్ణకాంత్, హన్మాండ్లు, రాములు, అనంత్‌రాజ్, బలరాం, సాయిబాబా, నవీన్‌కుమార్, వెంకటప్రసాద్ పాల్గొన్నారు.

రేపు 'చలో హైదరాబాద్'

బాన్సువాడ టౌన్: ఎస్సీ సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో ఈనెల 7న హైదరాబాద్‌లో నిర్వహించే చాకలి పోరుగర్జనను విజయవంతం చేయాలని రజక సంఘం మండల అధ్యక్షులు మొగులయ్య శుక్రవారం అన్నారు. మండల ప్రధాన కార్యదర్శి పర్వయ్య పాల్గొన్నారు.

జీవన జ్యోతి చెక్కు అందజేత

నస్రుల్లాబాద్: మండలంలోని దుర్కి గ్రామానికి చెందిన మాలోత్ సంగిబాయికి శుక్రవారం ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి చెక్‌ను విండో చైర్మన్ శ్రీనివాస్ యాదవ్ అందించారు. గ్రామానికి చెందిన మాల్వోత్ బీమా మూడు నెలల క్రితం అనారోగ్యంతో మరణించాడని, నామినీగా ఉన్న అతని భార్యకు ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి పథకం కింద రూ.2 లక్షల చెక్కును అందించామన్నారు.

12
మన జుక్కల్
సాక్షి
కామారెడ్డి
శనివారం | జనవరి | 6 | 2018



హలో సాక్షి..

నిజాంసాగర్ : 97053 46578,
జుక్కల్ : 94924 77702,
బిచ్కుంద : 97053 46574
మద్నూర్ : 97053 46572,
పిట్లం : 9912740786

వెండితెర

బాన్సువాడ
ఎంసీప : మహేశ్వరి
2కంట్రీస్ : వెంకటేశ్వర
11.15, 2.15, 6.15, 9.15

జుక్కల్
జవాన్ : పరమేశ్వరి(బిచ్కుంద)
జవాన్ : వెంకటేశ్వర(పిట్లం)
11.15, 2.15, 6.15, 9.15

రూర్బన్ పథకంతో అభివృద్ధి

ఎమ్మెల్యే హన్మంత్ సింధే

జుక్కల్: రూర్బన్ పథకంతో జుక్కల్ మండలం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని జుక్కల్ హన్మంత్‌సింధే అన్నారు. శుక్రవారం జుక్కల్ మండల కార్యాలయంలో నిర్వహించిన రూర్బన్ సమీక్షలో ఆయన పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూర్బన్ పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం వంద కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపడుతుందని సూచించారు. సరిహద్దు ప్రాంతంలో ఉన్న జుక్కల్ మండలంలో రూర్బన్ పథకంతో అన్ని విధాలా అభివృద్ధికి నోచుకుంటుందని పెర్కొన్నారు. మండలంలోని మారుమూల గ్రామాలకు ప్రయాణ ప్రాంగణాలు, ప్రభుత్వ పాఠశాలలకు ప్రహరీ, వ్యవసాయ గోడౌన్‌లు, 30 పడకల ప్రభుత్వ ఆస్పత్రి అన్ని రంగాలకు రూ.180 కోట్లతో అభివృద్ధి పనులు చేపడతామని అన్నారు. అనంతరం పీడీ చంద్రమోహన్ రెడ్డి గ్రామాలవారిగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై సమీక్ష చేపట్టారు. జుక్కల్ మండలం వెనుకబాటులో ఉందని తెలిపారు. అధికారులు ప్రజాప్రతినిదులు త్వరగతిన మరుగుదొడ్లు నిరిమంచుకునేలా చూడాలని సూచించారు. ఈనెల 26 తేదిన బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా ప్రకటిస్తామని అన్నారు. ఈనెల 20లోగా ప్రతీ గ్రామంలో వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి కావాలని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ గోవింద్, ఏపీడీ సాయన్న, ఎంపీపీ బస్వంత్‌రావు, జెడ్పీటీసీ మాధవరావుదేశాయ్ అధికారులు ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే హన్మంత్ సింధే

బాధిత కుటుంబానికి పరామర్శ

నిజాంసాగర్: మండలంలోని మహమ్మద్‌నగర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు దుబ్బ శ్రీహరి కుటుంబాన్ని శుక్రవారం జిల్లా పరిషత్ చైర్మన్ దఫేదార్ రాజు పరామర్శించారు. జనవరి 1 శ్రీహరి ఆనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో శ్రీహరి చిత్రపటానికి నివాళులర్పించి ఆయన కుటుంబీకులను పరామర్షించారు.

ఇసుక మాఫియాపై చర్య తీసుకోవాలి

బాన్సువాడ టౌన్: పిట్లం మం డలం కారేగాంలో కాందా ర్ సాయి లును హత్య చేసిన ఇసుక మా ఫి యాపై కఠిన చ ర్యలు తీసుకోవా లని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి రాములు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సాయిలు మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలని, నిందితులపై కఠిన చర్య లు తీసుకోవాలని అన్నారు.

గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

మద్నూర్: మండలంలోని పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించావాలని జెడ్పీటీసీ సభ్యుడు బస్వరాజ్ పటే ల్ కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం మండలంలోని పెద్దఎక్లారలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు టీకా లు వేశారు. పశువులకు వ్యాధులు రాకుండా ముందుజాగ్రత్త చర్యగా ఈ టీకాలు వేస్తున్నామని పశువైద్యాధికారి మేనూర్ పశువైద్యాధికారి డాక్టర్ వినీత్ తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పశువైద్య శిబిరం కొఒనసాగుతుందని చె ప్పారు. ఆయనతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుపై శ్రద్ధ చూపాలి: కలెక్టర్

జుక్కల్: విద్యార్థులు చదువుపై శ్రద్ధ చూపాలని కలెక్టర్ సత్యనారాయణ పేర్కొన్నారు. రూర్బన్ కార్యక్రమానికి చెందిన సమీక్షలో పాల్గొనేందుకు శుక్రవారం జుక్కల్ వచ్చిన ఆయన స్థానిక జూనియర్ కళాశాల ఆవరణలో మొక్కలకు నీరు పోశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. దేశంలో పేదరిక నిర్మూలనకు చదువు ఒక్కటే ప్రధాన లక్ష్యమని అన్నారు. విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహిస్తే అనుకున్నది సాధించుకోవచ్చని అన్నారు. అనంతరం గుండూర్ రోడ్డు ప్రాంతంలో ఉన్న అసైన్డ్ భూమిని పరిశీలించారు. కాగా రూర్బన్ సమీక్షలో పాల్గొన్న కొద్దిసేపటికే ఫోన్ రావడంతో కలెక్టర్ వెళ్లిపోయారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ

క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



బిచ్కుంద: తపస్ సంఘం క్యాలెండర్‌ను ఎమ్మెల్యే హన్మత్ సింధే చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఉద్యోగులు, విధ్యార్థుల ఉద్యంమతో కేంద్రం దిగివచ్చి తెలంగాణ ప్రకటించిందన్నారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో వందల గురుకుల పాఠశాలలు, సన్న బియ్యంతో పౌష్టికాహారం అందిస్తున్నారని ఉపాధ్యాయులు ప్రభుత్వాన్ని సహరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈవో బాబూరావు, తపాస్ నాయకులు శివకాంత్, విజయ్, జనార్ధన్, ఖయ్యూం, ఇర్షాద్ అలీ పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి

నిజాంసాగర్: గ్రామాభివృద్ధికి ప్రతీ ఒక్కరు సహకరించాలని సర్పంచ్ మోత్కుల రమ అన్నారు. శుక్రవారం మండలంలోని హసన్‌పల్లి గ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో ఆమె మాట్లాడారు. ఇంటింటా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. సమావేశంలో ఉపసర్పంచ్ వెంకట్రాములు, టీఆర్ఎస్ నాయకులు సంగమేశ్వర్‌గౌడ్, రాములు, పంచాయతీ కార్యదర్శి రఘుపతిరెడ్డి, అంగన్‌వాడీ టీచర్, ఆశవర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామసభలో పాల్గొన్న సర్పంచ్, అధికారులు →



పన్నుల చెల్లింపునకు సహకరించాలి


సమావేశంలో మాట్లాడుతున్న క్యాకప్ప

నిజాంసాగర్: ఇంటి పన్నులతో పాటు కుళాయి పన్నులు చెల్లింపునకు గ్రామస్తులు సహకరించాలని పంచాయతి కార్యదర్శి క్యాకప్ప సూచించారు. శుక్రవారం మండలంలోని బూర్గుల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ అనిత అధ్యక్షతన గ్రామ సభను నిర్వహించారు. పన్నుల చెల్లింపుతోనే గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు అభి వృద్ధి పనులు జరుగుతాయన్నారు. ప్రతీ ఒక్కరు పన్నులు చెల్లించాలని కోరారు. సమావేశంలో ఎంఈవో బలిరాంరాథోడ్, నాయకులు సురేందర్, జీవన్, హెచ్ఎం చంద్రశేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ పెంటయ్య తదితరులున్నారు.

దోషరహిత పహాణీ గ్రామంగా కాంశెట్‌పల్లి

నస్రుల్లాబాద్: మండలంలోని దోష రహిత పహాణీ రెండో గ్రామంగా కాంశెట్‌పల్లిని ప్రకటించినట్లు తహసీల్దార్ సంజీవ్‌రావు శుక్రవారం తెలిపారు. మండలంలో మొదటి దోషరహిత పహాణీ గల గ్రామంగా దుర్గంపల్లిని, రెండో గ్రామంగా కాంశెట్‌పల్లి గ్రామాలను గుర్తించామన్నారు.

ఎస్సైకి వినతి పత్రం అందజేత

బిచ్కుంద: నస్రుల్లాబాద్ మండలంలో పోలీసులు అయ్యప్ప స్వామిపై దురుసుగా మాట్లాడంపై బిచ్కుంద అయ్యప్ప సేవాసమితి ఖండిస్తూ శుక్రవారం బిచ్కుంద పోలీస్ స్టేషన్‌లో ఎస్సై నాగరాజుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సమితి నాయకులు దశరథ్ గురుస్వామి మాట్లాడారు. స్వాములు మహేష్, బాల్‌రాజ్, దశరథ్, శ్రీనివాస్, నౌషా. లక్ష్మణ్ స్వాములు ఉన్నారు.

ప్రమాదాల నివారణపై అవగాహన

నిజాంసాగర్: మండలంలోని గాలీపూర్ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రమాదాల నివారణపై అగ్నిమాపక శాఖ అధికారులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రమాదవశాత్తు సంభవించే అగ్ని ప్రమాదాల సమయంలో ఆపదలో ఉన్న వారికి రక్షించడానికి చేపట్టాల్సిన చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు ప్రాక్టికల్‌గా అవగాహన చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సింగ్‌రావ్, బాన్సువాడ అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

హలో సాక్షి..

నాగిరెడ్డిపేట : 97053 46576,
ఎల్లారెడ్డి : 94402 87664,
తాడ్వాయి : 97054 44067,
గాంధారి : 94416 32758,
సదాశివనగర్ : 97053 46556,
లింగంపేట : 94416 31688
ఎల్లారెడ్డిరూరల్: 9441202643
రామారెడ్డి : 9493310996

సాక్షి కామారెడ్డి
మన ఎల్లారెడ్డి
శనివారం | జనవరి | 6 | 2018





రామారెడ్డి: మండలంలోని ఇసన్నపల్లి గ్రామానికి వచ్చే మార్గంలో కల్వర్టు వద్ద ప్రమాదకారణంగా పెద్ద గుంత పడింది. సంబధిత అధికారులు స్పందించి గుంతను పడ్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నెంబర్ : 9705346576

పింఛన్ కోసం పడిగాపులు

- వేలి ముద్ర రాక తిప్పలు
- మండలంలో 400లకుపైగా వేలిముద్ర రాని వృద్ధులు

రామారెడ్డి: ప్రభుత్వం వృద్ధులకు, వితుంతువులకు, దివ్యాంగులకు, వ్యాధిగ్రస్తులకు ప్రతీనెల అందించే ఆసరా పింఛన్ పంపిణీలో లబ్ధిదారులకు వివిధ కారణాలతో ఇబ్బందులు తప్పడం లేదు. ముఖ్యంగా వృద్ధ మహిళలకు వేలిముద్రలు రాక పింఛన్ పంపిణీలో ఆలస్యానికి కారణం అవుతోంది. ఇలా వేలి ముద్రలు రాక దాదాపుగా మండలంలోని ప్రతి గ్రామంలో లబ్ధిదారులు రోజుల తరబడి పంపిణీ కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. 4 వందలకుపైగా లబ్ధిదారులు వేలి ముద్రలు రానివారు ఉన్నారు. ఉప్పల్‌వాయి, గిద్ద, రామారెడ్డి, మద్దికుంట, అన్నారం గ్రామాల్లో వేలిముద్రలు రాక వృద్ధులున్నారు. వీరు ప్రతీసారి పింఛన్ పంపిణీ మొదలు కాగానే పంపిణీ కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. అయితే అధికారులు మాత్రం వేలిముద్ర రావడం లేదని తిరస్కరిస్తున్నారు. నెల చివరిలో సంబధిత పంచాయతీ కార్యదర్శి, లేదా వీఆర్‌వో వచ్చి వేలిముద్ర పెట్టితే పింఛన్ ఇస్తున్నారు. ఈ సమస్య ఇప్పటింది కాదు. ఆసరా పథకం ప్రారంభమైనప్పటి నుంచి ప్రతి నెల వృద్ధులు పడే సమస్యే. గతంలో ఉప్పల్‌వాయి గ్రామంలో వేలి ముద్ర రాక వారి కోసం రెటీనాను స్కాన్ చేసి పాత ఆధార్ నంబర్‌తోనే మళ్లీ కొత్త ఆధార్ కార్డునిచ్చి వేలిముద్ర రాని వారికి ఇబ్బందులుమ తప్పించారు. అయితే మిగతా గ్రామాల్లో మాత్రం ఇంటువంటి ఆధార్ సెంబర్లను ఏర్పాటు చేయకపోవడంతో వేలిముద్రలు రాక ఆసరా లబ్ధిదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. పంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌వోలు కొరత ఉండడంతో ఆరు, ఏడు గ్రామాలకు ఒక్కో కార్యదర్శి చొప్పున విధులు నిర్వహిస్తున్నారు. ఏ కార్యదర్శి ఏప్పుడు ఏ గ్రామంలో విధులు నిర్వహిస్తున్నారో ప్రజలకు తెలియడం లేదు. దీంతో కార్యదర్శి, వీఆర్‌వో వస్తారేమోనని రోజూ వేలి ముద్ర రాని లబ్ధిదారులు పంపిణీ కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. వృద్ధులు ఎక్కువగా 70 సంవత్సరాలు పైబడిన వారే అధికంగా ఉన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వేలిముద్ర రాని వారి కోసం ప్రత్యేకంగా ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేసి పాత ఆధార్ నంబరుతో పాటుగా పింఛన్ వచ్చేలా చేసి ఆదుకోవాలని వృద్ధులు కోరుతున్నారు.



పింఛన్ కోసం ఎదురు చూస్తున్న వేలిముద్ర రాని వృద్ధులు

వేలిముద్ర రాకనే



పోస్టాఫీస్‌లో వేలిముద్ర రావడం లేదనే సార్ అచ్చి వేలిముద్ర వేసి పింఛన్ ఇస్తున్నారు. గిట్లానే ప్రతి నెల పింఛన్ తీసుకుంటున్నాను.

బాలవ్వ, వృద్ధురాలు, రామారెడ్డి


అందరితో పింఛనివ్వాలి



వేలిముద్ర రాక అందరికీ పంపిణీ చేసిన త్వరాత మకు ఇస్తున్నారు. అందరితోని మాకు పింఛన్ ఇవ్వాలి.పంపిణి చేయాలి.

లక్ష్మి, రామారెడ్డి

ఐదారుసార్లు తిరుగుతున్న



పింఛన్‌న్ కోసం ఐదారు సార్లు ఆఫీసు చుట్టూ తిరుగున్నాం. చాతగాని వయస్సులో ఇన్నిసార్లు ఎట్లా తిరుగాలి.

రాగుట్ల నర్సవ్వ, ఇసన్నపల్లి

న్యూస్ బాక్స్

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

ఎల్లారెడ్డి: వ్యాపారస్తులు తమ వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి వ్యాపారస్తులకు సూచించారు. శుక్రవారం పట్టణంలోని బస్టాండ్ ప్రాంతంలో వ్యాపారస్తులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బస్టాండ్ ప్రాంతంలో అధికంగా దొంగతనాలు జరిగే అవకాశాలు ఉంటాయని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో దొంగతానాలను నివారించవచ్చని అన్నారు. కార్యక్రమంలో వ్యాపారస్తులు శ్రీనివాస్, భూమేశ్ ఉన్నారు.

బహిరంగ మల విసర్జన చేయరాదు



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్

ఎల్లారెడ్డి రూరల్: గ్రామంలో బహిరంగ మల విసర్జన చేయొద్దని మాచాపూర్ సర్పంచ్ నారాగౌడ్ గ్రామస్తులకు సూచించారు. శుక్రవారం మాచాపూర్‌లో సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. తమ గ్రామం బహిరంగ మల విసర్జనరహిత గ్రామంగా ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. వందశాతం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేయడం వలన ప్రతి ఒక్కరు తాము నిర్మించుకున్న మరుగుదొడ్లను తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హన్మాండ్లు, వార్డు సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

మరుగుదొడ్ల నిర్మాణాల లక్ష్యం నెరవేర్చాలి

నాగిరెడ్డిపేట: మండలంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల లక్ష్యాన్ని నెరవేర్చాలని ఉపాధిమామీ పథకం ఏపీడీ శ్రీనివాస్ సింగ్ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పలుగ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాంపొండ్ల నిర్మాణాలపై దృష్టి సారించాలని చెప్పారు. గ్రామాల్లో చేపట్టే ప్రతిపనికి సంబంధించి ఉపాధిహామీ సమాచార బోర్డులో వివరాలను నమోదు చేయాలని ఆయన సూచించారు. సమావేవంలో ఎంపీడీవో రమేష్‌నాయుడు, ఏపీవో సక్కుబాయి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

సామాజిక సంఘాలు ఏకం కావాలి

లింగంపేట: రాష్టంలో బహుజనుల హక్కు సాధనకై సామాజిక సంఘాలు ఏకం కావాలని టీ–మాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు వెంకట్‌గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన లింగంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన టీ–మాస్ సంఘాల సభ్యుల సమావేశంలో మాట్లాడారు. బహుజనుల సమస్య పరిష్కారానికి పోరాటాలకు సిద్ధంకావాలన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్, మున్నూరుకాపు, గౌడ, రజక, దళిత, గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వెంకట్‌గౌడ్

ఉచిత పశువైద్య శిబిరం ఏర్పాటు

తాడ్వాయి: మండలంలోని దేవాయిపల్లి, బ్రహ్మీవాడి గ్రామంలో శుక్రవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. పశువులకు గాలికుంటు నిరోధక టీకాలను వేశారు. 999ఆవులు, ఎద్దులు, గేదేలకు గాలికుంటు టీకాలు వేయగా, 30 పశువులకు చూడి పరీక్షలు నిర్వహించారు. పశు వైద్యాధికారి రాంచందర్, వైద్య సిబ్బంది అహల్య, సంజీవులు, గోపాలమిత్రలు మహిపాల్‌రెడ్డి, బ్రహ్మం, రైతులు పాల్గొన్నారు.

గ్రామ సంఘాల ఆడిట్

తాడ్వాయి: మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో శుక్రవారం గ్రామ సమాఖ్య సంఘాల ఆడిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కన్‌కల్, మంజునాథ గ్రామ సమాఖ్య సంఘాల అంతర్గత ఆడిట్ నిర్వహించారు. ఆదాయ వ్యయాలపై రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో డీఎంజీ సంగమేశ్వర్, సీసీ రాజయ్య, అకౌంటెంటు తిరుపతిరెడ్డి, వీవోఏలు భాగ్య, స్రవంతి, సిబ్బంది మహేందర్‌రెడ్డి, రాజారాం తదితరులు పాల్గొన్నారు.

వెండితెర



ఎల్లారెడ్డి

లక్ష్మి టాకీస్: హలో

11.00, 2.00, 6.00, 9.00

వేర్వేరు ప్రాంతాల్లో గ్రామసభలు



నాగిరెడ్డిపేట: గ్రామసభ నిర్వహిస్తున్న అధికారులు

నాగిరెడ్డిపేట: మండలంలోని జలాల్‌పూర్‌లో శుక్రవారం సర్పంచ్ నాగమణి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో చే పట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. ఇదివరకు గ్రామంలో చేసిన అభివృద్ధి పనుల గురించి పంచాయతీ కార్యదర్శి సందీప్ సభలో చదివి వినిపించారు. దీంతోపాటు గ్రామంలో మిగిలిపోయిన మరుగుదొడ్ల నిర్మాణాలను వెంటనే పూర్తిచేయాలని యన సూచించారు. గ్రామంలో ఇంటిపన్నులను సకాలంలో చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని ఆయన కొరారు. కార్యక్రమంలో ఐకేపీ సీసీ సుజాత, నాయకులు కృష్ణ పాల్గొన్నారు.



లింగంపేట: గ్రామ సభలో పాల్గొన్న గ్రామస్తులు

లింగంపేట: మండలంలోని పోతాయిపల్లి, నల్లమడుగు, పర్మళ్ల గ్రామాల్లో శుక్రవారం సర్పంచుల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలు గ్రామ పెద్దలు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఆయా గ్రామాల్లో మురికి కాల్వల పూడికతీత, సీసీ రోడ్లు, పన్నుల వసూలు, పారిశుధ్యం, తాగునీరు, నూతన భవనాల నిర్మాణం తదితర అంశాలపై సభల్లో చర్చించి తీర్మాణాలు చేశారు. కార్యక్రమంలో సర్పంచులు దేవుజా, నారాయణ, గంగయ్య, కార్యదర్శులు రాజయ్య, కిషన్‌రావు, నాయకులు బాలయ్య, గంగారం, మల్లయ్య, అంగన్‌వాడి, వైద్య సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

టీఆర్‌ఎస్‌లో చేరిన మున్నూరు కాపులు



మహిళలకు పార్టీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే

సదాశివనగర్: మండలంలోని భూంపల్లి గ్రామానికి చెందిన మున్నూరుకాపు సంఘం మహిళలు శుక్రవారం టీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడారు. మున్నూరుకాపులకు కల్యాణ మండపం కోసం రూ.3లక్షలు ఇస్తానని, పనులు ప్రారంభించాలని సూచించారు. మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడు అంజన్న, మండలాధ్యక్షుడు కాశీనాథ్, జెడ్పీటీసీ రాజేశ్వర్ రావ్, సీడీసీ చైర్మన్ లింగారెడ్డి, రమేశ్, ప్రవీణ్‌కుమార్, రాజిరెడ్డి, సిద్ధిరాములు, రాజలింగం పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

సదాశివనగర్ మండలంలోని భూంపల్లి గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి బీసీ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ బీసీ ఉపాధ్యాయుల పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు నవీన్ కుమార్, కార్యవర్గ సభ్యులు రాజశేఖర్, బీమ్‌రాజ్, సత్యనారాయణ, రమేశ్, బాల్‌కిషన్ రావ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దేవన్న

రూ.5 వేల కోట్లు కేటాయించాలి

మున్నూరుకాపుల కార్పొరేషన్‌కు రూ.5 వేల కోట్లు కేటాయించాలని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవన్న సూచించారు. శుక్రవారం మండలంలోని భూంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన మున్నూరుకాపు ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. వయసుమీరిన మున్నూరు కాపులకు రూ.3వేల పింఛన్ ఇవ్వాలన్నారు. ప్రతీ గ్రామంలో 40 మందితో కూడిన కమిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. అనంతరం ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఉన్న మున్నూరుకాపుల అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, నాయకులు మహేందర్, శ్రీధర్, గీత, జిల్లా అధ్యక్షుడు అంజన్న, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు సిద్ధిరాములు, మండలాధ్యక్షుడు కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

బస్సుపాసుల కోసం దరఖాస్తుల స్వీకరణ

నాగిరెడ్డిపేట: మండలంలోని దివ్యాంగులకు బస్సుపాసులను జారీ చేసేందుకు శుక్రవారం మండలకేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో ఆర్టీసీ అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. మండలంలోని పలుగ్రామాలకు చెందిన 186మంది దివ్యాంగుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. వీరికి వారంరోజుల్లో పాసులను పంపిణీ చేయనున్నట్లు ఐకేపీ ఏపీఎం జగదీశ్ తెలిపారు.



దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు

ఎరువుల తయారీపై రైతులకు శిక్షణ

ఎల్లారెడ్డి రూరల్: మండలంలోని మాచాపూర్ గ్రామంలో శుక్రవారం మండల వ్యవసాయ శాఖ అధికారులు ఏవో సంతోష్‌కుమార్ సేంద్రియ ఎరువుల తయారీపై శిక్షణ ఇచ్చారు. రైతులు తమ ఇంటి వద్ద ఎండిపోయిన వరి గడ్డిని తీసుకుని దానిలో ఆకులు, అలములు, పశువుల పేడ, నీరు పోయడం వలన 40 నుంచి 50 రోజుల్లో సేంద్రియ ఎరువు తయారవుతుందని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నారాగౌడ్, ఏఈవోలు రాజాగౌడ్, ముఖీద్, రైతులు సాయిలు, పోశెట్టి ఉన్నారు.

పాఠశాలలో 'స్వచ్ఛ భారత్'

లింగంపేట: మండలంలోని లింగంపల్లి ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వచ్ఛ భారత్ నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక బృందం ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో చెత్త తొలగించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కో ఆర్డినేటర్ శంకర్ మాట్లాడారు. కార్యక్రమంలో ప్రేరక్ రమ, మహాయాన, మహెందర్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుపై శ్రద్ధ చూపాలి: కలెక్టర్

జుక్కల్: విద్యార్థులు చదువుపై శ్రద్ధ చూపాలని కలెక్టర్ సత్యనారాయణ పేర్కొన్నారు. రూర్బన్ కార్యక్రమానికి చెందిన సమీక్షలో పాల్గొనేందుకు శుక్రవారం జుక్కల్ వచ్చిన ఆయన స్థానిక జూనియర్ కళాశాల ఆవరణలో మొక్కలకు నీరు పోశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. దేశంలో పేదరిక నిర్మూలనకు చదువు ఒక్కటే ప్రధాన లక్ష్యమని అన్నారు. విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహిస్తే అనుకున్నది సాధించుకోవచ్చని అన్నారు. అనంతరం గుండూర్ రోడ్డు ప్రాంతంలో ఉన్న అసైన్డ్ భూమిని పరిశీలించారు. కాగా రూర్బన్ సమీక్షలో పాల్గొన్న కొద్దిసేపటికే ఫోన్ రావడంతో కలెక్టర్ వెళ్లిపోయారు.

Zone Guide

నేడు టీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశం

ఎల్లారెడ్డి: స్థానిక టీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఉ దయం 11 గంటలకు మండల కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు విద్యాసాగర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్ళడం తదితర అంశాలపై సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.

తాడ్వాయిలో..

తాడ్వాయి: స్థానిక టీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం కార్యకర్తలు, నాయకుల సమావేశం నిర్వహించనున్నట్లు టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు సాయిరెడ్డి, కార్యదర్శి గోపాల్‌రావు, యూత్ అధ్యక్షుడు చంద్రారెడ్డి తెలిపారు. సమావేశం ఉదయం 10గంటలకు ప్రారంభమవుతుందని అన్నారు.

నేడు బస్‌పాస్‌ల పంపిణీ

ఎల్లారెడ్డి: పట్టణంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం వికలాంగులకు బస్‌పాస్‌లను అందజేయనున్నట్లు పంచాయతీ కార్యదర్శి సాయిలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 11 గంటలకు బాన్సువాడ నుంచి ఆర్టీసీ అధికారులు వికలాంగులకు బస్ పాస్‌లను అందజేస్తారని వివరించారు. వికలాంగులు మెడికల్ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోతో రావాలని చెప్పారు.

నేడు గ్రామ సభ...

ఎల్లారెడ్డి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ దేవేందర్ అధ్యక్షతన గ్రామసభను నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి సాయిలు తెలిపారు. గ్రామ సభకు ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తప్పకుండా హాజరుకావాలని ఆయన కోరారు.

సదాశివనగర్‌లో..

సదాశివనగర్: మండలంలోని తిర్మన్‌పల్లి, పద్మాజివాడి, మోడెగాం గ్రామాల్లో శనివారం గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో చంద్రశేఖర్ శుక్రవారం తెలిపారు. సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మొక్కలకు నీళ్లు పోసిన జేసీ



సదాశివనగర్: వాటర్ డే సందర్భంగా స్థానిక తహసీల్ కార్యాలయం ఆవరణలో హరితహారం కింద నాటిన మొక్కలకు శుక్రవారం జేసీ సత్తయ్య నీళ్లు పోశారు. తాను నాటిన మొక్క ఇంత పెద్దగా మారిందని సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ అమీన్‌సింగ్, నాయబ్ తహశీల్దార్ రంజీత్‌కుమార్, గిర్దావర్ విద్యాసాగర్, జూనియర్ అసిస్టెంట్ బాలయ్య, వీఆర్‌వో చెన్న రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

పన్నుల చెల్లింపునకు సహకరించాలి

నిజాంసాగర్: ఇంటి పన్నులతో పాటు కుళాయి పన్నులు చెల్లింపునకు గ్రామస్తులు సహకరించాలని పంచాయతి కార్యదర్శి క్యాకప్ప సూచించారు. శుక్రవారం మండలంలోని బూర్గుల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ అనిత అధ్యక్షతన గ్రామ సభను నిర్వహించారు. పన్నుల చెల్లింపుతోనే గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు అభి వృద్ధి పనులు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు.

బంధనాలు విడిపించిన సాక్షికి వందనాలు



నాలుగేళ్ల క్రితం తాడ్వాయి మండలం కృష్ణాజీవాడిలో తూకంలో మోసం చేస్తున్నాడని మక్కల వ్యాపారిపై రైతులు తిరగబడ్డారు. ఈ విషయమై పోలీసులు జోక్యం చేసుకోగా రైతులకు పోలీసులకు మధ్య ఘర్షణ జరిగింది. దీంతో పోలీసులు రైతులపై హత్యాయత్నం కేసులు నమోదు చేసి, 22 మందిని అరెస్టు చేసి జైలుకు పంపారు. రౌడీషీట్లు కూడా తెరిచారు. రైతులపై నమోదైన హత్యాయత్నం కేసులు కోర్టులో కొట్టివేసినా వారిపై రౌడీషీట్లు కొనసాగుతూ వచ్చాయి. పోలీసు స్టేషన్ నోటీసుబోర్డుపై రైతుల ఫొటోలు నాలుగేళ్లుగా ఉండసాగాయి.

గత నవంబర్ 9న 'సాక్షి' మెయిన్ పేజీలో 'రైతన్నపై రౌడీముద్ర' శీర్షికన ప్రచురించిన కథనంతో పోలీసు అధికారులు స్పందించారు. అప్పట్లోనే జిల్లా ఎస్పీ శ్వేత రైతుల ఫొటోలను నోటీసుబోర్డు నుంచి తొలగించాలని ఆదేశించారు.

రౌడీషీట్ ఎత్తివేతపై రైతుల హర్షం
'సాక్షి' కథనంతోనే పోలీసులు స్పందించారు..
రెండేళ్లుగా వేదన అనుభవించాం..
ఏ గొడవ జరిగినా బైండోవర్ చేసేవారు..
పత్రికకు రుణపడి ఉంటాం.. : కృష్ణాజీవాడి రైతులు

తాడ్వాయి(ఎల్లారెడ్డి): కామారెడ్డి జిల్లా కృష్ణాజీవాడి రైతులపై రౌడీముద్ర తొలగింది. రౌడీషీట్ తొలగిస్తున్నట్లు ఎస్పీ శ్వేత ప్రకటించిన విషయం తెలిసిందే.. ఈ నిర్ణయంపై బాధిత రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం 'సాక్షి'తో బాధిత రైతులు మాట్లాడారు. 2014లో తమపై అకారణంగా పోలీసులు రౌడీషీట్ కేసులు నమోదు చేశారని, రెండేళ్లుగా తాము మనోవేదనకు గురయ్యామని అన్నారు. గ్రామంలో ఏ చిన్న గొడవ జరిగినా దినమంతా పోలీస్ స్టేషన్‌లో ఉంచేవారని, తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసేవారని వాపోయారు. పోలీస్‌స్టేషన్‌లో నోటీసుబోర్డుపై తమ ఫొటోలను రౌడీషీటర్లుగా పెట్టడంతో.. గ్రామంలో తలెత్తుకోలేకపోయామన్నారు. సాక్షి కథనంతోనే పోలీసులు, అధికారులు స్పందించారన్నారు. తమను రౌడీషీట్ బంధనాల నుంచి విముక్తి కల్పించిన సాక్షికి వందనాలు తెలుపుతున్నామన్నారు.

సాక్షికి కృతజ్ఞతలు..



సాక్షి దినపత్రిక వచ్చిన కథనంతోనే మాపై కేసులు ఎత్తివేశారు. అందుకు కృషిచేసిన 'సాక్షి'కి కృతజ్ఞతలు తెలుపుతున్నాం. రౌడీ ముద్రతో రెండేళ్లుగా చాలా ఇబ్బందులు పడ్డాను. రౌడీషీట్ తొలగిస్తున్నట్లు ఎస్పీ ప్రకటించారు. ఇప్పుడు కుటుంబ సభ్యులతో చాలా సంతోషంగా ఉంటున్నాను. గ్రామంలోనే వ్యవసాయం చేసుకుంటున్నాను.
– గడి ముందటి విఠల్‌రావు, రైతు

చిన్న గొడవైనా.. బైండోవర్..




మాపై రౌడీషీట్ ఉండడంతో గ్రామంలో ఏ చిన్న గొడవ జరిగినా పోలీసులు మమ్మల్ని పోలీసు స్టేషన్‌కు పిలిపించుకునే వారు. దినమంతా పోలీసు స్టేషన్‌లోనే ఉంచి సాయంత్రం తహసీల్దార్ ముందు బైండోవర్ చేసేవారు. 'సాక్షి' పుణ్యమా అని ఆ బాధ తొలగిపోయింది.
– మామిండ్ల చిన్న నర్సయ్య, రైతు

రుణపడి ఉంటాం..




రౌడీముద్ర నుంచి మాకు విముక్తి కలిగించినందుకు సాక్షి పేపర్‌కు ఎంతో రుణపడి ఉంటాం. పోలీసులు అనవసరంగా మాపై రౌడీషీటర్లుగా కేసులు పెట్టి బాధలకు గురిచేశారు. సాక్షి కథనంతో మాపై కేసులు ఎత్తివేయడం మాకు ఎంతో ఆనందంగా ఉంది. సాక్షికి ఎంతో రుణపడి ఉన్నాం.
– దాసరి చిన్న నర్సిములు, రైతు

రాష్ట్రమంతా మా గురించే..




రైతన్నలపై రౌడీముద్ర అని సాక్షి పేపరులో వార్త రావడంతోనే పోలీసు అధికారులు స్పందించారు. రాష్ట్రమంతటా ఈ వార్త పాకింది. రోజు కూలీనాలీ చేసుకుంటూ జీవనం గడుపుకునే వాళ్లం. ఈ కేసుతో రెండు సంవత్సరాలు నరకయాతన పడ్డాం. ఏ ఊరికి పోదామన్నా వీలు కాకపోయేది. ఇప్పుడు చాలా సంతోషంగా ఉంది. సాక్షికి ధన్యవాదాలు.. – తొడెంగల స్వామి, రైతు

సాక్షి మొదట స్పందించింది..



తాడ్వాయి పోలీసు స్టేషన్‌లో రౌడీషీటర్ల పేరుతో మా ఫొటోలు అతికించారు. ఈ ఫొటోలను పోలీసు స్టేషన్‌కు వెళ్లిన ప్రతి ఒక్కరు చూసేవారు. దీంతో మేం గ్రామంలో తల ఎత్తుకుని తిరిగే పరిస్థితి లేకపోయింది. మానసికంగా, ఆర్థికంగా చాలా కుంగిపోయినం. ఈ విషయాన్ని సాక్షి పేపర్‌లోనే మొట్టమొదట వార్త వచ్చింది. మమ్మల్ని బంధ విముక్తులను చేసింది. ధన్యవాదాలు.. – దాసరి రాజేందర్, రైతు

ఎలక్షన్ వస్తే అదుపులోకి..



మాపై రౌడీషీట్ ఉండడంతో ఎన్నికల సమయంలో పోలీసులు మమ్మల్ని రెండు రోజుల ముందే అదుపులోకి తీసుకునేవారు. కేసులు నమోదు అయినప్పటి నుంచి వేరే గ్రామాలకు వెళ్లాలంటే భయపడేవాళ్లం. ఈ సమయంలో సాక్షి మాపై వార్త ప్రచురించింది. మాపై కేసులు తొలగిపోయాయి. ఇప్పుడు చాలా సంతోషంగా ఉంది.
– దాసరి పెద్ద నర్సయ్య, రైతు

భళా.. నరసింహ చిత్రకళ



ప్రతి ఒక్కరిలో ఏదో ఒక కళ ఉంటుంది. దానిని అందిపుచ్చుకున్నవారే ఆయా రంగాల్లో రాణిస్తారు. జిల్లాకేంద్రానికి చెందిన నరసింహం పట్టుదలతో చిత్రలేఖనంలో రాణిస్తున్నారు. చిన్నప్పటి నుంచే పెయింటింగ్‌పై ఉన్న ఆసక్తితో అద్భుతమైన చిత్రాలను వేస్తూ, వాటిని ఆన్‌లైన్‌లో విక్రయిస్తున్నారు. కొంతకాలం బెంగళూరులో ఉన్న ఆయన ప్రస్తుతం జిల్లాకేంద్రంలోనే పెయింటింగ్‌లను విక్రయిస్తున్నారు. లివర్ సంబంధిత వ్యాధితో చనిపోయిన తన భార్య పేరిట వచ్చిన ఆదాయంలో కొంత పేదలకు ఆర్థిక సహాయం అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు.

- ఆకట్టుకునే పెయింటింగ్‌లతో ప్రదర్శన
- ఆన్‌లైన్‌లోనూ విక్రయం
- భార్య పేరిట పేదలకు ఆర్థిక సహాయం
- ఆదర్శంగా నిలుస్తున్న చిత్రకారుడు

నిజామాబాద్‌కల్చరల్(నిజామాబాద్‌అర్బన్): జిల్లా కేంద్రంలోని ఆర్యనగర్‌కు చెందిన నరసింహకు చిన్నప్పటి నుంచే చిత్రాలు వేయడంలో ఆసక్తి ఉండేది. పాఠశాల, కళాశాల స్థాయిలో ఎన్నో చిత్రలేఖన పోటీల్లో పాల్గొని బహుమతులు సాధించారు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా డిగ్రీ మధ్యలోనే మానేసిన నరసింహం చిత్రలేఖనంను ఉపాధిగా మలచుకున్నారు. మొదట కార్డ్‌బోర్డు, కాగితాలపై చిత్రాలను గీసేవారు. తరువాత కాన్వాస్ పెయింటింగ్‌లో పట్టు సాధించారు. రవివర్మ పెయింటింగ్స్‌ను ఆదర్శంగా తీసుకుని మరిన్ని అద్భుతమైన చిత్రాలను వేస్తున్నానంటున్నారు నరసింహం.



ఆదరణ లేక బెంగళూరుకు..

నరసింహం తాను గీసిన చిత్రాలను ప్రదర్శనల్లో పెట్టి విక్రయించేవారు. అయితే జిల్లాలో చిత్రాలకు అంతగా ఆదరణ లేకపోవడంతో 1993లో హైదరాబాద్‌కు వెళ్లారు. అక్కడే చిన్న కార్యశాలను ఏర్పాటు చేసుకొని ప్రదర్శనలిచ్చేవారు. పిల్లలకు చిత్రలేఖనంలో శిక్షణ ఇస్తూ ఉపాధి పొందారు. చేతితో గీసిన చిత్రాలకు బెంగళూరులో మంచి ఆదరణ ఉందని స్నేహితుల ద్వారా తెలుసుకొని అక్కడికి వెళ్లారు. 2011 వరకు అక్కడే ఉన్నారు. పదుల సంఖ్యలో ప్రదర్శనలిచ్చి ఆకట్టుకున్నారు. అక్కడి ప్రజల జీవనశైలి, పల్లెటూరి వాతావరణం నేపథ్యంలో అందమైన చిత్రాలు గీసేవారు.



భార్య మరణంతో..

2011లో నరసింహం భార్య అనారోగ్యానికి గురికావడంతో తిరిగి జిల్లాకు చేరుకున్నారు. 2014 వరకు చిత్రలేఖనానికి దూరంగా ఉండి భార్యకు సేవలందించారు. కానీ ఆమె లివర్ సంబంధిత వ్యాధితో మృతి చెందారు. అప్పటినుంచి ఈ వ్యాధి బారిన పడిన పేదలకు అండగా ఉంటున్నారు నరసింహం. తాను వేసిన చిత్రాలను విక్రయిస్తూ అందులో నుంచి 20 శాతం డబ్బును పేదలకు ఇస్తూ సేవాభావాన్ని చాటుకుంటున్నారు. ప్రస్తుతం జిల్లాకేంద్రంలో ఉంటున్న నరసింహం తన కాన్వాస్ చిత్రాలను ఆన్‌లైన్‌లోనే ప్రదర్శిస్తూ విక్రయిస్తున్నారు. నరసింహ.కామ్ అనే వెబ్‌సైట్‌లో తన చిత్రాలను ప్రదర్శనకు ఉంచుతున్నారు. యూరప్ దేశాల్లో సౌత్‌బేస్, ఆర్ట్‌నేచర్ వంటి అంతర్జాతీయ ఆన్‌లైన్ ప్రదర్శనల్లో తన చిత్రాలను పెడుతున్నారు. ఇప్పటికీ వందల సంఖ్యలో చిత్రాలను ఆలయాలకు, చర్చిలకు, నూతన గృహాలకు, ప్రైవేట్ కంపెనీలకు విక్రయిస్తున్నారు.

చిత్రలేఖనమే పోషిస్తోంది..

నాకు చిన్నప్పటి నుంచి చిత్రలేఖనం ఎంతో ఇష్టం. అదే అలవాటుగా మారడంతో పూర్తి పట్టు సాధించాను. ప్రస్తుతం కాన్వాస్ పెయింటింగ్స్ వేస్తున్నాను. గతంలో జిల్లాలో ఆదరణ అంతగా ఉండేది. కాదు ఇప్పుడిప్పుడే ఆదరణ పెరుగుతోంది. శిక్షణ లేకుండానే చిత్రలేఖనం వేయడం సాధన చేశాను. పనిపై ఇష్టం ఉంటే ఏదైనా సాధించవచ్చు. ప్రస్తుతం ఆన్‌లైన్ ప్రదర్శనలిస్తున్నాను.
– నరసింహ, చిత్రకారుడు

బోధనలో నేర్పరి

- బట్టాపూర్ ఉపాధ్యాయుడు నర్సయ్య
- విద్యార్థుల కోసం వర్క్‌బుక్‌ల రూపకల్పన
- సులభంగా అక్షరాలను గుర్తుంచుకునేలా..

మోర్తాడ్(బాల్కొండ): బుడి బుడి అడుగులతో బడిలో చేరే విద్యార్థులకు ఆకట్టుకునేలా విద్యను బోధించడంలో నేర్పరి అయిన ఏర్గట్ల మండలం బట్టాపూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు నర్సయ్య మరో సులభమైన పద్ధతికి శ్రీకారం చుట్టారు. విద్యార్థుల కోసం ''బడికి రడీ'', ''ఏటూజడ్'' అనే రెండు వర్క్‌బుక్‌లను తయారు చేశారు. వీటిని ఇటీవల ఎంఈవో బక్కూరి రాజేశ్వర్, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు భాస్కర్‌లు ఆవిష్కరించారు. తెలుగులోని అన్ని అక్షరాలు నేర్చుకోవడంతో పాటు రాయడం, అక్షరాలను గుర్తుంచుకోవడానికి సులభమైన పదాలతో సరికొత్త వర్క్‌బుక్ తయారు చేశారు నర్సయ్య. అలాగే ఇంగ్లీష్ అక్షరాలను నేర్చుకోవడానికి, పదాలను అర్థం చేసుకోవడం కోసం మరో వర్క్‌బుక్‌ను రూపొందించారు. విద్యా విధానంలో సమగ్ర మూల్యాంకనంను అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా చదవడం, రాయడం, నేర్చుకోవడం కోసం త్రిపుల్ ఆర్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ప్రతి విద్యా సంవత్సరంలో ఆగస్టు నుంచి నవంబర్ వరకు త్రిపుల్ ఆర్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి అనుగుణంగానే రెండు వర్క్‌బుక్‌ను రూపొందించినట్లు నర్సయ్య వివరించారు. ఈ వర్క్‌బుక్‌లను పాఠశాలలోనే కాకుండా హోంవర్క్ చేయడానికి ఉపయోగపడే విధంగానే తయారు చేసినట్లు నర్సయ్య తెలిపారు. ఈ రెండు వర్క్‌బుక్‌లు విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఉన్నాయని మండల విద్యాశాఖ అధికారి బక్కూరి రాజేశ్వర్ వివరించారు. విద్యార్థుల కోసం రెండు వర్క్‌బుక్‌లను రూపొందించిన ఉపాధ్యాయుడు నర్సయ్యను పలువురు అభినందిస్తున్నారు.



విద్యార్థుల కోసం రూపొందించిన వర్క్‌బుక్‌లు, నర్సయ్య

గ్రీన్ జనార్దన్

రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యం బారి నుంచి పర్యావరణాన్ని కాపాడాలంటే పచ్చదనంతోనే సాధ్యమనుకున్నాడు. అందుకే మొక్కల పెంపకంను ఉద్యమంలా చేపట్టాడు. దాదాపు లక్షకుపైగా సొంతంగా మొక్కలు నాటారు. పచ్చదనంపై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఆకుపచ్చ రంగు షర్టు, వాహనంపై కనిపిస్తుంటాడు. కరపత్రాలు ముద్రించి పంపిణీ చేస్తుంటారు. ఆయనే జిల్లాకేంద్రానికి చెందిన రావుట్ల జనార్దన్.
నిజామాబాద్‌కల్చరల్(నిజామాబాద్‌అర్బన్):



శ్మశాన వాటికలో మొక్కలు నాటుతున్న జనార్దన్ (ఫైల్)



అప్పటి కలెక్టర్ రోనాల్డ్‌రోస్ చేతులమీదుగా పచ్చదనం పుస్తకం ఆవిష్కరణ

- పర్యావరణ ప్రేమికుడు
- ఉద్యమంలా మొక్కల పెంపకం
- ఇప్పటివరకు లక్షకుపైగా..
- కట్టుబొట్టూ పచ్చదనమే..
- కరపత్రాలతో అవగాహన

పచ్చదనం అంటే ప్రాణం..

కాలుష్యం బారి నుంచి పర్యావరణాన్ని రక్షించాలని కంకణం కట్టుకున్నాడు జనార్దన్. పరిసరాలు పచ్చదనంతో కళకళలాడాలని ఎల్లప్పుడు పరితపిస్తుంటాడు. పచ్చని చెట్లంటే ఆయనకు ఎంతో మక్కువ. నగరంలోని పద్మానగర్‌లో నివాసం ఉండే రావుట్ల జనార్దన్ సిరికొండ మండలానికి చెందినవారు. వ్యాపారరీత్యా జిల్లా కేంద్రంలో రెండు దశాబ్దాల కింద స్థిరపడ్డారు. మొదటగా 2009లో ధర్పల్లి మండలం మైలారం గ్రామంలో మొక్కలు నాటారు. అప్పటి నుంచి ఇప్పటివరకు పలు సందర్భాల్లో మొక్కలు నాటుతూనే ఉన్నారు. తన వ్యాపారంలో వచ్చే లాభాల్లో నుంచి కొంత మొక్కల సంరక్షణ కోసం కేటాయిస్తున్నారు. కేవలం పర్యావరణ హితం కోసమే మొక్కలు నాటుతున్నానని, ప్రజలకు పచ్చదనంపై అవగాహన కల్పిస్తున్నానని అంటున్నాడు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహార కార్యక్రమాల్లోనూ పాల్గొంటూ జిల్లావ్యాప్తంగా పెద్దఎత్తున మొక్కలు నాటారు.

కరపత్రాలతో అవగాహన..

పచ్చదనంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు 40 వేల కరపత్రాలు ముద్రించి పంపిణీ చేశారు. 'చెట్లుంటే పురోగతి–లేకుంటే అధోగతి' పుస్తకంతోపాటు మరో రెండు పుస్తకాలను ముద్రించారు. ఓ మానవా! ప్లాస్టిక్ కవర్లు మానవా కరపత్రాలు, 'ఒక్కసారి ఆలోచించండి' అని ముద్రించిన కరపత్రాలు పంపిణీ చేశారు. 2015 ఆగస్టు 3న అప్పటి కలెక్టర్ రోనాల్డ్‌రోస్ చేతుల మీదుగా చెట్ల ప్రాముఖ్యతపై ముద్రించిన పుస్తకాన్ని, 2015 సెప్టెంబర్ 8న రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్సీ వీజీ గౌడ్ చేతులమీదుగా కరపత్రాలను ఆవిష్కరించారు. జనవిజ్ఞాన వేదిక అవగాహన కార్యక్రమంలో చెట్ల ప్రాముఖ్యతపై ప్రసంగించారు.

గ్రీన్ సొసైటీ పేరుతో..

ఏటా తరిగిపోతున్న అటవీ సంపదను పెంచేందుకు 2006లోనే 'సిరివెన్నెల గ్రీన్ సొసైటీ' పేరుతో స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశారు. ఈ వేదికగా మొక్కలు నాటే ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. పదేళ్ల కాలంలో జిల్లావ్యాప్తంగా తిరుగుతూ లక్ష మొక్కలు నాటారు. డిచ్‌పల్లి మండలంలోని 15 గ్రామాల్లో, నగరంలోని 60 పాఠశాలలు, కాలనీలు, పార్కులు, స్మశాన వాటికలు, నగర శివారులోని రైస్ మిల్లులు, జూనియర్ కళాశాలలు, పలు ప్రదేశాల్లో ఎక్కడ ఖాళీ స్థలం కనబడినా మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను అక్కడి స్థానికులకు అప్పగించారు. మొక్కలను తరలించేందుకు ఇటీవల ఒక ఆటోను సైతం కొనుగోలు చేశారు. ఎవరైనా మొక్కలు కావాలని సంప్రదిస్తే ఆటోలో మొక్కలు వేసుకొని స్వయంగా తీసుకెళ్లి అందిస్తున్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యతను కూడా తరచూ పర్యవేక్షిస్తున్నారు.



ప్రజల్లో చైతన్యం తెస్తా..

ప్రస్తుతం వాతావరణంలో కాలుష్యం పెరిగిపోయింది. అటవీ సంపద తగ్గిపోతోంది. ఈ సమస్య రానున్న రోజుల్లో జటిలం కావద్దనే ఉద్దేశంతో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి. నా వంతుగా ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు కృషి చేస్తున్నా.
– రావుట్ల జనార్దన్, సిరివెన్నెల సొసైటీ వ్యవస్థాపకుడు